# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
29 జనవరి 2026




## ప్రధానమంత్రి జీవన జ్యోతి బీమా చెక్ అందజేత

**జమ్మికుంట జనవరి 28 (నినాదం)**

జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం వావిలాల సర్పంచ్, బీసీ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పథకం కింద రూ.2 లక్షల చెక్కును నామినీ సుంకిశాల విజ్జలపెల్లి ధర్మారావు కి అందజేశారు . విజ్జలపెల్లి లలిత ఖాతాదారుడైన జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం ద్వారా కేవలం రూ. 436 ప్రీమియంతో వావిలాల యూనియన్ బ్యాంకులో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా పథకంలో నమోదు చేయించింది. అనారోగ్య కారణాలతో మాలతీ ఇటీవల మృతి చెందారు. ఈ విషయం తెలిసిన వెంటనే జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది ,బీసీ కలిసి ఆ చనిపోయిన వ్యక్తి యొక్క అవసరమైన పత్రాలను నామినీ ద్వారా బ్యాంకులో సమర్పించారు. దాంతో తక్షణమే నామినీకి రూ.2 లక్షల బీమా మొత్తం మంజూరైంది. ఈ సందర్భంగా నామినీ విజ్జలపెల్లి ధర్మారావు, ఆర్థిక అక్షరాస్యత కేంద్రం కౌన్సిలర్లకు, యూనియన్ బ్యాంకు బీసీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బ్యాంక్ లో వుండే ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఈ భీమా పథకాలు కుటుంబానికి అనుకోని పరిస్థితుల్లో ఆర్థిక భరోసా కల్పిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ రాంప్రశాంత్, జమ్మికుంట ఆర్థిక అక్షరాస్యత కేంద్రం సిబ్బంది వావిలాల సర్పంచ్, ఉప సర్పంచ్ గ్రామ కార్యదర్శి గ్రామస్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి జూడోకి గెలుపు బరిలో గురుకుల స్టార్!

**ధర్మపురి ప్రతినిధి జనవరి 28 ( నినాదం )**



రాష్ట్ర స్థాయి ఎల్డీఎఫ్ అండర్ 19 జూడో పోటీలలో అద్భుత ప్రతిభ ప్రదర్శించి జాతీయ స్థాయి పోటీలకు గొల్లపల్లి గురుకుల జూనియర్ ఇంటర్ విద్యార్థి టి.జంపయ్య ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ G. రమేష్ ఓ ప్రకటనలో తెలిపారు . జంపయ్య కఠిన సాధన, పట్టుదలతో మైదానంలో చూపిన నైపుణ్యం, గురుకుల గౌరవాన్ని జాతీయ స్థాయికి తీసుకెళ్ళిందని కోచ్ రాము, పిడి, పిఇటి సంతోష్, కల్పన, మరియు ఉపాధ్యాయుల బృందం జంపయ్యను అభినందించారు. విద్యార్థుల ప్రతిభకు దారి చూపే ప్రేరణగా జంపయ్య ఆదర్శంగా నిలిచాడని గ్రామస్థులు అభినందించారు.

## పదవి కోసం కాదు ప్రజా సేవ కోసం

**అవకాశం ఇచ్చి ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా..**

**20 వ వార్డు అభ్యర్థిగా నామినేషన్ వేసిన అఫ్రీన్ సలీం...**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని 20వ వార్డులో మైనార్టీ నాయకులు ఆఫ్రిన్ సలీం దంపతులు తమ నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గత 20 సంవత్సరాలుగా ఇక్కడే పుట్టి ఇక్కడే పెరిగి మీ బిడ్డగా మీ కష్టసుఖాల లో పాలు పంచు కున్నానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదిస్తే గెలిచి వార్డు అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని సలీం తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రజాసేవ చేస్తానని మీ బిడ్డగా నన్ను ఆశీర్వదించాలని ఆయన వార్డు ప్రజలను కోరారు. అవినీతి రహిత పాలన అందిస్తానని ఒక్క అవకాశం ఇచ్చి ఆశీర్వదించాలని ఆయన వేడుకొన్నారు.

# సమ్మక్క సారక్క జాతర రోజుల్లో నామినేషన్లా?

**కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అనుకూలంగా ఎన్నికల కమిషన్ నిర్ణయాలు**

**మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్**

**కరీంనగర్, జనవరి 28(నినాదం)**



తెలంగాణలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైంది. జనవరి 28 నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమై, ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఫలితాలు వెలువడనున్నాయి సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు. హోటల్ తారక్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో మాజీ మేయర్ , రాష్ట్ర సివిల్ సప్లయ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్ మాట్లాడుతూ,రాష్ట్ర ఎన్నికల కమిషన్ , చీఫ్ సెక్రెటరీ ని మాజీ మేయర్ , సర్దార్ రవీందర్ సింగ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మేడారం మహా జాతర జరిగే తేదీల్లోనే మున్సిపల్ ఎన్నికలకు నామినేషన్లు స్వీకరించడం సరికాదని సర్దార్ రవీందర్ సింగ్ తెలిపారు.అడవి తల్లీ బిడ్డల ఆత్మగౌరవ ప్రతీక, ఆసియాలోనే అతిపెద్ద గిరిజన పండుగ అయిన మేడారం సమ్మక్క–సారలమ్మ మహా జాతర సమయంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించడం అన్యాయమని ప్రభుత్వ నిర్ణయం గిరిజనులపై చిన్నచూపేనని సర్దార్ రవీందర్ సింగ్ అభివర్ణించారు.రాష్ట్రంలో అతిపెద్ద గిరిజన మహా కుంభమేళా అయిన సమ్మక్క–సారలక్క జాతరకు దాదాపు ఐదు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున తరలివస్తారని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా ఇంతపెద్ద కుట్రలు జరుగుతున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు స్పందించిన పాపాన పోలేదని మండిపడ్డారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఎవరి కోసం ఎన్నికలు నిర్వహిస్తున్నారు. మతసామరస్యాలు కాపాడాల్సిన బాధ్యత లేకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి రెండేండ్లకు ఒకసారి వచ్చే మేడారం కుంభమేళను దర్శించుకోవడానికి లక్షలాదిగా జనం తరలిపోతున్నారు . ఎక్కడ చూసినా సమ్మక్క సారక్క తల్లులకు బంగారంతో మొక్కలు చెల్లించుకున్నారనీ . ముందుగానే ప్రకటించిన మేడారం తల్లుల జాతర గమనించకుండా రాష్ట్ర ఎన్నికల కమిషన్ కు తదుపరి తేదీలలో ప్రక్రియ పూర్తి చేయాలని తెలియదా, అంటూ ప్రశ్నించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు ఎన్నికల కమిషన్ కొమ్ము కాస్తుందనీ ఎన్నికల షెడ్యూల్ తేదీలోనీ ప్రక్రియను ఎవరి కోరిక మేరకు విడుదల చేశారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్రవ్యాప్తంగా గిరిజనులే కాకుండా కులమతాలలకు అతీతంగా లక్షలాది మంది పిల్లాపాపలతో మేడారం చేరుకుంటారని జాతర జరిగే రోజుల్లోనే నామినేషన్లు వేసేలా ఎన్నికల కమిషనర్ షెడ్యూల్ విడుదల చేయడం తగదని హితవు పలికారు.

రాష్ట్ర ప్రజలంతా జాతరలో ఉంటే నామినేషన్లు ఎలా వేయగలరని, జాతర ముగిసిన తర్వాత షెడ్యూల్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.లేకుంటే కక్షపూరితంగా నిర్ణయం తీసుకున్నారనే అనుమానాలు వస్తున్నాయని పేర్కొన్నారు.ప్రజాస్వామ్యం దెబ్బతింటుందని రాజ్యాంగానికి విరుద్ధంగా అధికారులు వ్యవహరిస్తున్నారని ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఫైర్ అయ్యారు.గిరిజన బిడ్డలు , షెడ్యూల్ కులాలు బడుగుబలహీన వర్గాలు ఎవ్వరూ పోటీ చేయకుండా ఉండాలనే ఉద్దేశంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల కమిషన్ తో కుమ్మక్కయ్యారని సర్దార్ రవీందర్ సింగ్ గారు ఆరోపించారు.ఇకనైనా రాబోయే జరిగే ఎంపీటీసీ జడ్పీటీసీ ఎన్నికలను పండుగల సమయంలో నిర్వహించవద్దని కోరారు.



## కేటీఆర్ చేతుల మీదుగా తెలంగాణ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ 2026 క్యాలెండర్ ఆవిష్కరణ

**హైదరాబాద్, జనవరి 28:**

తెలంగాణ ఫోటో జర్నలిస్టుల అసోసియేషన్ (TPJA) రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను బుధవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ (కల్వకుంట్ల తారక రామారావు) ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ, సమాజంలోని వాస్తవాలను, ప్రజల కష్టసుఖాలను తన కెమెరా కంటితో బంధించి ప్రపంచానికి చాటిచెప్పే ఫోటో జర్నలిస్టుల సేవలు వెలకట్టలేనివని కొనియాడారు. వృత్తిపరమైన సవాళ్లను ఎదుర్కొంటూ అద్భుతమైన చిత్రాలను క్లిక్ చేసే జర్నలిస్టులకు అసోసియేషన్ ఎల్లప్పుడూ అండగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు.

TUWJ రాష్ట్రప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్ మాట్లాడుతూ ఫోటో జర్నలిస్టులు మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారని, తదనంతరం తెలంగాణ పునర్నిర్మాణంలో సైతం వారు తమ వంతు పాత్ర పోషిస్తున్నారని అన్నారు. భవిష్యత్తులో వారి సంక్షేమం కోసం యూనియన్ ప్రయత్నిస్తుందని తెలిపారు.

**11 ఏళ్లుగా కొనసాగుతున్న సంప్రదాయం**

అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు జి. భాస్కర్ మాట్లాడుతూ, TPJA గత 11 ఏళ్లుగా నిరంతరాయంగా ప్రతి సంవత్సరం ఈ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తోందని తెలిపారు. ఫోటో జర్నలిస్టుల నైపుణ్యాన్ని, వారు తీసిన అరుదైన ఫోటోలను ఈ క్యాలెండర్ ద్వారా ప్రజలకు పరిచయం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమలో టెంజు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రమణ కుమార్ టి యు డబ్ల్యు జే రాష్ట్ర కోశాధికారి యోగానంద్, జాయింట్ సెక్రటరీ నవీన్ కుమార్ యార,రాకేష్ రెడ్డి,బాపు రావు,చిన్న యాదగిరి గౌడ్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో నామినేషన్ కేంద్రం హాట్‌స్పాట్

**నిబంధనల ఉల్లంఘనకు తావులేదు-అదనపు కలెక్టర్ హెచ్చరిక**





**ధర్మపురి ప్రతినిధి జనవరి 28 (నినాదం)**

మున్సిపల్ ఎన్నికల వేడిలో ధర్మపురి నామినేషన్ కేంద్రం హాట్‌స్పాట్‌గా మారింది ధర్మపురి నామినేషన్ కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ (లోకల్ బాడీస్) బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వార్డుల వారీగా నామినేషన్‌లను స్వీకరించే రిటర్నింగ్ అధికారుల విధుల నిర్వహణను పరిశీలించిన ఆయన, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు.

1,2,3 వార్డులకు పడాల రవీందర్,
4,5,6 వార్డులకు పూటూరి మహేష్,
7,8,9 వార్డులకు బుధరపు హనుమాన్‌సాగర్,
10,11,12 వార్డులకు అలిగటి కరుణ,
13,14,15 వార్డులకు బైరినేని వేణుగోపాలరావు

రిటర్నింగ్ అధికారులుగా ఉన్నారు. బుధవారం మొత్తం 10 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. 4వ వార్డు నుంచి బాకి చంద్రశేఖర్, 7వ వార్డు నుంచి గుర్రాల సుధాకర్, 10వ వార్డు నుంచి సంగి సత్తమ్మ, 14వ వార్డు నుంచి సంగి రేఖ, 3వ వార్డు నుంచి ఇందరాపు వాసు, 10వ వార్డు నుంచి వొడ్నాల మధనకుమార్ (రెండు నామినేషన్లు), 13వ వార్డు నుంచి చిపిరిశెట్టి రాజేష్, 9వ వార్డు నుంచి కొంపాల పద్మ నామినేషన్లు సమర్పించినట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొంటూ, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు. నామినేషన్ కేంద్రం పరిధిలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు మహేష్, ఉదయ్‌కుమార్ లతోపాటు పోలీసు సిబ్బంది మోహరించారు. నామినేషన్కేంద్రం పరిధిలో 100 మీటర్ల నిషేధాజ్ఞలు విధించారు. బీఎన్ఎస్ 163 (పాత 144 సెక్షన్) అమలులోకి తీసుకొచ్చి పోలీసులు పకడ్బందీ భద్రత ఏర్పాటు చేశారు.

**పారమిత వరల్డ్ స్కూల్‌లో**

## విద్యార్థుల వీడ్కోలు సంబరాలు

**కరీంనగర్, జనవరి 28(నినాదం)**



స్థానిక కరీంనగర్ లోని అల్గునూర్ పారమిత వరల్డ్ స్కూల్ సి.బి.ఎస్.సి పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు కార్యక్రమము స్థవన్ అనే పేరుతో నిర్వహించారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఏం.శ్రీకర్ జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని ప్రారంభించారు. పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా॥ప్రసాద్ రావు కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, విద్యార్థులకు పలు సూచనలు చేశారు. భవిష్యత్తులో అనేక సవాళ్ళను ఎదుర్కుంటూ సమాజంలో ప్రత్యేక స్థానం ఎలా ఏర్పరుచుకోవాలో తెలిపారు.సుమారు పదకొండు సంవత్సరాలుగా పారమిత విద్యాసంస్థల్లో విద్యనభ్యసించిన విద్యార్థులు నైతిక విలువలను ,స్వీయ క్రమశిక్షణ , నియంత్రణ ఏర్పరుచుకున్నారు అని అన్నారు.విద్యార్థులు వారి పాఠశాల విద్య ను పారమిత విద్యాసంస్థలో అభ్యసించి ఉన్నత విద్యాభ్యాస నిమిత్తము పాఠశాలను వదిలి వెళ్తున్నందుకు వారి జ్ఞాపకాల మధురానుభవాలను నెమరు వేసుకుంటూ ఒకింత బాధ పడ్డారు, అత్యుత్తమ ప్రతిభ గల ఉపాధ్యాయ బృందం బోధనతో విషయ పరిజ్ఞానం. నైతిక విలువలు అలవర్చుకొని వారిని ఆదర్శంగా తీసుకుంటూ జీవితంలో మరో అడుగు ముందుకు వేసి, రాబోయే బోర్డు పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరిచి విద్యాసంస్థకు, వారి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని తెలిపారు.వీడ్కోలు కార్యక్రమము ఆద్యంతము ఆనంద భరితంగా ఉల్లాసంగా కొనసాగింది.ఈ కార్యక్రమములో పారమిత విద్యాసంస్థల చైర్మన్ డా ప్రసాద్ రావు, డైరెక్టర్లు ప్రసూన, వినోద్ రావు,రాకేష్, అనూకర్ రావు,వి.యు.యం. ప్రసాద్,ప్రిన్సిపల్ ఏం. శ్రీకర్, కోఆర్డినేటర్లు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఇష్టపడి చదివి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాలి

**జిల్లా విద్యాధికారి రాము**

**మల్యాల, జనవరి 28 (నినాదం):**



విద్యార్థిని ,విద్యార్థులు కష్టంగా కాకుండా ఇష్టపడి చదివి 100% ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాధికారి రాము విద్యార్థులు ఉద్దేశించి కోరారు. బుధవారం అడ్డ రోడ్డు లోని కొత్త సురేష్ ఫంక్షన్ హాల్ లో మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు మండల విద్యాధికారి జయసింహారావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన విజయోస్తు అనే కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మల్యాల మండలం గత సంవత్సరం కంటే రాబోయే పదో తరగతి పరీక్షల్లో అత్యధిక ఉత్తీర్ణత శాతం సాధించి జిల్లాలోని మల్యాల మండలాన్ని ప్రథమ స్థానంలో నిలిపాలని ఆయన విద్యార్థులకు సూచించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అలాగే కరీంనగర్ కు చెందిన డిఫెన్స్ అకాడమీ చైర్మన్ కొత్త సతీష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన ఏసిపి మాధవి

**జమ్మికుంట,జనవరి 28 ( నినాదం )**



జమ్మికుంట మున్సిపాలిటీ లో నామినేషన్ కేంద్రాలను హుజురాబాద్ ఏసిపి మాధవి పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ,భద్రత ఏర్పాట్లపై అడిగి ఆమె తెలుసుకున్నారు .ఎన్నికల నిబంధనలు పగడ్బందీగా అమలు చేయాలని అభ్యర్థులకు ,ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు .ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించుకునేందుకు పోలీస్ శాఖ అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు .ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆయాజ్, మేనేజర్ రాజిరెడ్డి జమ్మికుంట పట్టణ సీఐ రామకృష్ణ గౌడ్, ఎస్సై సతీష్, నాగరాజు, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బిర్యానీ హోటల్ దగ్ధం.. రూ.20 లక్షల నష్టం

**ధర్మపురి ప్రతినిధి జనవరి. 29 ( నినాదం )**

ధర్మపురి పట్టణంలో మంగళవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో జరిగిన అగ్ని ప్రమాదంలో సాబిర్‌కు చెందిన స్టార్ బిర్యానీ హోటల్ పూర్తిగా దగ్ధం కావడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని హోటల్ యజమాని తమ్ముడు షబ్బీర్ తెలిపారు.అర్ధరాత్రి ఒక్కసారిగా చెలరేగిన మంటలతో హోటల్ పూర్తిగా దగ్ధమై సుమారు రూ.20 లక్షల మేర ఆస్తి నష్టం వాటిల్లిందని యండీ షబ్బీర్ వెల్లడించారు. సమాచారం అందగానే అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ప్రాణ నష్టం జరగకపోయినా వ్యాపారానికి తీవ్ర దెబ్బ తగిలిందని బాసుమతి బియ్యం, ఫర్నిచర్, మసాలా దినుసులు తదితర వస్తువులు పూర్తిగా దగ్ధం అయ్యాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేసారు. అగ్నిప్రమాదంతో నష్టపోయిన హోటల్ యజమానిని ప్రభుత్వం వెంటనే ఆదుకోవాలని స్థానికులు కోరారు. ఘటనపై అధికారులు విచారణ చేపట్టి తగిన న్యాయం చేయాలని కోరారు.

**అల్ఫోర్స్ పాఠశాలలో ఘనంగా**

## సమ్మక్క సారక్క జాతర మహోత్సవం

**కరీంనగర్, జనవరి 28(నినాదం)**




సమ్మక్క సారక్క జాతర మహోత్సవం తెలంగాణలో అతిపెద్ద గిరిజన పండుగని, కుంభమేళా తలపించే విధంగా ఈ మహోత్సవాన్ని మేడారం తోపాటు ఇతర ప్రాంతాల్లో సైతం ఘనంగా నిర్వహించడం జరుగుతుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి స్థానిక కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇ–టెక్నో పాఠశాలలో జాతర మహోత్సవం ప్రారంభం సందర్భంగా నిర్వహించిన టువంటి ప్రత్యేక వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై సాంప్రదాయంగా జ్యోతి ప్రజ్వలన చేసి సమ్మక్క – సారక్క చిత్రపటాలకు పూజ కార్యక్రమాన్ని నిర్వహించి శుభాకాంక్షలు తెలియజేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, మేడారంలో నిర్వహించే ఈ జాతరకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉన్నదని 2014లో అప్పటి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ జాతరను రాష్ట్ర పండుగగా ప్రకటించడం జరిగిందని రెండేళ్ల ఒకసారి నిర్వహించుకునే ఈ పండుగ మన రాష్ట్రంతో పాటు పొరుగు రాష్ట్రాలైన ఛత్తీస్గఢ్, ఒరిస్సా, జార్ఖండ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ తదితర ప్రాంతాల నుండి అత్యధిక సంఖ్యలో భక్తులు విచ్చేస్తారని అమ్మవార్లను దర్శించుకుంటారని చెప్పారు. నాలుగు రోజులపాటు ఉత్సవంలా కొనసాగినటువంటి ఈ జాతర తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని చాటి చెప్తుందని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవమైన సమ్మక్క – సారక్క వీరోచిత పోరాటం చేశారని, ప్రజలకు అన్యాయంపై పోరాటం చేశారని గుర్తు చేస్తూ సమ్మక్క సారక్కలను ఆరాధించిన వారికి విజయాలు కలుగుతాయని చెప్పారు. ఈ జాతర మహోత్సవంలో సాంప్రదాయబద్ధంగా బెల్లం నైవేద్యంగా సమర్పించడం ఒక గొప్ప ఆనమయితి అని తెలుపుతూ 900 సంవత్సరాల చరిత్ర కలిగిన టువంటి ఈ జాతర నేటికి తరగని ఉత్సాహంతో నిర్వహించడం చాలా హర్షించదగ్గ విషయమని తెలియజేశారు. ప్రజలందరూ ఈ పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, ప్రేమ ఆప్యాయలతో నిర్వహించుకుని అభివృద్ధికి పాటుపడాలని చెప్పారు. ప్రజలందరికీ మేడారం సమ్మక్క సారక్క జాతర మహోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. వేడుకల సందర్భంగా ప్రాంగణాన్ని సంప్రదాయబద్ధంగా అలంకరించి సుమారు వందమంది విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో విచ్చేసి పండుగ వాతావరణం రెట్టింపు చేశారు. వేడుకలను భాగంగా విద్యార్థులు ప్రదర్శించి నటువంటి సమ్మక్క సారక్క వైభవం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.





## జమ్మికుంటలో మొదలైన నామినేషన్ల పర్వం

**మొదటిరోజు 11 నామినేషన్లు**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని మున్సిపాలిటీలో 30 వార్డులకు గాను జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా బుధవారం రోజున 11 నామినేషన్లను అభ్యర్థులు దాఖలు చేశారు. 3 వార్డు ,6 వార్డు,10 వార్డు, 11వ వార్డు, 15వ వార్డు 16వ వార్డు 20వ వార్డు 27వ వార్డు 28వ వార్డు 30వ వార్డు ల నుండి కౌన్సిలర్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. బిజెపి పార్టీ నుండి మూడు, కాంగ్రెస్ పార్టీ నుండి 5, టిఆర్ఎస్ నుండి ఒకటి, ఇండిపెండెంట్ అభ్యర్థులుగా రెండు నామినేషన్లు దాఖలు అయినట్టు మున్సిపల్ కమిషనర్ ఆయాజ్ తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పకడ్బందీగా జరుగుతుందని అభ్యర్థులు సమన్వయం పాటిస్తూ నామినేషన్లు దాఖలు చేయాలని నామినేషన్ వేసే ముందు తమ దరఖాస్తు ఫారాన్ని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలని ఆయన తెలిపారు. అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే మున్సిపల్ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. అభ్యర్థుల సౌకర్యార్థం 10 కౌంటర్లు ఏర్పాటు చేశామని ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పరిస్థితి మానిటరింగ్ చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కు సంబంధించి
## హెల్ప్ లైన్ ఏర్పాటు:కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి, జనవరి 28.(నినాదం):**



మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంబంధించి, ఫిర్యాదుల స్వీకరణ కొరకు జిల్లాలో హెల్ప్ లైన్ ఏర్పాటు చేశామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. 9100577132 నంబరు ను సంప్రదించడం ద్వారా మున్సిపల్ ఎన్నికలపై ఏవైనా సమస్యలు ఉంటే ఫిర్యాదు చేయవచ్చునని అన్నారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో పారదర్శకత కొరకు హెల్ప్ లైన్ ఏర్పాటు చేసినట్లు వివరించారు.

## ముజ్గి మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా జి జానకి షర్మిల ను ఆహ్వానించిన ఆలయ అధ్యక్షులు



**నిర్మల్ ప్రతినిధి, జనవరి 28.(నినాదం):**

నిర్మల్ మండలం ముజ్గి గ్రామంలో ఫిబ్రవరి 1 మరియు 2 తేదీల్లో ఘనంగా నిర్వహించనున్న ప్రసిద్ధ మల్లన్న జాతరకు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ ను ఆలయ అధ్యక్షులు మల్లేష్, గ్రామ సర్పంచ్ శ్రీనివాస్ మర్యాదపూర్వకంగా కలసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, శతాబ్దాల చరిత్ర కలిగిన మల్లన్న జాతరకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చే అవకాశముందని, జాతరను శాంతియుతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ సహకారం ఎంతో కీలకమని తెలిపారు. ఇందుకు గాను జిల్లా ఎస్పీ, జాతరకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లపై అధికారులకు తగిన సూచనలు ఇచ్చి, భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## భైంసాలో నామినేషన్ కేంద్రాన్ని సంయుక్తంగా
## పరిశీలించిన కలెక్టర్, జిల్లా ఎస్పీ

***సమస్యాత్మక ప్రాంతాల్లో అదనపు బందోబస్తు***
***నామినేషన్ కేంద్రాల వద్ద 24 గంటల గార్డు ఏర్పాటు***
***– జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్***



**నిర్మల్ ప్రతినిధి, (భైంసా) జనవరి 28.(నినాదం):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భైంసా పట్టణంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని, పోలింగ్ కేంద్రాలను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ఐపీఎస్ సంయుక్తంగా పరిశీలించారు.ఈ సందర్భంగా నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా నిర్వహించేందుకు అన్ని రకాల భద్రతా చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి నామినేషన్ కేంద్రం వద్ద 24 గంటలు గార్డు విధుల్లో ఉంటారని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే సీసీ కెమెరాల ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తామని తెలిపారు. అభ్యర్థులు, వారి అనుచరులు ఎన్నికల నియమావళిని కచ్చితంగా పాటించాలని, నామినేషన్ కేంద్రాల వద్ద గుంపులు గుమిగూడకుండా, శాంతియుత వాతావరణాన్ని కాపాడాలని సూచించారు. నిబంధనలను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తో పాటు, జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల ఐపీఎస్, భైంసా ఏ ఎస్పీ రాజేష్ మీనా ఐపీఎస్, మున్సిపల్ కమిషనర్, జిల్లా అధికారులు,ఇన్స్పెక్టర్లు ప్రవీణ్ కుమార్, సాయి కుమార్, సమ్మయ్య, ఎస్ఐ లు, పోలీసు సిబ్బంది, ఇతర సిబ్బంది ఉన్నారు.

## తల్లులను దర్శించుకున్న
## సింగరేణి సేవా సమితి ప్రెసిడెంట్

**గోదావరిఖని, జనవరి 28(నినాదం):**

గోదావరి నది పరివాహక ప్రాంతం కోల్ బెల్ట్ వంతెన వద్ద జరుగుచున్న శ్రీ సమ్మక్క–సారలమ్మ వన దేవతల జాతరలో బుధవారం అమ్మవార్లను ఆర్జి–1 ఏరియా సేవా అధ్యక్షురాలు అనిత లలిత్ కుమార్ దర్శించుకున్నారు. సేవా సమితి సభ్యులందరితో కలిసి అమ్మవార్లకు చీర, సారే, గాజులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి దర్శనం చేసుకొని ముడుపులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా సేవా ప్రెసిడెంట్ అనిత మాట్లడుతూ.. స్థానిక రామగుండం శాసన సభ్యులు ఆదేశానుసారం మున్సిపల్ కార్పోరేషన్, సింగరేణి సంస్థ ఆర్జీ–1 ఏరియా సహాకారంతో జాతర అభివృద్ధి పనులు చేపట్టడం, భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ వన దేవతల జాతర ప్రాంగణంలో భక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం అభినందనీయమని అన్నారు. అనంతరం సభ్యులందరితో కలిసి సహాపంక్తి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సెక్రటరి భీనాసింగ్, లేడిస్ క్లబ్ సెక్రటరి శిరీష, స్వరూప, అంజలి, సునీతా, సేవా సమితి సభ్యులు సత్యవతి, రమాదేవి, సునీతా, లత, అంజలి, శ్రుతిమ, వనిత, సుజాత ఉన్నారు.



## 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో
# నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలి

**చెన్నూర్ జనవరి 28(నినాదం)**



2వ సాధారణ మున్సిపల్ ఎన్నికల కార్యచరణ విడుదల అయినందున నామినేషన్ ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. మంచిర్యాల జిల్లా చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని కమ్యూనిటీ హాల్ లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని ప్రత్యేక అధికారి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్,తో సందర్శించి నామినేషన్ల ప్రక్రియ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2వ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో భాగంగా ఈ నెల 30వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, చెన్నూర్ మున్సిపల్ పరిధిలోని 18 వార్డులకు సంబంధించి అభ్యర్థుల నుండి నామినేషన్లు స్వీకరించేందుకు చర్యలు చేపట్టడం జరిగిందని తెలిపారు. అభ్యర్థుల నామినేషన్ పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలోగా స్వీకరించాలని, 30వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఉన్నవారి నుండి నామినేషన్లు స్వీకరించడం జరుగుతుందని, సమయం ముగిసిన తర్వాత వచ్చిన వారి నుండి స్వీకరించడం జరగదని తెలిపారు. నామినేషన్ల స్వీకరణ కొరకు టేబుళ్లు ఏర్పాటు చేయడం జరిగిందని, 100 మీటర్ల నిబంధన అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ దరఖాస్తుల నింపడం, జతపరచవలసిన పత్రాలు, ఇతర వివరాల కొరకు హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. 31వ తేదీన నామినేషన్లు పరిశీలించి అర్హత గల అభ్యర్థుల జాబితా ప్రకటన, ఫిబ్రవరి 1వ తేదీన నామినేషన్లపై అభ్యంతరాలు, ఫిర్యాదుల స్వీకరణ, 2వ తేదీన అభ్యంతరాలు, ఫిర్యాదుల పరిష్కారం, 3వ తేదీన నామినేషన్ల ఉపసంహరణ అనంతరం పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా ప్రకటన జరుగుతుందని తెలిపారు. ఫిబ్రవరి 11వ తేదీన పోలింగ్, 12వ తేదీన రీపోలింగ్ (ఏమైనా ఉన్నట్లయితే), 13వ ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టి గెలుపొందిన అభ్యర్థుల ప్రకటన జరుగుతుందని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో కంట్రోల్ రూమ్ నం.08736–250501 ఏర్పాటు చేయడం జరిగిందని, ఎన్నికల సంబంధించిన సమాచారం, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘన పై ఫిర్యాదుల కొరకు సంప్రదించవచ్చని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ పట్టణ సీఐ బన్సీలలు తదితరులు పాల్గొన్నారు. మొదటి రోజు మూడు నామినేషన్ల స్వీకరణ.... పట్టణంలోని మున్సిపల్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా మొదటిరోజు ముగ్గురు అభ్యర్థులు తమ నామినేషన్లు వినియోగించుకున్నారు. 3వ వార్డుల ఒక్కరు. 9వ వార్డులో ఒకరు. 15వ వార్డులో ఒకరు మొత్తం ముగ్గురు అభ్యర్థులు నామినేషన్ల వేశారు.

## పేదోళ్ల గురించి ఆలోచన చేయని
# మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్

- రెండేళ్లు దాటినా కట్టిన ఇండ్లియ్యకుండా ఇందిరమ్మ పత్రాలు ఇస్తుండ్లు
- ఆనాడు బీదోళ్లను ఎంపిక చేస్తే లోకల్ కాదంటూ అడ్డుకున్నరు
- మంథని మున్సిపల్ దుద్దిళ్ల శ్రీధర్ చేతిలో పెడితే ఆగమై పోతరు
- మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

**మంథని జనవరి 28( నినాదం)**



40ఏండ్లుగా పేదవర్గాలను వాడుకున్న దుద్దిళ్ల కుటుంబ అధికారంలోకి వచ్చి 24నెలలు దాటినా పేదోడి గురించి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఆలోచన చేయడం లేదని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. బుధవారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయాంలో తాము పోచమ్మవాడలో 92ఇండ్లు నిర్మించామని, కూచిరాజ్‌పల్లిలో వందకు పైగా ఇండ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. పోచమ్మవాడలో నిర్మించిన ఇండ్లను పేదవర్గాలకు కేటాయిస్తే ఆనాడు ఎమ్మెల్యేగా ఉన్న దుద్దిళ్ల శ్రీధర్ అనేక అడ్డంకులు పెట్టాడని, లోకల్ వాళ్లు లేరంటూ తన సొంత లెటర్ ప్యాడ్‌పై కాంప్లెంట్ చేసినట్లు తెలిపారు. అయినా తాము ఇండ్ల పంపిణీ చేయడా ఎమ్మెల్యే కాంప్లెంట్‌తో 17ఇండ్ల పంపిణీ ఆగిపోయాయని తెలిపారు, మంథని ఎమ్మెల్యే అధికారంలోకి వచ్చి 24నెలలు గడుస్తున్నా కట్టి ఉన్న ఇండ్లను పేదలకు ఇవ్వకుండా ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇస్తున్నారని ఆయన అన్నారు. 26నెలలు గడిచినా 24ఇండ్లు కట్టియ్యలేదు కానీ ఆనాడు తాము పని చేస్తుంటే కాళ్లలో కట్టెలు పెట్టి అడ్డుకున్నారని,ఇండ్లు కట్టిస్తే ఇండ్లను ఆపే ప్రయత్నం చేసి ప్రజలకు ఇవ్వకుండా కుట్రలు చేశారన్నారు. బొక్కలవాగుపై బ్రిడ్జి కట్టిస్తామంటే ఆపించిండ్లని, కాళేశ్వరం ప్రాజెక్టు పనులను ఆపే ప్రయత్నం చేసిండ్లని ఆయన గుర్తు చేశారు. పోచమ్మవాడకు చెందిన కొట్టె రమేష్ పద్మకు ఇళ్లు లేకపోవడంతో ఆయనకు, రావుల లావణ్య అనే అమ్మాయికి పట్టణంలో వసతులు లేవని వారి పేర్లు పెట్టామని, అలాగే ప్రజాజీవితంలో 30ఏండ్లుగా ఉన్న బీజేపీ నాయకులు కొండపాక సత్యప్రకాశ్ ఈశ్వరమ్మకు ఇళ్లు పెట్టినట్లు ఆయన వివరించారు. ఇలా అనేక మంది పేదలను గుర్తించి జాబితాలో పెట్టామన్నారు. పోచమ్మవాడలో మిగిలిన 17ఇండ్లు పంపిణీ చేయని మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ తన ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌ను రాజభవనంలా తీర్చిదిద్దుకున్నాడని,పక్కనే ఉన్న ప్రభుత్వ భవనాలను కూల్చివేశాడని తెలిపారు.అలాగే మరో రెండుమూడు చోట్లు డూప్లెక్స్ నిర్మాణాలకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని, ఇప్పటికే హైదరాబాద్‌లో రెండువేల కోట్లు సంపాదించుకున్నాడని ఆరోపించారు. ఇండ్లు లేని పేద వర్గాలను గుర్తించి వారి ఇళ్లు ఇవ్వాలనే ఆలోచన చేయడం తమ తప్పా అని ఆయన ప్రశ్నించారు. ఓట్లు వచ్చినయని ఇందిరమ్మ ఇండ్ల పత్రాలు ఇచ్చిండ్లని, సర్పంచ్ ఎన్నికలు వస్తే గ్రామాల్లో ఇచ్చిండని, మున్సిపల్‌ఎన్నికలు అనగానే ఇక్కడ ఇస్తుండని ఎద్దేవా చేశారు. తాను పదేపదే చెప్తున్నట్లుగానే మళ్లీ మారువేశంలో వస్తాడని, మోసగాడు ఎన్ని వేశాలు వేస్తడో తెలువదని, మోసాలకు అబద్దాలకు బ్రాండ్ అంబాసిడర్ దుద్దిళ్ల శ్రీధర్ అని, దుద్దిళ్లశ్రీధర్ చరిత్ర చెప్పకపోతే చరిత్ర క్షమించదన్నారు. వాస్తవ విషయాలను పత్రికా విలేకరులు సైతం వెలుగులోకి తీసుకురావాలని,పోచమ్మవాడలో 17ఇండ్ల విషయం వెలికితీస్తే ఇప్పటికి 17మంది గరీబులు ఆనందంగా ఉండేవారు కాదా అని ఆయన అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్ చేతిలో మున్సపాలిటీని పెడితే ఆగమై పోతరని, ఎమ్మెల్యే మంత్రి కాంగానే నాలుగు ఇండ్లు కూలగొట్టిండ్లని మంథని గ్రామం రక్షించబడాలంటే అభివృద్ధి చెందాలంటే మేధావులు ఆలోచన చేయాల్సిన అవసరం ఉందన్నారు. మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఓటు అనే పవిత్రమైన ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకోవాలన్నారు. దుద్దిళ్ల కుటుంబం, ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ఓటు అనే ఆయుధాన్ని చాలా చులకనగా చూస్తూ ప్రజాస్వామ్యాన్ని అవహేళన చేస్తుండ్లన్నారు. ఎన్నికలు వస్తేనే పథకాలు, ప్రజలు గుర్తుకు వస్తాయని, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం, దుద్దిళ్ల కుటుంబహాయాంలో మంథని ఎలా ద్వంసం అయిందో బేరీజు వేసుకుని ఓటు అనే ఆయుధాన్ని సక్రమంగా వినియోగించుకుని మంథని అభివృద్ధికి బాటలు వేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

# మంథని మున్సిపల్ బరిలో బహుజన సమాజ్ పార్టీ
## మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్

**మంథని జనవరి 28 (నినాదం)**

మంథని మున్సిపల్ ఎన్నికల బరిలో బీఎస్పీ పార్టీ ఉంటుందని మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ స్పష్టం చేశారు. బుధవారం మంథని ప్రెస్ క్లబ్ లో బీ.ఎస్.పి పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి జనగామ రవికుమార్ పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెహన్జి మాయావతి, రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ ఆదేశాల మేరకు మంథని మున్సిపల్ ఎన్నికల్లో అన్ని వార్డుల నుండి పోటీ చేస్తున్నామని ఆయన వివరించారు. త్వరలోనే విధివిధానాలను ప్రకటిస్తామని ఆయన పేర్కొన్నారు. పార్టీల్లో కొనసాగుతున్న సీనియర్లకు అవకాశం కల్పిస్తామని, కచ్చితంగా మంథని మున్సిపల్ ఎన్నికల్లో బీ.ఎస్.పి విజయం సాధించడానికి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. బహుజనులకు అధికారం రావాలంటే బీఎస్పీ పార్టీని ఆశీర్వదించాలని ఆయన కోరారు. బహుజనల తరపున పోరాటం చేసే ఏకైక పార్టీ బీఎస్పీ మాత్రమే అని ఆయన స్పష్టం చేశారు. సామాజిక న్యాయం జరగాలంటే బీఎస్పీ అభ్యర్థులను ఆశీర్వదించి మున్సిపల్ ఎన్నికల్లో అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ




కార్యక్రమంలో జిల్లా కోశాధికారి పులిపాక బొంద్యాలు, రామగిరి మండల అధ్యక్షుడు రేణికుంట్ల మల్లేష్, మంథని నియోజకవర్గ కార్యదర్శి కోటపర్తి చంద్రశేఖర్, రామగిరి మండల ఉపాధ్యక్షుడు సదానందం, బీఎస్పీ జిల్లా ఇన్చార్జి పేగ నరేష్, నాయకులు సుదర్శన్, ఐదవ వార్డ్ అభ్యర్థి దాసరి కుమార్, రెండవవాడు అభ్యర్థి నూకల అరుణ్ పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో బండి సంజయ్ పై సాంగ్ విడుదల

**కరీంనగర్ లో అట్టహాసంగా ఏడు చోట్ల పాటను విడుదల చేసిన బీజేపీ శ్రేణులు**

**కరీంనగర్, జనవరి 28(నినాదం):**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ప్రముఖ రచయిత కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పై రాసిన పాట హల్ చల్ చేస్తోంది. ప్రముఖ రచయిత బుల్లెట్ బండి లక్ష్మణ్ రాసిన పాట ప్రముఖ సింగర్ నల్లగొండ గద్దర్ నోట వెలువడింది.

బుధవారం రోజున సాయంత్రం కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలో ఒకే సారి ఏడు చోట్ల బీజేపీ శ్రేణులు ఈ పాటలను ఆవిష్కరించారు. భారీ ఎత్తున బీజేపీ కార్యకర్తలు, బండి సంజయ్ అభిమానులు గీతా భవన్ చౌరస్తా,. ఎస్ఆర్ఆర్ కాలేజ్, రామ్ నగర్ స్టేజ్, కమాన్ చౌరస్తా, టవర్ సర్కిల్, గాంధీ రోడ్డు, కోర్టు చౌరస్తాల వద్ద ఈ పాటను విడుదల చేసి సంబురాలు జరుపుకున్నారు. ఈ పాటకు భారీ ఎత్తున స్పందన లభిస్తోంది. యువతను, కాషాయ శ్రేణులు, హిందుత్వ వాదులను ఉర్రూతలూగిస్తుండటం గమనార్హం.

## వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదు : కలెక్టర్ కె. హరిత




**కొమురం భీం ఆసిఫాబాద్ ప్రతినిధి, జనవరి 28 (నినాదం) :**

జిల్లాలోని వన్యప్రాణులకు ఎలాంటి హాని చేయకూడదని జిల్లా కలెక్టర్ కె .హరిత అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో అటవీ, రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యానవన, విద్యుత్, పశుసంవర్ధక శాఖల అధికారులతో వన్యప్రాణి చట్టంపై నిర్వహించిన వర్క్ షాప్ కార్యక్రమానికి ఎస్పి నితికా పంత్, జిల్లా అటవీశాఖ అధికారి నీరజ్ కుమార్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి, ఆసిఫాబాద్ రాజస్వ మండల అధికారి లోకేశ్వర్ రావు, కాగజ్ నగర్ డివిజన్ అటవీ అధికారి అప్పయ్య లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వన్యప్రాణులకు ఎలాంటి హాని తలపెట్టకుండా పటిష్టమైన చర్యలు తీసుకోవాల న్నారు. పశువులు, జంతువులు పశుగ్రాసం కొరకు అడవి మధ్యలోకి వెళ్లడం వలన వన్యప్రాణుల దాడికి గురవుతున్నాయని, వాటి పశుగ్రాసం కొరకు అటవీశాఖ, గ్రామీణ అభివృద్ధి, పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో అటవీ భూమిలో పశుగ్రాసం పెంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. విద్యుత్ లైన్ కు విద్యుత్ తీగలను అమర్చడం ద్వారా అటవీ జంతువులే కాకుండా రైతులు మృతి చెందిన సందర్భాలు ఉన్నాయని, ఈ ప్రమాదాలను నివారించాలన్నారు. జిల్లాలోని భూభాగంలో 54 శాతం అడవి విస్తరించి ఉందని, ఈ ప్రాంతాన్ని రక్షించుకోవడం బాధ్యతగా తీసుకోవాలని తెలిపారు. జిల్లా ఎస్పి మాట్లాడుతూ వైల్డ్ లైఫ్ టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటు చేస్తామని, వన్యప్రాణి వేట, స్మగ్లింగ్ జరగకుండా అటవీశాఖ, పోలీస్ శాఖల సమన్వయంతో పటిష్టమైన చర్యలు చేపడతామని తెలిపారు. జిల్లా అటవీశాఖ అధికారి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వన్యప్రాణి చట్టంపై వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి వెంకటి, ఉద్యానవన అధికారి నదీమ్, పశుసంవర్ధక శాఖ అధికారి సురేష్, విద్యుత్ శాఖ ఎస్ఈ జాడే ఉత్తం, తహసిల్దార్లు, అటవీ రేంజ్ అధికారులు పాల్గొన్నారు.




## మొదలైన నామినేషన్ ప్రక్రియ పరిశీలించిన ఆర్డీవో

**మంథని జనవరి 28 (నినాదం)**

మంథని పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో నామినేషన్ ప్రక్రియను మంథని ఆర్డీవో కే .సురేష్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన నామినేషన్ కొనసాగుతున్న విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. నేటి నుండి 30 వరకు నామినేషన్ స్వీకరిస్తామని ఆయన చెప్పారు. నామినేషన్ స్వీకరణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు కట్టుదిట్టంగా చేసినట్లు ఆయన తెలిపారు. ఆయన మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్ ,మంథని ఎస్ఐ డి. రమేష్ ఉన్నారు.

**దాఖలైన నామినేషన్లు ..**

మొదటిరోజు మంథని మున్సిపాలిటీలో 13 నామినేషన్ దాఖలు అయినాయి. మొదటి వార్డు నామినేషన్ రాలేదు. రెండో వార్డు ఆరేపల్లి కుమార్, మూడో వార్డు శ్రీపతి బానయ్య, మాచిడి రాజు గౌడ్, నాలుగో వార్డ్ స్రవంతి, ఐదవ వార్డ్ బోయిన్ నారాయణ, ఆరో వార్డు పోతార బోయిన శ్రీలత, ఏడవ వార్డు ఇనుముల విజేత, మంథని సంధ్య, 8వ వార్డు ఎడ్ల మౌనిక, తొమ్మిదో వార్డ్ మారుపాక నిహారిక, పదవ వార్డు రాలేదు, 11వ వార్డు వికే రవి, 12వ వార్డు గొబ్బూరి మాధురి, 13వ వార్డు మంథని విజయ్, నామినేషన్ వేశారు.

## కోతుల బెడద నుంచి గ్రామానికి విముక్తి
### సర్పంచ్ సుధాటి రవీందర్ రావు



**మంథని జనవరి 28( నినాదం)**

ముత్తారం గ్రామంలో కోతుల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గమనించిన గ్రామ సర్పంచ్ సుధాటి రవీందర్ రావు కోతుల బెడద నుంచి గ్రామానికి విముక్తి కల్పించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.బుధవారం రోజున ప్రత్యేకంగా ఇనుప బోనుల ద్వారా కోతులను పట్టే నిపుణులను పిలిపించి గ్రామంలో కోతుల పట్టివేత కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సుధాటి రవీందర్ రావు మాట్లాడుతూ, ఇప్పటివరకు సుమారు 300 కోతులను పట్టినట్లు తెలిపారు.గ్రామంలోని ప్రతి వార్డులోనూ కోతుల సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా పూర్తి స్థాయిలో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని ఆయన భరోసా ఇచ్చారు. గ్రామస్తులు సర్పంచ్ చేపట్టిన ఈ చర్యపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, కోతుల బెడద నుంచి విముక్తి కల్పిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.

## భీఆర్ఎస్ పార్టీలో చేరికలు

**మంథని జనవరి 28 (నినాదం)**



మంథని మున్సిపల్ పరిధిలోని 9వ వార్డ్ కు చెందిన దాసరి మల్లేష్ పుష్ప, పల్లె బాపు , పుల్ల రాజబాబు, చిప్ప వేణు, దాసరి నరేందర్ లు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బుధవారం సాయంత్రం మంథని పట్టణంలోని రాజగృహా లో మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ సమక్షంలో భీఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ వారికి బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.

# నినాదం

తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం, తెలంగాణ

29 జనవరి 2026


## 30న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు



**బుగ్గారం,జనవరి 28(నినాదం):** బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సీఎం కప్ సెలక్షన్స్ పై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు తమ వెంట రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆన్లైన్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఉదయం 10 గంటలకు బుగ్గారం హైస్కూల్ పిడి అరుణ్ కుమార్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. మండల స్థాయి లో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ మరియు ఇతర క్రీడా సెలక్షన్లు నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు అరుణ్ కుమార్ పిడి సెల్ నెంబర్ 9492210441 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం పాల్గొన్నారు.

## బీజేపీదే గెలుపు... ప్రజల తీర్పు స్పష్టం !

### మున్సిపల్‌లో చైర్మన్ పీఠం మావే

### మెట్‌పల్లిలో కమలం దూసుకుపోతోంది -- భారీ చేరికలు..



**మెట్‌పల్లి, జనవరి 28 (నినాదం):** మెట్‌పల్లి మున్సిపల్ రాజకీయాల్లో బీజేపీ జోరు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రజల మద్దతు సంపూర్ణంగా బీజేపీ వైపే ఉందని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో తిరుగులేని మెజార్టీతో విజయం సాధించి చైర్మన్ పీఠాన్ని కైవసం చేసుకుంటామని బీజేపీ జగిత్యాల జిల్లా అధ్యక్షుడు యాదగిరి బాబు, రాష్ట్ర నాయకుడు డాక్టర్ రఘు ధీమాగా ప్రకటించారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని పలు వార్డుల నుంచి వివిధ పార్టీలకు చెందిన నాయకులు పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరడం మెట్‌పల్లి రాజకీయాల్లో కీలక పరిణామంగా మారింది. పట్టణ బీజేపీ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రెండో వార్డు నుంచి యామ రాధ, ఏడో వార్డు నుంచి ధర్మపురి స్వరూప, ఇల్లెందుల లత, 16వ వార్డు నుంచి అరిసె వనజతో పాటు పలువురు నాయకులు కమలం గూటికి చేరారు. ఈ సందర్భంగా యాదగిరి బాబు, డాక్టర్ రఘు పార్టీలో చేరిన వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకొచ్చాయని, అదే నమ్మకంతో ప్రజలు, నాయకులు బీజేపీ వైపు అడుగులు వేస్తున్నారని తెలిపారు. అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న బీజేపీని అడ్డుకునే శక్తి మున్సిపల్ ఎన్నికల్లో లేదని స్పష్టం చేశారు. మెట్‌పల్లి మున్సిపాలిటీలో ఈసారి కమలం జెండా ఎగరడం ఖాయమని ఘనంగా ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మెట్?పల్లి బీజేపీ పట్టణ అధ్యక్షుడు బొడ్ల రమేష్, కోరుట్ల అసెంబ్లీ కన్వీనర్ చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, ప్రముఖ న్యాయవాది ఏలేటి నరేందర్ రెడ్డి, ఎనిమిదో వార్డు ఇన్‌చార్జి తల్లోజీ భాస్కర్, నాయకులు మిట్టపల్లి కృష్ణమూర్తి, వడ్డేపల్లి శివకుమార్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీలో చేరిన వారు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్



**పాలేరు జనవరి 28(నినాదం):** నూతనంగా ఏర్పాటు చేసిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం చెరువు మాదారం ను ఈరోజు జిల్లా జిల్లా అదనపు కలెక్టర్ శ్రీమతి శ్రీజ సందర్శించి అక్కడ రోగులకు అందుతున్నటువంటి సేవలను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేస్తు మరింతగా సేవలను అందించాలని తద్వారా ప్రజల మన్ననలను పొందాలని సూచించారు. అదేవిధంగా కొత్తగా మంజూరు కాబడిన షెడ్ నిర్మాణమును మరియు ఇతర తాత్కాలిక రిపేర్లను పరిశీలించి పనులను త్వరగా పూర్తిచేయాలని పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారి డాక్టర్ శ్రవణ్ కుమార్, ఇతర వైద్యాధికారులు డాక్టర్ నాగమణి డాక్టర్ సన,గ్రామ సర్పంచ్ ఎల్లయ్య సిహెచ్ఓ శాంత కుమారి హెచ్ ఈ ఓ లు చంద్రశేఖర్ వీరన్న,సీనియర్ నర్సింగ్ అధికారి మార్తమ్మ, నర్సింగ్ అధికారులు, ఫార్మసిస్టు జోష్ణ,ల్యాబ్ టెక్నీషియన్ ఈగ అనిల్ కుమార్ మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## పేద కుటుంబానికి అండగా ముఖ్యమంత్రి సహాయనిధి..!



**పాలేరు జనవరి 28( నినాదం):** మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ఆర్థిక వెసులుబాటు నేలకొండపల్లి మండలంలో వివిధ గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న హాస్పిటల్ ఖర్చులను ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న నిరుపేద కుటుంబాలకు బుధవారం నేలకొండపల్లి కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) చెక్కల పంపిణీ భరోసానిచ్చింది. ఇటీవల తీవ్ర అనారోగ్యానికి గురయ్యారన వారు. ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం భారీగా ధనం వెచ్చించారు ఈ విషయాన్ని స్థానిక నాయకులు మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కొడాలి గోవిందా రావు,రాష్ట్ర మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి,దృష్టికి తీసుకెళ్లి సీఎంఆర్ఎఫ్ దరఖాస్తు అందించారు. మంత్రి సిఫార్సులు తో ఈరోజు చెక్కులు అందుకున్నారు. కష్టకాలంలో తమ కుటుంబాన్ని ఆదుకున్న భాదితులు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి,సహకరించిన నాయకులకు నేలకొండపల్లి మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. చెక్కల పంపిణీ కార్యక్రమంలో నేలకొండపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు కొడాలి గోవిందా రావు,నెల్లూరి భద్రయ్య,మామిడి వెంకన్న బచ్చలికూర నాగరాజు,నాల్లని మల్లిఖార్జున,కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు శ్రీలత పసుపులేటి,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు జెర్రిపోతుల అంజానీ,కుక్కల హన్మంతరావు,సర్పంచ్ దేవిక రాణి,కొలికపోంగు ఉప్పలమ్మ ,సితారాములు,వెగినాటి లక్ష్మీనర్సయ్య, కట్టెకోల నాగార్జున సూరెపల్లి రామకృష్ణ,రామారావు, రాయపూడి నవీన్, బోయిన వేణు, బాలాజీ,వినోద్,నరేష్, వివిధ గ్రామాల్లో నాయకులు పాల్గొన్నారు.

# మినీ మేడారంలో పోటెత్తిన జనం

### మొదటిరోజు గద్దెకు దిగిన సారలమ్మ తల్లి

### భారీ బందోబస్తు నిర్వహించిన పోలీసులు







**మణుగూరు, జనవరి 28 (నినాదం):** మేడారం జాతరను అనుసంధానం చేస్తూ మణుగూరు మండలంలో తో గూడెంగ్రామం లోమినీ మేడారం జాతర 25 సంవత్సరాల క్రితం ప్రారంభమైంది. జాతర అవశేషాలు చూస్తే మేడారం జాతరనే తలపించే విధంగా గిరిజన వనదేవతలు గద్దెకు రావటం భక్తులు సందర్శించుకోవడం పూజలు నిర్వహించుకోవడం ఆనవాయితీగా మారుతుంది. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే ఈ జాతరకు ప్రత్యేకత సంతరించుకుంది. మేడారం వెళ్లే జాతర భక్తులంతా మినీ మేడారంలో గిరిజన వనదేవతలను పూజించుకొని ఆ తర్వాతనే మేడారం వెళ్ళటం జరిగే విధంగా మినీ మేడారంలో ఏర్పాటు చేశారు. తో గూడెం లో జరిగే మినీ మేడారం జాతరలో మొదటి రోజు గుట్ట దేవర సార్లమ్మ తల్లి గద్దెకు చేరుకుంది. ఈ అమ్మవారిని తరలించేటప్పుడు గిరిజన భక్తులు డోలు వాయిద్యాలతో వేల్పుల నృత్యాలతో అమ్మవారిని తోడుకొని వచ్చి గద్ది నింపుతారు. ఆ తర్వాత గిరిజన పూజారులు అమ్మవారికి పూజలు నిర్వహించి రాత్రంతా డోలు వాయిద్యాలతో సందడి చేస్తారు. తెల్లవారి బుధవారం సమ్మక్క తల్లి గద్దెకు చేరుకునేందుకు గిరిజన పూజారులు వేగు జామున లేచి బరిని లో ఉన్న అమ్మవారిని తోడుకొని వేల్పుల సహాయంతో గిరిజన నృత్యాలు డోలు వాయిద్యాలతో గద్దె కు తీసుకొని వస్తారు. గురువారం ఉదయం అమ్మవారు నివసించే వన సంరక్షణ వనదేవతల రూపంలో అమ్మవారిని గద్దెకు తోడుకుని వస్తారు. ఈ మూడు రోజులు గద్దె వద్దే ఉన్న అమ్మవార్లు వందల మంది భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తారు. భక్తుల వారి కోరికలు నెరవేరుస్తదని ఇక్కడ భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఆ తరువాత అమ్మవార్లు వారి వారి ప్రదేశాలకు వన సంరక్షణలోకి తరలించడం జరుగుతుంది. ఆ తర్వాత జాతర ప్రక్రియ ముగుస్తుంది. ఈ జాతర్ని పురస్కరించుకొని స్థానిక మణుగూరు పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. సిఐ నాగబాబు ఆధ్వర్యంలో జాతర సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. పెద్ద మేడారం భక్తులు తాకిడి మినీ మేడారం పై ఉండే అవకాశం ఉండటంతో, భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆలయం వద్ద ప్రధాన రహదారిపై వాహనాలు స్తంభించిపోకుండా ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు వాహనాలను దారి మళ్లింపు చర్యలు చేపట్టారు. ఈ జాతర ఏర్పాట్లను స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు దగ్గరుండి గిరిజన పూజారులతో సంప్రదింపులు జరిపి గిరిజన సాంప్రదాయ ప్రకారం జాతర నిర్వహణ బాధ్యత పూజారులుదైనని ఎమ్మెల్యే తెలిపారు. జాతరలోఅమ్మవారికి ఎటువంటి లోటు రాకుండా పూజారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు.

## సమ్మక్క--సారలమ్మకు భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ మొక్కులు





**మహేశ్వరం, జనవరి 28 (నినాదం):** ప్రపంచ దేశానికి ఆదర్శం సమ్మక్క సారలమ్మ జాతర ములుగు జిల్లా మేడారం ఆసియా ఖండంలోనే అతిపెద్ద గిరిజన జాతరగా ఖ్యాతిగాంచిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతరను భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ భక్తుల సభ్యులతో కలిసి ఘనంగా దర్శించుకున్నారు. అరణ్య దేవతలైన సమ్మక్క--సారలమ్మలకు పట్టు వస్త్రాలు సమర్పించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, తెలంగాణ మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని దేవతలను ప్రార్థించారు. జాతరకు వచ్చిన లక్షలాది మంది భక్తులతో కలిసి భగవాన్ ఫౌండేషన్ చైర్మన్ దూదుచౌహాన్ ఆలయ ప్రాంగణంలో సంప్రదాయబద్ధంగా మొక్కులు చెల్లించారు. గిరిజన సంప్రదాయాలు, ఆచారాలను గౌరవిస్తూ పూజా కార్యక్రమాల్లో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ "సమ్మక్క--సారలమ్మ జాతర తెలంగాణ సంస్కృతి, గిరిజనుల ఆత్మగౌరవానికి ప్రతీక. ఈ జాతర ద్వారా ఐక్యత, సామాజిక సమరసత మరింత బలపడుతోంది" అని పేర్కొన్నారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం చేపడుతున్న పథకాలు మరింత విస్తృతంగా అమలు చేయాలని ఆకాంక్షించారు.

**భక్తులకు సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి**

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు చేపట్టిన ఏర్పాట్లను ఎమ్మెల్యే గారు పరిశీలించారు. తాగునీరు, వైద్య శిబిరాలు, రవాణా, భద్రత వంటి అంశాలపై అధికారులతో చర్చించారు. భవిష్యత్తులో మరింత మెరుగైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరాన్ని సూచించారు. భారీగా పాల్గొన్న ప్రజాప్రతి నిధులు, నాయకులు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చైర్మన్ దూదుచౌహాన్ తో కలిసి జాతర దర్శించుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. సమ్మక్క--సారలమ్మ ఆశీస్సులతో తెలంగాణ ప్రజలకు శుభకాలం రావాలని, రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించాలని చైర్మన్ దూదుచౌహాన్ గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి నియోజకవర్గం గిరిజన సేవా సంఘం సెక్రటరీ టిక్ లాల్ నాయక్, భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు అమనగల్ నాయకులు రాము నాయక్, రంగారెడ్డి జిల్లా జనసేన గిరిజన సంఘం నాయకులు రూప్ సింగ్ నాయక్, భారత్ గోర్ బంజారా సేవా సంఘం తెలంగాణ రాష్ట్ర మీడియా అధ్యక్షులు జర్నలిస్ట్ సింగ్ అభిమానులు పాల్గొన్నారు

## మండలంలో మొదలైన సమ్మక్క జాతర ఉత్సవాలు

**కమలాపూర్ జనవరి 28 (నినాదం):** మండలంలోని నాలుగు గ్రామాల్లో బుధవారం సమ్మక్క సారలమ్మ జాతర ఉత్సవాలు మొదలయ్యాయి. మండలంలో కమలాపూర్ మండల కేంద్రం తో పాటుగా కన్నూరు, మాదన్నపేట, మర్రిపల్లి గూడెం గ్రామాల్లో సమ్మక్క జాతర ఉత్సవాలు నిర్వహిస్తారు. కమలాపూర్ లో జరిగే జాతర ఘట్టం బుధవారం ఉదయం స్థానిక గడి వద్ద పూజలు నిర్వహించిన కోయ పూజారులు డప్పుచప్పుళ్లతో ఊరేగింపుగా భారీగా తరలి వచ్చిన భక్తులు, జాతర కమిటీ సభ్యులు తో కలసి సమ్మక్క గద్దెల వద్దకు పసుపు, కుంకుమభరణి తీసుకొని వెల్లి పూజలు నిర్వహించారు. దింతో జాతర మొదలైనట్లుగా ప్రకటించారు. అదేవిధంగా కోయ పూజారులు కంకవనం తో పాటుగా పసుపు కుంకుమ భరణి తో సాయంత్రం సారలమ్మను గద్దెకు చేర్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పబ్బు సతీష్,జాతర కమిటీ సబ్యులు,ఉప సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు, పలు కుల సంఘాల సభ్యులు పలువురు భక్తులు, కోయ పూజారులు తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్ సెంటర్ వద్ద పటిష్ట బందోబస్తు

- వంద మీటర్ల పరిధిలో 144సెక్షన్ అమలు
- మార్గదర్శకాలు విడుదల చేసిన పోలీస్‌శాఖ

**జయశంకర్ భూపాపల్లి బ్యూరో,(నినాదం):** మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భూపాలపల్లి జిల్లాలో ఏర్పాటు చేసిన నామినేషన్ సెంటర్ పరిసరాల్లో శాంతిభద్రతల పరిరక్షణ దృష్ట్యా 100 మీటర్ల పరిధిలో 163 బిఎన్ఎస్ఎస్ 144 సిఆర్పీసీ అమలులో ఉంటుందని జిల్లా పోలీస్ శాఖ వెల్లడించారు.నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థులు, ప్రతిపాదకులు ప్రజలు సూచనలను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసింది.



**పోలీస్‌శాఖ జారీ చేసిన సూచనలు...**

1. నామినేషన్ కేంద్రానికి అభ్యర్థితో పాటు ఒకరు లేదా ఇద్దరు ప్రతిపాదకులు మాత్రమే అనుమతించబడతారు.
2. నామినేషన్ కేంద్రంలో శాంతిభద్రతలు పాటించాలి. నినాదాలు చేయడం, ప్రచారం నిర్వహించడం నిషేధం.
3. అభ్యర్థి గుర్తింపునకు ఆధార్ కార్డు / ఓటర్ ఐడి వంటి చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రాలు తప్పనిసరిగా తీసుకురావాలి.
4. నామినేషన్ కేంద్రం వెలుపల ఎలాంటి ఎన్నికల ప్రచారం పూర్తిగా నిషేధించబడినది.
5. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో నినాదాలు, లౌడ్ స్పీకర్లు, బ్యాండ్లు వాడకూడదు.
6. అభ్యర్థితో పాటు పరిమిత సంఖ్యలోనే అనుచరులు రావాలి.
7. నామినేషన్ కేంద్రం బయట బ్యానర్లు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయరాదు.
8. ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా వాహనాలను కేంద్రానికి దూరంగా పార్క్ చేయాలి.
9. గుంపులుగా చేరడం, గందరగోళం సృష్టించడం నిషేధించబడినది.
10. ఎన్నికల అధికారులు మరియు పోలీసు అధికారుల ఆదేశాలను తప్పనిసరిగా పాటించాలి.
11. నామినేషన్ కేంద్రం పరిసరాల్లో మద్యం సేవించడం లేదా మద్యం పంపిణీ చేయడం నిషేధం.
12. ఇతర అభ్యర్థులను బెదిరించడం, అడ్డుకోవడం వంటి అనైతిక చర్యలకు పాల్పడరాదు.
13. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించకూడదు.
14. భూపాలపల్లి పట్టణంలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్నందున ర్యాలీలు లేదా ఇతర కార్యక్రమాలు నిర్వహించదలచిన వారు సంబంధిత అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉంటుంది.
15. శాంతియుతంగా, నిబంధనలకు అనుగుణంగా ఎన్నికల ప్రక్రియ కొనసాగేందుకు జిల్లా ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేసింది.


## 30న మండల స్థాయి సీఎం కప్ క్రీడలు





**బుగ్గారం,జనవరి 28(నినాదం)**

బుగ్గారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఈనెల 30న సీఎం కప్ సెకండ్ ఎడిషన్ మండల స్థాయి క్రీడలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో సుమంత్, ఎంఈఓ వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం సీఎం కప్ సెలక్షన్స్ పై మండల పరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని అన్ని గ్రామాల క్రీడాకారులు తమ వెంట రిజిస్ట్రేషన్ చేసుకున్న ఆన్లైన్ టికెట్, ఆధార్ కార్డు జిరాక్స్ లతో ఉదయం 10 గంటలకు బుగ్గారం హైస్కూల్ పిడి అరుణ్ కుమార్ కు రిపోర్ట్ చేయాలని సూచించారు. మండల స్థాయి లో కోకో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ మరియు ఇతర క్రీడా సెలక్షన్లు నిర్వహిస్తారని తెలిపారు. పూర్తి వివరాలకు అరుణ్ కుమార్ పిడి సెల్ నెంబర్ 9492210441 సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయుడు మోహన్ రెడ్డి, సి ఆర్ పి పురుషోత్తం పాల్గొన్నారు.


## విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా విద్యార్థినులకు భద్రతా అవగాహన

**మహేశ్వరి జనవరి 28 (నినాదం):** డయల్ 112 నుంచి పోక్సో చట్టం వరకు... బాలికలకు సంపూర్ణ మార్గనిర్దేశనం గుడూర్ గేట్---విజిబుల్ అండ్ కమ్యూనిటీ పోలీసింగ్ కార్యక్రమంలో భాగంగా గుడూర్ గేట్ వద్ద ఉన్న తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ / జూనియర్ కాలేజ్ ఫర్ గర్ల్స్ విద్యార్థినులకు విస్తృత స్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కే. సీతారాం, ఇన్?స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినుల భద్రత, చట్టపరమైన రక్షణ, అత్యవసర పరిస్థితుల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై స్పష్టమైన అవగాహన కల్పించారు. ముఖ్యంగా డయల్ 112 వినియోగ విధానం, ఆపద సమయంలో పోలీసులకు ఎలా సమాచారం ఇవ్వాలి అనే అంశాన్ని ప్రత్యక్ష ఉదాహరణలతో వివరించారు.

**సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం**

స్మార్ట్‌ఫోన్‌లు, సోషల్ మీడియా వినియోగం పెరుగుతున్న నేపథ్యంలో సైబర్ నేరాల నుంచి ఎలా జాగ్రత్తలు తీసుకోవాలి, అనవసర లింకులు, ఫేక్ అకౌంట్లు, ఆన్?లైన్ మోసాల పట్ల ఎలా అప్రమత్తంగా ఉండాలనే విషయాలను విద్యార్థినులకు వివరించారు.

**పోక్సో చట్టం ద్వారా బాలికలకు సంపూర్ణ రక్షణ**

చిన్నారులు, విద్యార్థినుల రక్షణకు సంబంధించిన పోక్సో చట్టం ముఖ్యతను ఇన్‌స్పెక్టర్ సీతారాం వివరించారు. బాలికలపై ఎలాంటి అనుచిత ఘటన జరిగినా చట్టం కఠినంగా రక్షణ కల్పిస్తుందని, అలాంటి సందర్భాల్లో వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.

**ర్యాగింగ్, ఈవ్ టీజింగ్?పై జీరో టాలరెన్స్**

విద్యాసంస్థల్లో ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేశారు. ఇలాంటి సంఘటనలు జరిగితే భయపడకుండా వెంటనే పోలీసులకు లేదా అధ్యాపకులకు సమాచారం ఇవ్వాలని విద్యార్థినులకు సూచించారు. "మహిళలు, బాలికల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన బాధ్యత. ఎలాంటి సమస్య ఎదురైనా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలి. పోలీసులు ఎప్పుడూ మీ అండగా ఉంటారు" అని భరోసా ఇచ్చారు. ఈ అవగాహన కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, అధ్యాపకులు పాల్గొనగా, సుమారు వందమంది విద్యార్థినులు చురుకుగా పాల్గొని సందేహాలను నివృత్తి చేసుకున్నారు.

## మహాశివరాత్రికి ఏర్పాట్లు



**మహేశ్వరం జనవరి 28 (నినాదం):** మహేశ్వరం పట్టణంలోని శ్రీ శివగంగా రాజరాజేశ్వరి అమ్మవారి ఆలయాన్ని కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి సందర్శించారు. త్వరలో జరగనున్న బ్రహ్మోత్సవాలు, మహాశివరాత్రి సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను ప్రభుత్వం తరపున పరిశీలించారు. ఆలయ కమిటీ చైర్మన్ ఆలె కుమార్ ఆధ్వర్యంలో ఆలయం చుట్టూ సీసీ రోడ్డు నిర్మాణం సహా ఇతర నిర్మాణాలు చకచకా జరుగుతున్నాయని ఖూ= కొనియాడారు. ఆలయాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తరపున దేవాదాయ, ధర్మాదాయ శాఖ నుంచి నిధులను కిచ్చెన్నగారి సహకరంతో వచ్చాయని ఆలయ చైర్మన్ ఆలె కుమార్ తెలిపారు. మహాశివరాత్రి, బ్రహ్మోత్సవాలకు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సకల ఏర్పాట్లు చేయాలని లక్ష్మారెడ్డి పలు సూచనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో ఉండే అయ్యప్ప భక్తులకు కొత్త సన్నదానం కట్టుకునేందుకు సహకరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంతో పాటు అక్కన్న- మాదన్న ప్రాంగణాలను తిర్చిదిద్దేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం పట్టణ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# నినాదం

## తెలంగాణ ప్రాంతీయం

నిఖార్సైన జర్నలిజం

గురువారం
29 జనవరి
2026


# అశ్వారావుపేట మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరాలి

### ప్రజల నమ్మకమే మా బలం

### ఎమ్మెల్యే జారె ఆదినారాయణ





**దమ్మపేట, జనవరి 29(నినాదం):** నూతనంగా ఏర్పడిన అశ్వారావుపేట మున్సిపాలిటీలో ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ ఎన్నికల ప్రచారాన్ని మరింత వేగవంతం చేశారు. మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో విస్తృతంగా పర్యటిస్తూ ప్రజలతో ముఖాముఖీగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకుంటూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటి సందర్శనలు, కాలనీ స్థాయి సమావేశాలు, వార్డు కమిటీలతో చర్చలు నిర్వహిస్తూ ప్రజలతో నేరుగా మమేకమవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత, సంక్షేమ పథకాలను ప్రజలకు విస్తృతంగా వివరిస్తున్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కేవలం రెండు సంవత్సరాల వ్యవధిలోనే ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచే దిశగా ఎన్నో చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నదని ఆయన పేర్కొన్నారు. రైతులకు రైతు భరోసా, మహిళలకు ఆర్థిక భద్రత కల్పించే పథకాలు, పేదలకు ఉచిత వైద్యం, విద్యార్థులకు విద్యాసహాయం, నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు వంటి పథకాలతో కాంగ్రెస్ ప్రభుత్వం నిజమైన ప్రజాపాలన అందిస్తోందని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా చేపట్టిన ఈ పథకాలు ప్రతి కుటుంబానికి నేరుగా ఉపయోగపడుతున్నాయని అన్నారు. అశ్వారావుపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత అభివృద్ధి పనులు ఊపందుకున్నాయని, రహదారుల అభివృద్ధి, త్రాగునీటి సరఫరా, డ్రైనేజీ వ్యవస్థ మెరుగుదల, పారిశుద్ధ్య కార్యక్రమాలు, పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతం వంటి అనేక పనులు చేపట్టామని ఎమ్మెల్యే వివరించారు. మున్సిపాలిటీగా ఏర్పడిన తరువాత పట్టణాభివృద్ధికి మరింత అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలంటే కాంగ్రెస్ పార్టీ నాయకత్వమే అవసరమని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ పాలనపై ప్రజల్లో ఏర్పడిన విశ్వాసం కారణంగా ఇతర పార్టీలకు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు, యువకులు కాంగ్రెస్ సిద్ధాంతాలకు ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరుతున్నారని చెప్పారు. పార్టీలో చేరిన వారిని సాదరంగా ఆహ్వానిస్తూ, వారి అనుభవం, సేవలను పార్టీ బలోపేతానికి వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మున్సిపాలిటీలో పోటీ చేస్తున్న 22 మంది కౌన్సిలర్లు కార్యకర్తలు, అభిమానులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపు సాధించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలు, కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. గత ఎన్నికల్లో ఎదురైన లోటుపాట్లను విశ్లేషిస్తూ, వాటిని సరిదిద్దుకునే దిశగా స్పష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రతి కార్యకర్త వార్డు స్థాయిలో ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరించాలని, ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేస్తే అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

ప్రజల నమ్మకమే మా బలం ప్రజల కోసం పనిచేసే కాంగ్రెస్ పార్టీకి అశ్వారావుపేట ప్రజలు మరోసారి అవకాశం ఇవ్వాలి. అశ్వారావుపేట నూతన మున్సిపాలిటీలో కాంగ్రెస్ జెండా ఎగరడమే మన లక్ష్యమని పిలుపునిచ్చారు.

# అసైన్డ్ భూములు కబ్జా చేసిన, ఎక్స్పీరియమ్ పార్క్ యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలి

### సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్



**చేవెళ్ళ జనవరి 28( నినాదం):** పేదల అసైన్డ్ భూములను కబ్జర్వ్ చేస్తున్న ఎక్స్పీరియన్ పార్క్ యజమానియం పై చట్టపరమైన చర్యలు సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మండిపడ్డారు.. బుధవారం.చేవెళ్ళ నియోజవర్గం, శంకర్పల్లి మండల పరిధిలోని పొద్దుటూరు గ్రామంలో సర్వేనెంబర్ 305,306,334 అసైన్డ్ భూములను సిపిఎం శంకర్ పల్లి మండల కార్యదర్శి బోడ మల్లేష్ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్ మాట్లాడుతూ పొద్దుటూరు గ్రామానికి చెందిన ఎరుకల మల్లమ్మ, పెంటయ్య రామచంద్రయ్య శ్రీనివాసుల భూములను ఈకో ఎక్స్పీరియర్యం పార్క్ యాజమాని రాందేవరావ్ లీజు పేరుతో కబ్జా చేశాడని అన్నారు ప్రభుత్వ అసైన్డ్ భూములు కబ్జా చేసిన లీజు తీసుకొని కమర్షియల్ పర్పస్ ఉపయోగించిన రెవెన్యూ అధికారులు పి ఓ టి చట్ట ప్రకారం ఆ భూములను స్వాధీనం చేసుకోవాలి కానీ శంకర్పల్లి ఎమ్మార్వో,ఆర్ఐ తేజ రాందేవ్ రావుకు తొత్తులుగా వ్యవహరించడం సరికాదన్నారు రైతులు తమ భూములు కబ్జా చేశారు అని ఎమ్మార్వోకు రాతపూర్వకంగా ఫిర్యాదు చేసిన పట్టించుకోలేదని అన్నారు.వెంటనే జిల్లా కలెక్టర్ శంకర్పల్లి ఎమ్మార్వో సురేందర్ గారిని ఆర్ ఐ తేజను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు పేద దళితుల భూములు దాదాపు 20 ఎకరాలు కబ్జా చేసిన రాందేవ్ రావు పై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం శంకర్ పల్లి మండల కార్యదర్శి బోడ మల్లేష్, అశోక్ పాండు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు...

# నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో నాయబ్ తహసీల్దార్ నియామకానికి వినతి

### ఏడాది గడిచినా భర్తీ కాని పోస్టు..

### ప్రజలకు తీవ్ర ఇబ్బందులు



**నల్లబెల్లి, జనవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న నాయబ్ తహసీల్దార్ పోస్టును తక్షణమే భర్తీ చేయాలని కోరుతూ తహసీల్దార్ ముప్పు కృష్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంఆర్పిఎస్ మండల అధ్యక్షుడు పరికి రత్నం, తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. గత సంవత్సరం నల్లబెల్లి తహసీల్దార్ కార్యాలయంలో విధులు నిర్వహించిన నాయబ్ తహసీల్దార్ రాజేష్ ఖన్నా గుండెపోటుతో అకస్మాత్తుగా మృతి చెందిన విషయం తెలిసిందే. ఆయన మరణించి దాదాపు ఏడాది గడిచినా ఇప్పటివరకు ఆ పోస్టును భర్తీ చేయకపోవడంతో మండల ప్రజలు తీవ్ర పరిపాలనా సమస్యలు,ఎదుర్కొంటున్నారని నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు.నాయబ్ తహసీల్దార్ లేకపోవడం వల్ల ఆదాయ, కుల, నివాస ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత ధ్రువీకరణలు సహా ఇతర రెవెన్యూ సేవలు తీవ్రంగా, ఆలస్యమవుతున్నాయని తెలిపారు. పేదలు, దళితులు, రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు.ఈ సమస్యను ప్రభుత్వం సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే గమనించి నల్లబెల్లి మండలానికి నూతన నాయబ్ తహసీల్దార్?ను నియమించాలని డిమాండ్ చేశారు. పరిపాలనా లోటును పూడ్చి ప్రజలకు సకాలంలో సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాగెల్లి సురేష్, ఇనుగాల రవి తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో నవ విప్లవం రావాలి

### యువతకు, మహిళలకు పెద్దపీట వేస్తూ 'జాగృతి' అడుగులు.

### కప్పాటి పాండురంగారెడ్డి పిలుపు



**చేవెళ్ల జనవరి 28 (నినాదం):** సంకల్పం, సేవాభావం కలిగిన యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే సమాజంలో నిజమైన మార్పు సాధ్యమవుతుంది" అని తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు కప్పాటి పాండురంగారెడ్డి పేర్కొన్నారు. బుధవారం జాగృతి నాయకులు కుమ్మరి శివశంకర్, ఉండెల బాబురావు తో కలసి ప్రస్తుత రాజకీయ పరిస్థితులపై ఆయన స్పందిస్తూ, యువతరం ముందుకు రావాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. ఒకప్పుడు విలువలతో కూడిన రాజకీయాలు ఉండేవని, నేటి కాలంలో అవి కరువవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తరం మారుతున్న కొద్దీ కొత్త ఆలోచనలు, కొత్త ఆకాంక్షలు కలిగిన యువత రాజకీయాల్లోకి రావడం చారిత్రక అవసరమని తెలిపారు. ఆధునిక అవసరాలకు అనుగుణంగా పనిచేసే యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం ద్వారానే భవిష్యత్ తెలంగాణకు బలమైన పునాదులు వేయగలమని, రేపటి తరానికి ఆదర్శంగా నిలవగలమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్యంలో పార్లమెంటరీ విధానం ద్వారానే సామాజిక విప్లవం సాధ్యమని నమ్మి, కల్వకుంట్ల కవితమ్మ గారు 'జాగృతి'ని రాజకీయ వేదికగా తీర్చిదిద్దుతున్నారని వెల్లడించారు. ఈ నూతన ప్రస్థానంలో యువతకు పెద్దపీట వేస్తూ, మహిళలకు సముచిత స్థానం కల్పిస్తూ, ఉద్యమకారుల ఆకాంక్షలకు అనుగుణంగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర రాజకీయాల్లో ఒక నూతన ఒరవడిని సృష్టించి, చరిత్రలో నిలిచిపోయేలా పనిచేయాలన్న కృత నిశ్చయంతో ఉన్నామని, ఈ సామాజిక, రాజకీయ యజ్ఞంలో యువత పెద్ద ఎత్తున భాగస్వాములు కావాలని పాండురంగారెడ్డి ఈ సందర్భంగా పిలుపునిచ్చారు...

# విద్యార్థులే రేపటి బాధ్యతాయుత పౌరులు

### రోడ్డు భద్రతపై అవగాహన

### కార్యక్రమంలో రవాణా అధికారులు స్పష్టం




**మహేశ్వరం, జనవరి 28 (నినాదం):** రంగారెడ్డి జిల్లా పరిధిలోనిమన్నేగూడ పరిధిలోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులతో రోడ్డు ప్రమాదాలను నియంత్రించడంలో అవగాహన అత్యంత కీలకమని, ముఖ్యంగా విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే రోడ్డు భద్రత నియమాల పై స్పష్టత కల్పిస్తే భవిష్యత్తులో ప్రమాదాల సంఖ్య గణనీయంగా తగ్గుతుందని ఆర్టీశీ కార్యాలయానికి చెందిన మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్లు అనూష, రాఘవులు, జగన్, ప్రసాద్ తెలిపారు. జాతీయ రోడ్డు భద్రత మాత్సవాలలో ఆర్టీవో ఆర్టీఓ ఆధ్వర్యంలో బుధవారం మన్నెంగూడ లోని శ్లోక ఇంటర్నేషనల్ స్కూల్లో విద్యార్థులకు రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రవాణా శాఖ అధికారులు ముఖ్య అతిథులుగా హాజరై అధికారులు మాట్లాడుతూ, రోడ్డు మీద నడిచే ప్రతి ఒక్కరూ నిబంధనలు పాటించాల్సిన బాధ్యత ఉందని స్పష్టం చేశారు. చిన్న వయసులోనే ట్రాఫిక్ నియమాలు తెలుసుకుంటే, అవే జీవితాంతం అలవాట్లుగా మారుతాయని తెలిపారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరి రెండు చక్రాల వాహనాలు నడిపే వారు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. అలాగే నాలుగు చక్రాల వాహనాల్లో ప్రయాణించే ప్రతి ఒక్కరూ సీట్?బెల్ట్ ధరించాల్సిందేనని వివరించారు. ఇవి కేవలం చట్టపరమైన నిబంధనలు మాత్రమే కాకుండా, ప్రాణాలను కాపాడే రక్షణ కవచాలుగా ఉపయోగపడతాయని చెప్పారు. సిగ్నల్స్ పాటించకపోతే ప్రమాదమే ట్రాఫిక్ సిగ్నల్స్‌ను నిర్లక్ష్యం చేయడం వల్ల జరిగే ప్రమాదాలను ఉదాహరణలతో విద్యార్థులకు వివరించారు. ఎరుపు సిగ్నల్ వద్ద వాహనం ఆపడం, పాదచారులకు జీబ్రా క్రాసింగ్ వద్ద మార్గం ఇవ్వడం వంటి చిన్న నియమాలు పెద్ద ప్రాణనష్టాన్ని అడ్డుకుంటాయని తెలిపారు. విద్యార్థుల పాత్ర కీలకం ఇంటి పెద్దలు ట్రాఫిక్ నియమాలు పాటించకపోతే వారికి గుర్తు చేయాల్సిన బాధ్యత కూడా విద్యార్థుల దేనని అధికారులు సూచించారు. "మీరు మీ తల్లిదండ్రులకు, బంధువులకు రోడ్డు భద్రత నియమాలు గుర్తు చేస్తే సమాజంలో మార్పు మొదలవుతుంది" అని అన్నారు. ప్రమాదాల నివారణే లక్ష్యం రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే ప్రాణనష్టం, ఆర్థిక నష్టం దేశానికి పెద్ద భారమని పేర్కొన్నారు. ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఇంచార్జీ శ్రీనివాస్ రెడ్డి, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అవగాహన కార్యక్రమం విద్యార్థులకు ఎంతో ఉపయోగపడిందని ఉపాధ్యాయులు అభిప్రాయం వ్యక్తం చేశారు. చివరగా రోడ్డు భద్రత నియమాలు పాటిస్తామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు.

# గోవిందపురంలో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ పోటీలు విజయవంతంగా ముగింపు

### గ్రామీణ క్రీడా ప్రతిభకు వేదికగా నిలిచిన టోర్నమెంట్

### విజేతలకు బహుమతులు ప్రదానం చేసిన మాజీ ఎంపీపీ డా. బానోతు సారంగపాణి





**నల్లబెల్లి, జనవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం గోవిందపురం గ్రామపంచాయతీ పరిధిలో మిత్ర మండలి, స్నేహ యువజన సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి వాలీబాల్ టోర్నమెంట్ బుధవారం అత్యంత ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు సాగిన ఈ పోటీలు క్రీడాభిమానులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి నల్లబెల్లి మాజీ ఎంపీపీ డాక్టర్ బానోతు సారంగపాణి ముఖ్య అతిథిగా హాజరై విజేత జట్లకు నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అపారమైన క్రీడా ప్రతిభ దాగి ఉందని, దానిని వెలికితీయడానికి ఇటువంటి పోటీలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. యువత క్రీడల వైపు ఆసక్తి చూపడం వల్ల శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. కనుమరుగవుతున్న సంప్రదాయ గ్రామీణ క్రీడలను పునరుజ్జీవింపజేయడంలో యువజన సంఘాలు ముందుండాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయి నుంచి రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడాకారులు ఎదగాలంటే ఇలాంటి టోర్నమెంట్లు నిరంతరం నిర్వహించాల్సిన అవసరం ఉందన్నారు.పోటీల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా నలుమూలల నుంచి పాల్గొన్న జట్లు ఉత్కంఠభరితంగా తలపడగా, ముల్లకట్ట రాంపూర్ జట్టు అత్యుత్తమ ప్రతిభతో ప్రథమ స్థానాన్ని దక్కించుకుంది. ఎస్?ఎస్ నర్సాపూర్ జట్టు ద్వితీయ స్థానం, కొడిశెల జట్టు తృతీయ స్థానం, గోవిందపూర్ జట్టు నాల్గవ స్థానంలో నిలిచాయి.విజేతలకు అందించిన బహుమతులు: ప్రథమ బహుమతి -- ముల్లకట్ట రాంపూర్ జట్టు (రూ.10,116) ద్వితీయ బహుమతి -ఎస్ఎస్ నర్సాపూర్ జట్టు (రూ.7,116) తృతీయ బహుమతి - కొడిశెల జట్టు (రూ.5,116) నాల్గవ బహుమతి-గోవిందపూర్ జట్టు (రూ.3,116)ఈ కార్యక్రమంలో గోవిందపురం గ్రామ సర్పంచ్ రజిత మోతిలాల్, ఉప సర్పంచ్ శ్రీలత సమ్మయ్య, మాజీ సర్పంచ్ కడుదూరి కట్టయ్య, మాజీ ఎంపీటీసీ గుండాల రాజ కొమురయ్య, మోర్తాల మనోహర్, దుంపల ఇంద్రారెడ్డి, టేకుల మేడారం చైర్మన్ కొట్టెం రాజ్ కుమార్, పూజారి గట్టి నరసయ్య, మాజీ చైర్మన్ ఆగబోయిన సదానందం, గట్టి హరీష్, ఆగబోయిన రణధీర్, నవీన్ శ్రీకాంత్‌తో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, యువజన సంఘాల నాయకులు, క్రీడాకారులు, క్రీడాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# షాబాద్ మండల ఉత్తమ ఎమ్మార్వోకు ఘన సన్మానం..



**చేవెళ్ల జనవరి 28 (నినాదం):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలానికి చెందిన ఎమ్మార్వో ఎండి. అన్వర్ ఉత్తమ ఎమ్మార్వోగా అవార్డు పొందిన సందర్భంగా ఆయనను బీసీ సేన నాయకులు కలిసి ఘనంగా అభినందిం చారు. ఈ సందర్భంగా బీసీ సేన జాతీయ అధ్యక్షులు బర్క కృష్ణ ఎండి. అన్వర్‌ను ప్రత్యేకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ప్రభుత్వ సేవల్లో ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, న్యాయ సమత్వంతో విధులు నిర్వహించినందుకు గాను ఎండి. అన్వర్‌కు ఈ అవార్డు దక్కడం సంతోషకరమైన విషయం అని నాయకులు పేర్కొన్నారు. ఎమ్మార్వోగా ఆయన అందిస్తున్న సేవలు మండల ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాయని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు దయాకర్ చారి, పద్మా రెడ్డి, విట్టలయ్య, అబ్బాస్?తో పాటు పలువురు బీసీ సంఘ నాయకులు పాల్గొన్నారు. ఉత్తమ సేవలందిస్తూ భవిష్యత్తులో కూడా మరింత ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఎండి. అన్వర్?కు నాయకులు ఆకాంక్షలు తెలిపారు

# దీపక్ ఫౌండేషన్, ఆర్ఎంసి ఆస్పత్రి సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం) :** గాజులరామారం డివిజన్ రావి నారాయణరెడ్డి నగర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల లో దీపక్ ఫౌండేషన్, చింతల్ ఆర్ఎంసి హాస్పిటల్ సం యుక్తా ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం ప్రారంభోత్స వానికి బిజెపి నాయకులు కార్పొరేటర్ రావుల శేషగిరి మండల విద్యాశాఖ అధికారి జెమిని కుమారి తో కలిసి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని సందర్భంగా సూచిం చారు. ఉచిత వైద్య శిబిరం లో అవసరమైన విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించడంతో పాటు ఉచితంగా మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎంసి ఆసుపత్రి వైద్యులు, దీపక్ ఫౌండేషన్ నిర్వాహకులు, సిబ్బంది, కాలనీ అధ్యక్షుడు సాతాల గోపాల్ ,శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మోర్చా ఓ బి సి ఉపాధ్యక్షులు లక్కోజీ మురళీకృష్ణ, అధ్యక్షుడు కూడిపూడి భాస్కర్, శ్రీ విశ్వకర్మ అధ్యక్షుడు సింహాద్రి జోగారావు, పాండు ముదిరాజ్, శంకర్ నాయుడు, రాజు, శారద, శ్రీనివాస్, గోవింద్, పాస్టర్ ప్రకాష్, శంకర్ నాయుడు, ప్రాథమిక పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు, వసంత ,కవిత, దీపక్ ఫౌండేషన్, ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ డి వెంకటేష్, దీపక్ ఫౌండేషన్ స్టాఫ్, కమ్యూనిటీ సభ్యులు పాల్గొన్నారు.



# మున్సిపల్ ఎన్నికల కేంద్రాలను పరిశీలించిన ఎస్పీ నితిక పంత్

### నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ఠ బందోబస్తు



**కాగజ్ నగర్ జనవరి 28(నినాదం) :** మున్సిపల్ ఎన్నికల ప్రక్రియ లో భాగంగా కాగజ్ నగర్ లోని నామినేషన్ డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను జిల్లా ఎస్పీ నితిక పంత్ తనిఖీ చేశారు. నామినేషన్లు ప్రారంభమైన నేపథ్యంలో కాగజ్ నగర్ మున్సిపల్ కార్యాలయం, పబ్లిక్ స్కూల్‌లోని కౌంటింగ్ కేంద్రం వద్ద భద్రతా ఏర్పాట్లను ఆమె సమీక్షించారు. 100 మీటర్ల పరిధి నామినేషన్ కేంద్రాల వద్ద 100 మీటర్ల వరకు నిషేధాజ్ఞలు కఠినంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. చెక్ పోస్టుల తనిఖీ బట్పల్లి ఎక్స్ రోడ్, అగ్రికల్చర్ చెక్ పోస్టులను సందర్శించి, వాహన తనిఖీలు ముమ్మరం గ తనిఖీ చేయాలని సిబ్బందికి సూచించారు.

**అప్రమత్తత:** ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే వారిపై కఠినంగా వ్యవహరించాలని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూడాలని స్పష్టం చేశారు.

ఈ తనిఖీల్లో ఎస్పీ వెంట స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ సతీష్, టౌన్ ఇన్స్పెక్టర్ ప్రేమ్ కుమార్, రూరల్ ఇన్స్పెక్టర్ కుమారస్వామి ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

నినాదం
తెలంగాణ ప్రాంతీయం
నిఖార్సైన జర్నలిజం
గురువారం
29 జనవరి
2026

# ధర్మపురిలో నామినేషన్ కేంద్రం హాట్‌స్పాట్

**నిబంధనల ఉల్లంఘనకు తావులేదు**

**అదనపు కలెక్టర్ హెచ్చరిక**

**ధర్మపురి ప్రతినిధిజనవరి 28 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికల వేడిలో ధర్మపురి నామినేషన్ కేంద్రం హాట్?స్పాట్?గా మారింది ధర్మపురి నామినేషన్ కేంద్రాన్ని జగిత్యాల జిల్లా అదనపు కలెక్టర్ రాజాగౌడ్ (లోకల్ బాడీస్ )బుధవారం ఆకస్మికంగా సందర్శించారు. అభ్యర్థుల నామినేషన్ ప్రక్రియను ప్రత్యక్షంగా పరిశీలించి, అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. వార్డుల వారీగా నామినేషన్?లను స్వీకరించే రిటర్నింగ్ అధికారుల విధుల నిర్వహణను పరిశీలించిన ఆయన, ఎలాంటి అవకతవకలకు తావులేకుండా నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. 1,2,3 వార్డులకు పడాల రవీందర్, 4,5,6 వార్డులకు వూటూరి మహేష్, 7,8,9 వార్డులకు బుధరపు హనుమాన్?సాగర్, 10,11,12 వార్డులకు అలిగటి కరుణ, 13,14,15 వార్డులకు బైరినేని వేణుగోపాలరావు రిటర్నింగ్ అధికారులుగా ఉన్నారు. బుధవారం మొత్తం 10 నామినేషన్లు దాఖలైనట్లు అధికారులు వెల్లడించారు. 4వ వార్డు నుంచి బాకి



చంద్రశేఖర్, 7వ వార్డు నుంచి గుర్రాల సుధాకర్, 10వ వార్డు నుంచి సంగి సత్తమ్మ, 14వ వార్డు నుంచి సంగి రేఖ, 3వ వార్డు నుంచి ఇందరాపు వాసు, 10వ వార్డు నుంచి వొడ్నాల మధన్?కుమార్ (రెండు నామినేషన్లు), 13వ వార్డు నుంచి చిపిరిశెట్టి రాజేష్, 9వ వార్డు నుంచి కొంపాల పద్మ నామినేషన్లు సమర్పించినట్లు తెలిపారు. నామినేషన్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతున్నదని అదనపు కలెక్టర్ పేర్కొంటూ, భద్రతా ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదని హెచ్చరించారు.



నామినేషన్ కేంద్రం పరిధిలో ధర్మపురి సీఐ రాం నర్సింహారెడ్డి ఆధ్వర్యంలో ఎస్సైలు మహేష్, ఉదయ్?కుమార్? లతోపాటు పోలీసు సిబ్బంది మోహరించారు. నామినేషన్ కేంద్రం పరిధిలో 100 మీటర్ల నిషేధాజ్ఞలు విధించారు. బీఎన్ఎస్ 163 (పాత 144 సెక్షన్) అమలులోకి తీసుకొచ్చి పోలీసులు పకడ్బందీ భద్రత ఏర్పాటు చేశారు.

# విశ్వాసం ఐక్యత ఆశయాలకు ప్రతీకలు కాలమానులు

**సీనియర్ జర్నలిస్టు సురేందర్ డిఎస్ఎస్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు**



**జవహర్ నగర్, జనవరి 28 (నినాదం):** విశ్వా సానికి, ఐక్యతకు, ఆలోచనలకు, ఆచరణలకు ఆశయాలకు ప్రతీకలు నేటి కాలమానులని (క్యాలెండర్) సీనియర్ జర్నలిస్ట్ మండల సురే oదర్, డిఎస్ఎస్ అధ్యక్షులు ఎర్రగుడ్ల వెంక టేశ్వర్లు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి .లోని జవహర్ నగర్ నాచారం ఫైర్ఫైటింగ్ కాలనీ లో ట్రినిటీ హాస్పిటల్ కాల మానని (క్యాలెండర్) హాస్పిటల్ యాజమాన్యం సమక్షంలో బుధ వారం ఘనంగా ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు మండల సురేందర్ డిఎస్ఎస్ అధ్యక్షులు ఎర్ర గుడ్లవెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో పేరెన్నిక గల సంస్థ ట్రినిటీ హాస్పిటల్ అని, ట్రినిటీ అంటేనే ఒక నమ్మకమని నమ్మకానికి మారుపేరుగా ట్రినిటీ హాస్పిటల్ నిలుస్తుందని ప్రజల ఆరోగ్యంతో పాటు స్వచ్ఛంద కార్యక్రమాలలో ట్రినిటీ యాజమాన్యం భాగస్వామ్యం అభినందనీయమన్నారు. జవహర్ నగర్ పరిధిలోని బస్తీలలో గరీబోల్లే ఎక్కువగా ఉంటారని వారి ఆరోగ్య రక్షణ కోసం ట్రినిటీ హాస్పిటల్ వారు ఎన్నో హెల్త్ క్యాంపులను నిర్వహించారని, వారి సేవ నిరుపమానమన్నారు." వైద్యో నారాయణ హరి" అని సామెత చెప్పినట్లు వైద్యరంగంలో పేరన్నిక గల ట్రినిటీ వైద్యశాల భవిష్యత్తులో మరెన్నో ఆరోగ్య కార్యక్రమాలు చేపట్టి పేదలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. హాస్పిటల్ లో పేరన్నిక గల డాక్టర్లు డాక్టర్ రాజు, డాక్టర్ తెన్నేటి ప్రగతి, వారి సేవలు వెల కట్టలేమన్నారు. ముఖ్యంగా స్త్రీల వైద్య నిపుణురాలుగా పేరెన్నిక గల డాక్టర్ ప్రగతి సేవలు దమ్మాయిగూడకే గాక చుట్టుపక్క ప్రాంతాలైన జవహర్ నగర్, నాగారం తదితర ప్రాంతాలకు సు పరిచితమన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజ్మెంట్ తరపున అమృతరాజ్, ఎలిజబెత్, క్యాంప్ మేనేజర్ కార్తీక్, తదితరులు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

# 30న సత్య సాయి సంజీవని హాస్పిటలలో పీడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్

**చిన్నపిల్లల గుండె సంబంధిత వ్యాధుల ఉచిత శిబిరం**

**ఈ శిబిరంలో అందించే అన్ని వైద్య సేవలు పూర్తిగా ఉచితం**

**సిద్దిపేట, జనవరి 28 (నినాదం):** జిల్లాలోని కొండపాకలో ఉన్న శ్రీ సత్య సాయి సంజీవని చిన్నపిల్లల హృదయ సంరక్షణ మరియు పరిశోధన కేంద్రంలో ఈ నెల 30న ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మెగా పీడియాట్రిక్ కార్డియాక్ స్క్రీనింగ్ శిబిరం నిర్వహించడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ శిబిరంలో చిన్నపిల్లల గుండె సంబంధిత వ్యాధులపై నిపుణుల ద్వారా ఉచిత వైద్య పరీక్షలు, సలహాలు అందించబడతాయి. ఈ శిబిరంలో అందించే అన్ని వైద్య సేవలు పూర్తిగా ఉచితం. మరిన్ని వివరాలకు 80101 19000 నంబర్?ను సంప్రదించవచ్చు. లేదా వాట్సాప్ ద్వారా 70751 37733 నంబర్?లో సమాచారం పొందవచ్చు.




# కార్పొరేటర్‌ను కలిసిన మారుతి ఎన్‌క్లేవ్ అసోసియేషన్ సభ్యులు



**కాప్రా, జనవరి 28 (నినాదం) :** కాప్రా సర్కిల్ కుషాయిగూడ డివిజన్ పరిధిలోని మారుతీ ఎన్?క్లేవ్?లో నూతనంగా బాడీ ఎన్నికైన సందర్భంగా కాలనీ అసోసియేషన్ సభ్యులు జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలువడం జరిగింది. ఈ కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శి సింగిరెడ్డి దేవేందర్ రెడ్డి, మనోహర్ బాబు, కాలనీ సంక్షేమ సభ్యులు శివశంకర్ గౌడ్, నవీన్, సమా వెంకట్ రెడ్డి, ఉమా కాంత్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సాగర్ రెడ్డి, రాజేశ్వర్ రావు, కోటేశ్వర్ రావు, ప్రకాష్, రాజేశ్వర్, మన్నె నరేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ (ఏఎంసీ డైరెక్టర్) నాగిళ్ల బాల్ రెడ్డి, శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్నెస్ సెంటర్ లో మందుల కొరతను వెంటనే తీర్చాలి



**సిద్దిపేట, జనవరి 28 (నినాదం):** సిద్దిపేట జిల్లా కేంద్రంలోని వెల్నెస్ సెంటర్లో ఇటీవల వివిధ విభాగాల్లో వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని, అయితే ఆ సేవలకు అనుగుణంగా అవసరమైన మందులు అందుబాటులో లేకపోవడం వల్ల రోగులు, ముఖ్యంగా వృద్ధాప్య దశలో ఉన్న పింఛనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ తెలంగాణ (రా+రూ) సిద్దిపేట జిల్లా కమిటీ జిల్లా అధ్యక్షులు చిల్ల నర్సింహులు, ప్రధాన కార్యదర్శి బో రెడ్డి మధుసూదన్ రెడ్డిలు ఆందోళన వ్యక్తం చేశారు.వెల్నెస్ సెంటర్?కు వచ్చే రోగులకు వివిధ వ్యాధులకు అవసరమైన మందులు సరిపడా లేకపోవడం వల్ల వైద్య సేవల ప్రయోజనం పూర్తిగా అందడం లేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో వైద్య సేవలకు అనుగుణంగా అన్ని రకాల అవసరమైన మందులు వెల్నెస్ సెంటర్లో అందుబాటులో ఉంచాలని కోరుతూ జిల్లా కమిటీ పక్షాన వైద్యాధికారికి మెమోరండం సమర్పించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి జోగు బిక్షపతి, రాష్ట్ర కౌన్సిలర్ జి. బన్సీలాల్?తో పాటు జిల్లా నాయకులు నాగేందర్, భగవాన్ రెడ్డి, హనుమంత రెడ్డి, కాశీనాథ్, బాల నరసయ్య, అన్నమరెడ్డి, తిరుపతి, రవీందర్, కృష్ణమూర్తి, దయాకర్ రెడ్డి, శ్రీనివాస్, సిహెచ్. మల్లయ్య, కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ భూముల్లో అక్రమ నిర్మాణాలు సహించం

**కాప్రా తహసిల్దార్ బైరెడ్డి రాజేష్**



**జవహర్ నగర్, జనవరి 28 (నినాదం):** సర్కారు భూముల్లో అక్రమ నిర్మాణాలు సహించబోమని అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకుంటామని కాప్రా తాసిల్దార్ బైరెడ్డి రాజేష్ హెచ్చరించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధి జవహర్ నగర్ లో సర్వేనెంబర్ 138 లో అక్రమంగా వెలిసిన కట్టడాలను తాసిల్దార్ రాజేష్ ఆధ్వర్యం లో బుధవారం రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్ సమక్షంలో కూల్చివేతలు చేపట్టారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ ప్రభుత్వ భూముల పరిరక్షణ కోసమే పని చేస్తున్నామని కబ్జాదారులు అమాయక పేదలకు ప్లాట్లుగా అమ్ముతూ మోసం చేస్తున్నారని తమ దృష్టికి వచ్చిందని చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని అన్నారు. అనంతరం వికలాంగుల కాలనీ, కార్మిక నగర్, సంతోష్ నగర్ లో వెలసిన అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# మల్లాపూర్ డివిజన్ భవానీనగర్ కాలనీలో పర్యటించిన నెమలి అనిల్ కుమార్



**కాప్రా, జనవరి 28 (నినాదం) :** నాచారం సర్కిల్ మల్లాపూర్ డివిజన్ పరిధిలోని భవానీ నగర్ కాలనీలో నిర్వహించిన బస్తీ బాట కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొని స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. గ్రేటర్ హైదరాబాద్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్ మాట్లాడుతూ ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ సందర్భంగా కాలనీవాసులతో కలిసి విద్యుత్ పోల్స్ సమస్యలు, అండర్?గ్రౌండ్ డ్రైనేజ్ సమస్యలపై చర్చించడంతో పాటు నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులను పరిశీలించారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబం ధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి తక్షణమే పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకుంటామని నెమలి అనిల్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ తాండ్ర శ్రీకాంత్ రెడ్డి, సీనియర్ నాయకులు మక్తాల బాలరాజ్ గౌడ్, జాయింట్ సెక్రటరీ ఉండం శ్రీనివాస్, అలాగే సీనియర్ నాయకులు కొయలకొండ రాజేష్, లక్ష్మీపతి, అన్వర్, అశోక్ గౌడ్, విలాయత్ ఖాన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయ నూతన కమిటీ ఎన్నిక

**ఆలయ ధర్మకర్త నీల ప్రసాద్**

**జవహర్ నగర్, జనవరి 28 (నినాదం):**శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయం గ్రేటర్ హైదరాబాద్ కీసర సర్కిల్ జవహర్ నగర్. అంబేద్కర్ నగర్ ఆలయ ధర్మకర్త నీల ప్రసాద్ గుప్త ఆధ్వర్యంలో బుధవారం శివాలయం నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్షులుగా. ఇప్పాల యాదగిరి. ప్రధాన కార్యదర్శి. పుల్లూరి అనిల్ కుమార్ గుప్తా. కోశాధికారి మెట్టు శ్రీనివాస్. గౌరవ అధ్యక్షులుగా గౌరవ సలహాదారులుగా. బాధ్యతలు చేపట్టిన. అనబత్తుల నరసింహ. మహంకాల రవి గుప్త. గార్లపాటి రమేష్ గుప్తా. తాళ్లపల్లి రమేష్ గుప్తా. మాంకాల మహేష్ గుప్తా. మహిపాల్ రెడ్డి. సురేష్ రవీందర్ రాజేష్ హరి ఎల్లయ్య రాకేష్ నూతన కమిటీ సభ్యులుగా ఎన్నికయ్యారు నూతన కమిటీ సభ్యులను ఆలయ ధర్మకర్త నీల ప్రసాద్ గుప్త సన్మానించారు ఈ సందర్భంగా నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ. రానున్న శివరాత్రి పండుగను పురస్కరించుకొని శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో నిత్య




పూజలు ఆలయ అభివృద్ధి. ఆలయానికి విచ్చేసే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు నిత్యం ఆలయం అందుబాటులో ఉంటూ ఆలయ అభివృద్ధికి సహకరిస్తామని వారు తెలిపారు.

# కిరాణా దుకాణానికి వెళ్లిన వృద్ధుడు అదృశ్యం



**జవహర్ నగర్, జనవరి 28 (నినాదం):** కిరాణా దుకాణానికనీ ఇంటి నుండి బయలుదేరిన వృద్ధుడు అదృశ్యమయ్యాడు. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఎస్ హెచ్ ఓ సైదయ్య తెలిపిన వివరాల ప్రకారం జవహర్ నగర్ రాజీవ్ గాంధీ నగర్ లో నిశాంత్ కుమార్ కుటుంబ సభ్యులతో కలిసి నివసిస్తున్నాడు. అతని తండ్రి మహేశ్వర దాస్( 74) ఈనెల 26న దుకాణానికని బయటికి వెళ్లి ఇంతవరకు తిరిగి రాలేదు. దీంతో అతని ఆచూకీ కోసం చుట్టుపక్కల వెతికిన బంధువుల వద్ద వెతికిన సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబ సభ్యులు జవహర్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# ఆవునూరి కొమురయ్య కుటుంబానికి ఆర్థిక సాయం

**దస్తగిరిపల్లిలో మృతుని కుటుంబాన్ని**

**పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

**అండగా ఉంటానని భరోసా**

**నల్లబెల్లి,జనవరి 28 (నినాదం):** వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం దస్తగిరిపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఆవునూరి కొమురయ్య కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి బుధవారం పరామర్శించారు. మృతుని కుటుంబ సభ్యులను ఓదార్చి, ఈ కష్ట సమయంలో తాము అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వ్యక్తిగతంగా రూ.5,000 ఆర్థిక సహాయం అందజేశారు. బీఆర్?ఎస్ యువ నాయకుడు హరీష్?ను ఓదార్చి, కుటుంబానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పులి రమేష్ రూ.3,000, గ్రామ పార్టీ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయం అందజేశారు. ఎం.డి. అంకూస్ రూ.1,000 ఆర్థిక సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు,ఈ పరామర్శ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షుడు ఊడుగుల ప్రవీణ్ గౌడ్, గ్రామ పార్టీ అధ్యక్షుడు



బాషబోయిన రాజు, మాజీ సర్పంచ్ పెండ్యాల శ్రీలత సుధాకర్, వార్డు సభ్యుడు పెండ్యాల కార్తీక్?తో పాటు గ్రామ నాయకులు బాషబోయిన రవి, పెండ్యాల రాజు, అల్లే రజినీకాంత్, గంగరబోయిన శ్రీధర్, అల్లే సాంబయ్య, బావు కుమార్, పోతరబోయిన మహేందర్, గుంపుల శ్రీను, పుట్టపాక బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.గ్రామ ప్రజలు ఈ సమయంలో ముందుకు వచ్చి బాధిత కుటుంబానికి సహాయం చేయడం అభినందనీయమని పలువురు కొనియాడారు.

# ఘనంగా శ్రీ శ్రీశ్రీ మహమ్మాయిదేవి 126వార్షికోత్సవం

**సిద్దిపేట, జనవరి 28( నినాదం):** పట్టణంలోని పారుపల్లి వీధిలో గల శ్రీ శ్రీశ్రీ మహమ్మాయిదేవి 126వార్షికోత్సవం సందర్భంగా బుధవారం మహా గణపతి కి విశేష అభిషేకములు లక్ష గరిక పూజ లక్ష ఉండ్రాలని వేదన పూజస్వర్ణకార సంఘం అధ్యక్షుడు ధర్మవరం బ్రహ్మం ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో వందలాది మంది మహిళలు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.



# బీఆర్ఎస్ పార్టీలో చేరిక



**సిద్దిపేట(దుబ్బాక) నినాదం:** లచ్చపేట గ్రామానికి చెందిన మొహమ్మద్ రఫీ బుధవారం ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి మొహమ్మద్ రఫీకి కండువా కప్పి పార్టీ లోనికి ఆహ్వానించారు. ప్రజల సంక్షేమం, ప్రాంత అభివృద్ధే లక్ష్యంగా బీఆర్?ఎస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులను చూసే తాను పార్టీలో చేరినట్లు మొహమ్మద్ రఫీ తెలిపారు.

# మైనంపల్లి హనుమంతరావును కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు



**సిద్దిపేట దుబ్బాక( నినాదం):** దుబ్బాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్ రావు ని మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు ని హైదరాబాదులోని వారి నివాసంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్స్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతురి సుమలత, చాట్లపల్లి బాలా గౌడ్, ఉప సర్పంచులు జీడిపల్లి రమేష్, రాచమల్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పోతారం ప్రతాప్, బాల్తే వెంకటేశం, కూతురి కుమార్, పాతూరి వెంకట్ రెడ్డి, కాకి కొండలు, బండి స్వామి గౌడ్, పయ్యావుల భూమయ్య, తిప్పనబోయిన స్వామి పాల్గొన్నారు.

# అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్సవాలలో పాల్గొన్న కొలను హనుమంత రెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గణేష్ నగర్ లోని శ్రీ శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి అమృతాలయ ఏకాదశ వార్షిక బ్రహ్మోత్స వాలకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి శ్రీ కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా స్వామి వారి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో, ఉండాలని,ప్రజల సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని, దేవుడి దీవెనలతో నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## కుషాయిగూడలో ఇందిరమ్మ కాంటీన్‌ను
# పరిశీలించిన బొంతు శ్రీదేవి యాదవ్



కాప్రా, జనవరి 28 ( నినాదం ) :కుషాయిగూడ కోర్టు సమీపంలో ఏర్పాటు చేసిన ఇందిరమ్మ కాంటీన్‌ను జీహెచ్ఎంసీ స్టాండింగ్ కమిటీ సభ్యురాలు, చర్లపల్లి డివిజన్ కార్పొరేటర్ బొంతు శ్రీదేవి యాదవ్ పరిశీలించారు. ఈ సందర్భంగా కాంటీన్?లో ఆహార నాణ్యత, శుభ్రత, వసతుల నిర్వహణను సమీక్షించారు. ప్రజలకు నాణ్యమైన, చౌక ధరలో భోజనం అందించడంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని అధికారులకు సూచనలు చేశారు. పేదలు, కూలీలు, ప్రయాణికులు ఈ సదుపాయాన్ని పూర్తిగా వినియోగించుకోవాలని కార్పొరేటర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ డైరెక్టర్ నాగిళ్ల బాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మరకత శ్రీ లక్ష్మీ గణపతి విశేష పూజలు



అల్వాల్, జనవరి 28( నినాదం):మరకత శ్రీ లక్ష్మీ గణపతి దేవస్థానం కానాజిగూడలో ప్రపంచంలోనే అరుదైన విశిష్టమైన మరకతము చే మలచబడిన మరకత శ్రీ లక్ష్మీ గణపతి స్వామి వారికి బుధవారం విశేష అభిషేకాలు నిర్వహించిన ఆలయ వ్యవస్థాపకులు కార్యనిర్వాకులు డాక్టర్ మోత్కూరు సత్యనారాయణ శాస్త్రి .ఆయన మాట్లాడుతూ వచ్చే శనివారం శని త్రయోదశి పురస్కరించుకొని శని దోషం నివారణకు ముందుగా భక్తులు గోత్రనామాలతో ఆలయంలో సంప్రదించాలని తెలియపరిచారు .200 కోట్ల తో ఆలయ అభివృద్ధికి స్థల సేకరణ జరుగుతుందని ,దానిలో నిత్య కళ్యాణ్ ఉత్సవము జరుపుటకు, అన్న ప్రసాద వితరణకు సత్రము, కోనేరు ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేస్తున్నామని, భక్తుల సహకారాలు ఎంతైనా అవసరం ఉన్నదని ఆయన పేర్కొన్నారు .బుధ, శుక్ర ,ఆదివారం దర్బార్ సేవలో అన్న ప్రసాద వితరణకు మరియు భూదానం కోసం విరాళాలు అందజేసిన భక్తుల గోత్ర నామాలు స్వామివారికి తెలియజేసి ఆశీస్సులు అందజేయడం, ఆచారంగా ఉంటుందని తెలియ పరిచారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## ఎమ్మెల్యే , మాజీ ఎమ్మెల్యే లను కలిసిన నాయకులు



దుబ్బాక, జనవరి 28 (నినాదం) :దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే రోహిత్ రావు మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు హైదరాబాదులోని వారి నివాసంలో కలిసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.ఈ కార్యక్రమంలో దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్స్ గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, మాజీ ఎంపిటిసి పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ పెరిక మధు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు కూతురి సుమలత, చాట్లపల్లి బాలా గౌడ్, ఉప సర్పంచులు జీడిపల్లి రమేష్, రాచమల్లు స్వామి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పోతారం ప్రతాప్, బాల్తే వెంకటేశం, కూతురి కుమార్, పాతూరి వెంకట్ రెడ్డి, కాకి కొండలు, బండి స్వామి గౌడ్, పయ్యావుల భూమయ్య, తిప్పనబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ పై నుండి పడిపోయి మైనర్ బాలిక మృతి



వికారాబాద్, జనవరి 28(నినాదం ): పొట్టకూటి కోసం వలసవచ్చిన కుటుంబానికి చెందిన మైనర్ బాలిక ట్రాక్టర్ అదుపు తప్పి మైనర్ బాలిక మృతి చెందిన సంఘటన జిల్లా పరిధిలోని నవాబుపేట మండలం గుబ్బడిఫత్తేపూర్ సమీపంలో బుధవారం జరిగింది. గ్రామస్తుల కథనం ప్రకారం తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం చైతన్య నగర్ కు చెందిన మాదాసు కిష్టప్ప కుటుంబం నవాబుపేట మండలం ముబారక్ పూర్ గ్రామంలో ఉంటూ కూలీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో అదే గ్రామానికి చెందిన రైతు, బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు దయాకర్ రెడ్డి కి చెందిన ట్రాక్టర్ పై గ్రామ శివారులో ఉన్న వ్యవసాయ క్షేత్రానికి వెళుతున్న కిష్టప్ప లక్ష్మి దంపతుల కూతురు మైనర్ బాలిక అనూష (15) ట్రాక్టర్ అదుపు కాలువలోకి దూసుకు పోవడంతో ట్రాక్టర్ పై ఉన్న అనూష క్రింద పడిపోయి తీవ్రంగా గాయపడి అక్కడికి అక్కడే మృతి మృతి చెందిందగా, ట్రాక్టర్ పై ఉన్న మరో మహిళ మానిక కు, గోపి అనే వ్యక్తికి తీవ్ర గాయాలైయ్యాయి. గాయపడిన వారిని చికిత్స కోసం ఆసుపత్రి కి తరలించారు. మృతురాలు అనూష మృతదేహన్ని పోలీసులు జిల్లా కేంద్రం వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. అయితే జీవనోపాధి కోసం వలస వచ్చిన నిరుపేద కూలీలు రెక్కాడితే కానీ డొక్కనిండని పరిస్థితి. ఈ నేపథ్యంలో ఇంటిల్లిపాది పనులు చేస్తూ పొట్టపోసుకుంటున్న ఈ నేపథ్యంలో వారి కుటుంబంలో అనూష మృతి తీవ్ర విషాదాన్ని నిపింది. దీంతో తల్లీ తండ్రుల రోధనలు మిన్నంటాయి. ఇదిలా ఉండగా నిత్యం పొలం పనులకు వెళ్ళే మృతురాలు అనూష బుధవారం సరదాగా ట్రాక్టర్ పై తోటి వలస కూలితో వెళ్ళిందని ఈ నేపథ్యంలో ఈ ప్రమాదం జరిగిందని అనూష తల్లీ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు లో పేర్కొన్నట్లు పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే మైనర్ బాలికతో పనులు చేయించడం నేర మవుతోందని ఈ నేపథ్యంలో వాస్తవాలు తారు మారు చేసినట్లు గ్రామస్తులు కొందరు భావిస్తున్నారు. నిరుపేదలంటే ఈవిధంగానే ఉంటుందని పోలీసులైన అన్ని కొనాల్లో దర్యాప్తు చేసి నిరుపేద కూలీ కుటుంబానికి మానవీయకోణంలో న్యాయం చేయాలని పలువురు కోరారు. ప్రభుత్వం తరపున కూడా కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.

## పోలింగ్ బూతులను సందర్శించిన
# జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు



మేడ్చల్ మల్కాజ్గిరి, జనవరి 28 (నినాదం) : మున్సిపాలిటిలు, మున్సిపల్ కార్పొరేషన్ ల సాధా రణ ఎన్నికల 2026లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఆలియాబాదు, మూడుచింత లపల్లి, ఎల్లంపేట్ మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నందున ఎన్నికల సాధారణ పరిశీలకులుగా కొర్ర లక్ష్మి ఐఎఎస్, వ్యయ పరిశీలకులుగా సునయన చౌహాన్లు నియమితుల య్యారు.ఈ సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి తో కలిసి సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్ర లక్ష్మి ఆలియాబాదు మున్సిపాలిటిలోని పోలింగ్ బూతులను పరిశీలించి కావలసిన మౌలిక సదుపాయాలను, రేలింగ్ ఏర్పాటు చేయాలని సూచించారు. ఏర్పాటు చేయనున్న జిల్లా పరిషత్, మండల పరిషత్ పాఠశాలలను పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపాలిటీలలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. అంతకు ముందు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ కు వచ్చిన సాధారణ ఎన్నికల పరిశీలకులు కొర్రలక్ష్మిని జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి పూల మొక్క అందంచి ఆహ్వానం పలికారు.

## ఆధునిక వైద్య పరిజ్ఞానంతో
## అధునాతన వైద్య సేవలను అందరికీ అందించాలి



### బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం) : శేరిలింగంపల్లి నియోజకవర్గం ఆల్విన్ కాలనీ లో డాక్టర్ ఆర్.వి.అరుణేంద్ర, డాక్టర్ భార్గవి ల ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన “రాఘవి హాస్పిటల్” ను బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆధునిక వైద్య పరిజ్ఞానంతో కూడిన అధునాతన వైద్య సేవలను ప్రజలకు అందిస్తూ మానవసేవయే మాధవసేవగా దినదినాభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంటీ మాజీ డాక్టర్ రెడ్డి వేణు, సూరారం డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, జగద్గిరిగుట్ట శ్రీ వెంకటేశ్వర దేవస్థానం మాజీ చైర్మన్ వేణు యాదవ్, సీనియర్ నాయకులు డాక్టర్ హుస్సేన్, మక్సూద్ అలీ, సుధీర్, బ్రహ్మానంద చారి పాల్గొన్నారు.

# అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన విద్య అందించడం శ్రీ ఎస్పిఆర్ గ్లోబల్ స్కూల్ ప్రత్యేకత

### టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి.జగ్గారెడ్డి










కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం డివిజన్ చిత్తారమ్మ దేవి నగర్ లోని శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ద్వితీయ వార్షికోత్సవ వేడుకలకు టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరుకాగా సుమతి శతకం సినిమా హీరో అమర్ దీప్ ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ వేడుకలలో పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక వేడుకలు కరాటే ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ ప్రత్యేక కార్యక్రమాలను వీక్షించిన ఆహ్వానితులు ఆకుతులందరూ ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం టి జగ్గారెడ్డి మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అతి తక్కువ ఫీజులతో అత్యున్నత అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలను పాటిస్తూ మానసిక ఒత్తిడి లేని విద్యను అందించడం శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ ప్రత్యేకత అని పేర్కొన్నారు. నేటి ఆధునిక యుగంలో విద్యా ప్రమాణాలు పెరుగుతున్న తరుణంలో శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం అత్యున్నత ప్రమాణాలను పాటిస్తూ క్రమశిక్షణతో కూడిన విద్యను అందించడంతోపాటు, విద్యార్థులకు ఇష్టమైన రంగాలలో రాణించేలా క్రీడలు చిత్రలేఖనం సాంస్కృతిక పోటీలు వంటి వాటిలో తీర్చిదిద్దేలా ప్రత్యేక శిక్షణ ఇస్తూ ప్రోత్సహించడం ఈ విద్యాసంస్థ ప్రత్యేకతగా అభివర్ణించారు. ధనార్జనే ధ్యేయంగా కాకుండా సామాజిక సేవా దృక్పథాన్ని ప్రదర్శిస్తూ చిన్న మధ్య తరగతి విద్యార్థులకు సైతం కార్పొరేట్ స్థాయి విద్యను అందించడం శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ యాజమాన్యం సొంటి రెడ్డి పున్నారెడ్డి దంపతుల సామాజిక దృక్పథానికి నిదర్శనం అన్నారు. ఎంతోమంది నిరుపేద విద్యార్థుల ఉన్నత విద్యాభ్యాసం నిరాటంకంగా కొనసాగించుటకు వారికి కావలసిన చేయూతనందిస్తూ ప్రోత్సహించే సొంటి రెడ్డి పున్నారెడ్డి ఎంతోకాలంగా వారిని చేరదీసి నిరుపేద సరస్వతీపుత్రుల విద్యను నిరాటంకంగా కొనసాగించేలా అన్ని విధాల ఆదుకోవడం సొంటి రెడ్డి పున్నారెడ్డి సమాజ సేవలో ఒక భాగమని వివరించారు. ఈ సందర్భంగా శ్రీ ఎస్ పి ఆర్ గ్లోబల్ స్కూల్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలలోనే తమ విద్యా సంస్థ దినదిన అభివృద్ధిని సాధిస్తూ కార్పొరేట్ స్థాయిలో విద్యార్థుల సంఖ్య పెరగడంతో పాటు, అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యను విద్యార్థులకు అందించుటకు సహకరిస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఆత్మీయులు అభిమానులు సన్నిహితులు అన్ని పార్టీల నేతలకు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ అనతి కాలంలో పూర్తిస్థాయిలో అభివృద్ధి సాధించుటకు సహకరిస్తున్న పాఠశాల అధ్యాపక బృందం సిబ్బందికి అభినందనలు తెలిపారు. రానున్న కాలంలో తమ విద్యాసంస్థలో ప్రత్యేక ప్రణాళికలతో విద్యార్థులకు అనునిత్యం మారుతున్న కాలానుగుణంగా విద్యనంది స్తూ వారిని ఉన్నతులుగా తీర్చిదిద్దుటకు సహకరించాలని ఈ సందర్భంగా అభ్యర్థించారు. ద్వితీయ వార్షికోత్సవానికి ఆత్మీయతగా విచ్చేసిన మా ముఖ్యఅతిథి జగ్గారెడ్డి అన్నగారికి, సుమతి శతకం మూవీ హీరో అమర్ దీప్ కు, యూట్యూబర్ టేస్టీ తేజ కు మా ప్రియతమ తల్లి దండ్రులకు, శ్రేయోభిలాషులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజలకు సంపూర్ణ ఆరోగ్యం అందించడమే ప్రభుత్వ ధ్యేయం.

### ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### కొలను హనుమంత రెడ్డి



కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని చింతల్, న్యూ వివేకానందనగర్?లో ఉన్న విఘ్నాన్ సుధా టాలెంట్ స్కూల్ కరస్పాండెంట్ కె. శ్రీనివాస్ రెడ్డి, మల్లారెడ్డి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వైద్యుల సహకారంతో, లయన్స్ క్లబ్ ఆఫ్ సికింద్రాబాద్ నార్త్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత ఆరోగ్య శిబిరం ప్రారంభోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, స్థానిక ప్రజలకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి ఉచిత మందులను పంపిణీ చేశారు.అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ “ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వానికి ప్రజాప్రతినిధులకు మొదటి ప్రాధాన్యత అని వాపోయారు. ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో ఉపయోగ పడతాయి. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరింత విస్తృతంగా నిర్వహించాలి” అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా రాష్ట్ర అధ్యక్షులు కె. రామేశ్వర్ రెడ్డి, లయన్స్ క్లబ్ ప్రతినిధులు బి. ఆంజనేయులు, వినోద్ జాదవ్ , సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పార్టీ కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా కాంగ్రెస్ ప్రతినిధులు, వైద్యులు మరియు స్థానిక కాంగ్రెస్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ సిటిజన్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



అల్వాల్, జనవరి 28(నినాదం) : సీనియర్ సీజన్స్ అసోసియేషన్ వారు నిర్వహించిన ఉచిత వైద్య శిబిరమునకు మంచి స్పందన వచ్చినది ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మెడికల్ టీం డాక్టర్ సిఫారి మరియు ఓజోన్ హాస్పిటల్ వైద్య లు తెలిపారు. ఈ శిబిరంలో వైద్య సేవలు అందించి ఉచితముగా మందులకు ఇవ్వడం జరిగినది ఈ శిబిరం రెండవసారి గోపాల్ నగర యందు జరిగినది అసోసియేషన్ సభ్యులు మరియు ఆఫీసు కార్యకర్తలు శ్రీ రాజ సింహారెడ్డి, పద్మాచారి, బిక్షపతి రామచంద్రయ్య, సౌందర్రేశ్వర్ ప్రెసిడెంట్ ఆధ్వర్యంలో నిర్వహించారు. శ్రీ ఆంజనేయస్వామి టెంపుల్ ఏకలవ్య నగర్ కాలనీ చుట్టుపక్కల ఉన్న వారు ఈ వైద్య సేవలను అందుకున్నారు కాలనీ వాస్తవాలకు మరియు వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. దాదాపు 80 మంది వరకు వైద్య పరీక్షలు నిర్వహించుకున్నారు.

## సర్కిల్ పరిధిలోని డివిజన్లలో
# ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి

### సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్. వసంత



జవహర్ నగర్/ దమ్మాయిగూడ, జనవరి 28 (నినాదం): కీసర సర్కిల్ పరిధిలోని డివిజన్ల లో ఇంటి పన్ను వసూళ్లపై దృష్టి సారించాలని కీసర సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ఎన్ వసంత తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా బుధవారం కీసర సర్కిల్ పరిధిలోని దమ్మైగూడ మున్సిపల్ కార్యాలయంలో ఇంటి పన్ను వసూలు గురించి రెవెన్యూ అధికారులు, మున్సిపల్ సిబ్బందితో కమిషనర్ వసంత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ సర్కిల్ పరిధిలోని ప్రాంతాలైన దమ్మాయిగూడ జవహర్ నగర్ యాప్రాల్ తదితర సర్కిల్ పరిధిలోని ప్రాంతాలలో ఇంటి పన్ను వసూలు చేసి అభివృద్ధికి పాటుపడాలని తద్వారా సర్కిల్ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. పట్టణీకరణలో భాగంగా బృహత్ మహానగర పరిధి పెరిగినందున మహా నగరానికి కావలసిన మౌలిక సదుపాయాల కల్పన కోసం హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం ప్రజలు ఇంటి పన్నులు సకాలంలో చెల్లించి మహా నగర అభివృద్ధికి తోడ్పాటును అందించాలని సూచించారు. వేగంగా విస్తరిస్తున్న హైదరాబాద్ మహానగరం భారతదేశంలోని మొదటి వరుసలోకి చేరుకుందని అత్యధిక డివిజన్లుగా ఉన్న మహానగరంగా హైదరాబాద్ గుర్తింపు పొందిందని. హైదరాబాద్ కు ఉన్న బ్రాండ్ ఇమేజ్ ని తగ్గకుండా సిబ్బంది అధికారులు సహకరించాలని కోరారు. సర్కిల్ పరిధిలోని ప్రాంతాలలో తాగునీరు, రోడ్లు, డ్రైనేజీ, విద్యుత్ వంటి మౌలిక సదుపాయాలు వృద్ధి చేయాల్సిన అవసరం ఉన్నందున పౌరులు సకాలంలో పన్నులు చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి తోడ్పడాలని పిలుపు నిచ్చారు. దీనికి రెవెన్యూ అధికారుల తోడ్పాటు, మున్సిపల్ సిబ్బంది సహకారం అవసరమన్నారు. ముఖ్యంగా టాక్స్ కలెక్షన్లు ఇంప్రూవ్ చేయవలసిందిగా సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీలు వెంకటేష్, శ్రవణ్, గంగన్న, రెవెన్యూ అధికారులు సిబ్బంది తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కబ్జాదారుల నుండి పార్కు స్థలాన్ని కాపాడండి

### డిసి కృష్ణమోహన్ రెడ్డికి వినతి పత్రం ఇచ్చిన స్థానికులు



రాజేంద్రనగర్ జనవరి 28 నినాదం : కబ్జాదారుల నుండి పార్కు స్థలాలను కాపాడండి అని నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ కృష్ణమోహన్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన నార్సింగి స్థానికులు బుధవారం వారు మాట్లాడుతూ జిహెచ్ఎంసినార్సింగి సర్కిల్ పరిధిలోని శ్రీరాంనగర్ కాలనీలో ప్రజా అవసరాల కోసం కేటాయించిన పార్కు స్థలాలు కబ్జాదారుల కబ్జాల పాలవుతున్నాయని సుమారు 85 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న సర్వే నెంబర్లు 300 , 315 మధ్య గల లేఅవుటలో, నిబంధనల ప్రకారం కేటాయించిన పార్కు స్థలాలు అన్యాక్రాంతం కావడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.1991లో హుడా (ఎఖణాా) అప్రూవల్ (నం. 3036/పీ2/91) పొందిన లేఅవుట్?లో మొత్తం నాలుగు పార్కులను కేటాయించారు. 1993లో యజమానులు 6058 చదరపు గజాల భూమిని పబ్లిక్ పర్పస్ కోసం గ్రామ పంచాయతీకి గిఫ్ట్ డీడ్ (రి.నెం. 11194/1993) ద్వారా రిజిస్ట్రేషన్ చేశారని వారు తెలియజేశారు. నాలుగుపార్కులలో మూడు పార్కులు కబ్జాదారుల చేతుల్లో ఉన్నాయన్నారు.కమర్షియల్ కాంప్లెక్స్ కోసమే కేటాయించిన 8174 చదరపు గజాల స్థలం కూడా అక్రమంగా గుర్తైందని వారు తెలియజేశారు. అధికారుల అలసత్వం రాజకీయ నాయకుల అండదండలతోనే ఈ ఆక్రమణలు జరుగుతున్నాయని వారు అన్నారు. డిసి కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని ఆయన తెలియజేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో దేవేందర్, జితేందర్, ఖదీర్, సునీల్, అప్రోజు, సుశీల్,సుందర్, పాల్గొన్నారు.

# ప్రశంసా పత్రం అందుకున్న యాదమ్మ



రాజేంద్రనగర్ జనవరి 28 నినాదం : ప్రశంసా పత్రం అందుకున్న ఎం పి హెచ్ ఎ యాదమకు మణికొండ బి ఆర్ ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు. బుధవారం వారు ఆమెను కలిసి శుభాకాంక్షలు తెలియజేస్తూ 2025, 26సంవత్సరమునకు ప్రతిభావంతమైన సేవలను, విశిష్ట కృషిని గుర్తిస్తూ మల్టీపర్పస్ హెల్త్ ఫీమేల్ అసిస్టెంట్ యాదమ్మకు గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భముగా ప్రశంసా పత్రము, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకోవడం సంతోషంగా ఉందని వారు తెలియజేశారు. మణికొండ ప్రాంత నివాసి అయిన యాదమ్మను భారత రాష్ట్ర సమితి పార్టీ నాయకులు కలసి కట్టుగా శుభాకాంక్షలు తెలియ పరుస్తూ, ప్రజాసేవలో చేస్తూన్న కృషిని మున్ముందు ఇటువంటి ప్రశంశలు ఇంకా పొందాలని కోరుకుంటూ, చిరు సత్కారం చేయడం జరిగినది, కార్యక్రమంలో పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారం ధూళిపాళ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుంభగల్ల ధనరాజ్, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణ్ రావు, సోషియల్ మీడియా అధ్యక్షుడు షేక్ ఆరిఫ్ మొహమ్మద్, కార్యదర్శి సుమనళిని, ఎస్.సి విభాగపు అధ్యక్షుడు యాలల కిరణ్, నాయకులు సముద్రాల రమేశ్, తిరుపతి, శేఖర్ తది తరులు పాల్గొన్నారు.

# తల్లి దండ్రులను కడతేర్చిన ప్రేమోన్మాది

### అరెస్ట్ చేసి రిమాండ్ చేసిన పోలీసులు



వికారాబాద్, జనవరి 28(నినాదం): ప్రేమోన్మాది కన్న తల్లి దండ్రులను కడతేర్చిన ఘటన జిల్లా ప్రజలను కంట తడి పెట్టించింది. అపురూపంగా పెంచి పోసించిన తల్లీ తండ్రిని కాపాడాల్సిన కూతురు ప్రేమకోసం మత్తు ఇంజక్షన్లను ఉపయోగించి అనంతలోకాలకు పంపిన ఈ ఘటనకు సంబంధించిన వివరాలను ఎస్ డిపివో ఎన్ శ్రీనివాస్ రెడ్డి బుధవారం విలేకరుల కు వెల్లడించారు. తన ప్రేమకు అడ్డు పడుతున్నారని తల్లిదండ్రులను ఇంజెక్షన్లతో హతమార్చిన నర్సు నిందితురాలిని అరెస్ట్ చేసినట్లు తెలిపారు. వికారాబాద్ సబ్ డివిజన్ పోలీసులు వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ, శ్రీనివాస్ రెడ్డి కథనం ప్రకారం. వికారాబాద్ జిల్లా బంట్వారం మండలంలోని యాచారం గ్రామంలో సంచలనం సృష్టించిన దంపతుల మరణం కేసును పోలీసులు ఛేదించారు. కన్నతల్లిదండ్రులే తన ప్రేమకు అడ్డు వస్తున్నారనే కక్షతో, ఒక నర్సు తన వృత్తి నైపుణ్యాన్ని ఉపయోగించి వారికి ప్రాణాంతక ఇంజెక్షన్లు ఇచ్చి హత్య చేసినట్లు దర్యాప్తులో తేలింది. యాచారం గ్రామానికి చెందిన నక్కలి దశరథం (58), లక్ష్మి (54) దంపతులకు ఒక కుమారుడు అశోక్, కూతురు సురేఖ ఉన్నారు. జనవరి 25న ఉదయం, తన తల్లిదండ్రులు అనుమానాస్పదంగా మరణించారని కుమారుడు అశోక్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ప్రాథమికంగా తండ్రి అప్పుల బాధతో విషం తాగి చనిపోయాడని, అది చూసి తల్లి షాక్?తో మరణించిందని నమ్మించే ప్రయత్నం చేశారు. అయితే, ఘటనా స్థలంలో లభ్యమైన రక్తపు మరకలు ఉన్న సిరంజిలు పోలీసులకు అనుమానం కలిగించాయి. మృతుల చిన్న కుమార్తె సురేఖ ప్రవర్తనపై అనుమానం రావడంతో పోలీసులు ఆమెను లోతుగా విచారించగా విస్తుపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. నిందితురాలు సురేఖ బిఎస్సీ నర్సింగ్ పూర్తి చేసి సంగారెడ్డిలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తోంది. గత ఏడాది కాలంగా ఇన్?స్టాగ్రామ్ ద్వారా పరిచయమైన వేరే కులానికి చెందిన వ్యక్తిని ఆమె ప్రేమిస్తోంది. ఈ విషయం ఇంట్లో చెప్పగా తల్లిదండ్రులు కులాంతర వివాహానికి ససేమిరా అన్నారు. దీంతో వారిని అడ్డు తొలగించుకోవాలని పథకం పన్నిన సురేఖ, తను పనిచేస్తున్న ఆసుపత్రి నుండి ఎమర్జెన్సీలో వాడే మత్తు ఇంజెక్షన్లను దొంగతనంగా సేకరించింది. జనవరి 24 రాత్రి, సెలవుపై ఇంటికి వచ్చిన సురేఖ తన తల్లిదండ్రులతో కలిసి భోజనం చేసింది. మరోసారి పెళ్లి ప్రస్తావన తీసుకురాగా వారు నిరాకరించడంతో, పథకం ప్రకారం ఒళ్లు నొప్పుల మందంటూ నమ్మించి మొదట తల్లి లక్ష్మికి, ఆ తర్వాత తండ్రి దశరథానికి అధిక మోతాదులో ఇంజెక్షన్లు ఇచ్చింది. అవి నేరుగా రక్తనాళాల్లోకి ఐ వి ఇవ్వడంతో వారు అక్కడికక్కడే కుప్పకూలి మరణించారు. అనంతరం ఈ హత్యలను సహజ మరణాలుగా చిత్రీకరించేందుకు తన అన్నకు ఫోన్ చేసి, తండ్రి మాట్లాడుతూనే పడిపోయాడని, అది చూసి తల్లి షాక్?తో చనిపోయిందని కట్టుకథ అల్లింది. దీంతో అనుమానితురాలని అరెస్ట్ చేసి రికవరీ చేయడంతో సమగ్ర విచారణలో నిందితురాలు తన నేరాన్ని అంగీకరించింది. ఆమె వద్ద నుండి ఖాళీ ఇంజెక్షన్ సీసాలు, వాడిన సిరంజీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ప్రేమ వివాహం కోసం కన్నవారిని కడతేర్చిన సురేఖను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఈ కేసును ధారూర్ సి.ఐ,సి.హెచ్. రఘురాములు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ధరూర్ సీఐ రఘురాములు, గారు, బంటారం ఎస్.ఐ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో వెలుబడిన ఎన్నికల నోటిఫికేషన్

**మొదటి రోజు మొత్తం 66 డివిజన్లకు 76 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు**
**నగర పాలక సంస్థ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్**




**కరీంనగర్, జనవరి 28(నినాదం)**

కరీంనగర్ నగరపాలక సంస్థ లో మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ పర్య వేక్షణ లో పోలీస్ బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. నగరంలోని మొత్తం 66 డివిజన్లకు సంబంధించి 33 నామినేషన్ కౌంటర్లలో రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు అభ్యర్థుల నామి నేషన్ల ను స్వీకరించి.ఎన్నికల సంఘం రూపొందిం చిన ఆన్ లైన్ టి పోల్ వెబ్ సైట్ లో వివరాలను ఎప్పటికప్పుడు పొందుపరిచారు. మొదటి రోజు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో మొత్తం 76 మంది అభ్యర్థులు తమ నామినేషన్లు దాఖలు చేయగా 66 డివిజన్ల లో మొత్త 80 నామినేషన్లు రావడం జరిగింది. నామినేషన్ల ప్రక్రియను కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ స్వయంగా రిటర్నింగ్ అధికారుల కౌంటర్లను సందర్శించి తనిఖీ చేసి పరిశీలించడం జరిగింది. అంతే కాకుండా నగరపాలక సంస్థ కార్యా లయంలో గల కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా కమీషనర్ నామినేషన్ ప్రక్రియ జరుగుతున్న తీరును క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కమీష నర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ,ఎన్నికల సంఘం ఆదేశాలు, జిల్లా ఎన్నికల అధికారి సూచనల మేరకు ఎన్నికల నియమ నిబంధనలను అనుసరించి మొదటి రోజు సీసీ కెమెరాల పర్యవేక్షణ, పోలీస్ బంధోబస్తు మధ్య డివిజన్ల వారిగా పోటీ అభ్యర్థుల నామినేషన్లు స్వీకరించడం జరిగిందని తెలిపారు. రిటర్నింగ్ అధికారులు ధాఖలైన ప్రతి నామినేషన్ ప్రత్రాన్ని ఎన్నికల నియమావళి అనుసరించి ఉందా, లేదా అన్న కోణంలో తనిఖీ చేసి పరిశీలన చేస్తూ, ఎన్నికల సంఘం రూపొందించిన ఆన్ లైన్ టీ పోర్టర్ లో ఎప్పటికప్పుడు నామినేషన్ల వివరాలను నమోదు చేయడం జరిగిందని తెలిపారు. నామినేషన్ల దాఖలు చేసే అభ్యర్థులు నో డ్యూ సర్టిఫికేట్ ను కళాభారతి లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ద్వారా పొందా లన్నారు. ఆస్తి పన్ను, నల్లా పన్నులు, ఇతర పన్నులు మ్యాన్యువల్ గా కానీ, ఆన్ లైన్ లో కాని, డివైస్ ద్వారా చెల్లించిన రిసిప్ట్ ను కౌంటర్ లో చూపించి నో డ్యూ సర్టిఫికేట్ పొందాలన్నారు .ఎన్నికల కమిష నర్ ఆదేశాల ప్రకారం నామినేషన్ ధాఖలు చేసే అభ్యర్థి కొత్త బ్యాంక్ అకౌంట్ ఖాతాను తెరిచి..నా మినేషన్ సెట్టుతో రిటర్నింగ్ అధికారికి సమర్పించా లని తెలిపారు. నగరపాలక సంస్థ కార్పోరేషన్ లో పోటి చేస్తున్న అభ్యర్థులు 1.50 లక్షలకు మించ కుండ ఖర్చులను చూపాలని కోరారు. అంతే కాకుండా పోటి చేసే అభ్యర్థులు ప్రచార రథాలు, ఇతర వహానాల వినియోగం కోసం పోలీస్ శాఖ వారి వద్ద ఎన్ ఓ సి పొంది ఎంసీసీ, నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అనుమతి కోసం దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అంతే కాకుండా ప్రచార ర్యాలీలు, రోడ్ షోలు, పబ్లిక్ మీటింగ్ లు, స్టార్ కంపేనర్స్ తో ప్రచారం కోసం పోలీస్ శాఖ ఒన్ ఓ సి పొంది ఎంసీసీ టౌన్ ప్లానింగ్ విబాగంలో దరఖాస్తు చేస్కోని అనుమతి పొందాలని తెలిపారు.మొదటి రోజు,మొత్తం 66 డివిజన్ల కు గాను 76 మంది అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా 80 నామినేషన్లు రావడం జరిగింది.

ఆప్ పార్టీ 1, బిఎస్ పి 1, బీజేపీ 32, సిపిఐ ఎం 0, కాంగ్రెస్ 25, ఏఐఎంఐఎం 3, బిఆర్ఎస్ 13, టిడిపి 0, వైఎస్ ఆర్ సి పి 0, రికగ్నైస్డ్ అదర్ స్టేట్& రిజిస్టర్డ్ పొలిటికల్ పార్టీస్ టీజీఎస్ఈసి 1, ఇండి పెండెంట్ 4, మొత్తం 80 నామినేషన్ సెట్లు.వచ్చి నవి అన్నారు.



## ఎన్నికల కేంద్రాలను తనిఖీ చేసిన సిపి గౌష్ ఆలం

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**

హుజురాబాద్ జమ్మికుంట మున్సిపాలిటీల్లో త్వరలో జరగనున్న రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం బుధవారం క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్‌లు కౌంటింగ్ కేంద్రాలను ఆయన వ్యక్తిగతంగా పరిశీలించారు. హుజురా బాద్, జమ్మికుంట పురపాలక సంఘ కార్యాల యాల్లో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాలను సందర్శించి, అక్కడ కల్పించిన భద్రతా ఏర్పాట్లను సమీక్షించారు. స్ట్రాంగ్ రూమ్ లు కౌంటింగ్ కేంద్రాలు హుజురాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల, జమ్మికుంట డిగ్రీ పీజీ కళాశాలల్లో ఏర్పాటు చేయబోయే కౌంటింగ్ కేంద్రాలను, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం కేటాయించిన స్ట్రాంగ్ రూమ్‌లను సిపి గారు క్షుణ్ణంగా తనిఖీ చేశారు.

**భద్రతా సూచనలు**

ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవా లని ఆదేశించారు. కేంద్రాల వద్ద నిరంతరం నిఘా ఉంచాలని, బందోబస్తు విషయంలో ఎటువంటి అలసత్వం వహించకూడదని సూచించారు. ఈ పర్యటనలో సిపితో పాటు ఏసీపీ మాధవి, జమ్మికుంట ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, హుజురాబాద్ ఇన్‌స్పెక్టర్ కరుణాకర్, ఇతర పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల వేళ కాంగ్రెస్ పార్టీలో పలువురి చేరిక

**పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ప్రణవ్**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**

మున్సిపల్ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీలోకి వలసల జోరు కొనసాగుతుంది.తాజాగా హుజురాబాద్ పట్టణానికి చెందిన మిడిగిరి వినీత,గన్నా రపు శ్రీకాంత్,గన్నారపు లక్ష్మీనారాయణ,బి ఆర్ఎస్ పార్టీకి చెందిన వడ్లకొండ కిరణ్,పోలు రాజయ్య,మోహన్,కృష్ణ ప్రసాద్,రవీందర్,అరుణ,గోపికృష్ణ కాంగ్రెస్ పార్టీ తీరం పుచ్చుకున్నారు.ఈ మేరకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.మున్సిపల్ ఎన్నికల్లో రెండు మున్సిపల్ లో కాంగ్రెస్ జెండా ఎగరవేస్తా మని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్ర మంలో హుజూరాబాద్ పట్టణ అధ్యక్షుడు మేకల తిరుపతి,వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ గూడూరి రాజేశ్వరి–స్వామిరెడ్డి,మండల అధ్యక్షుడు కిరణ్,సీని యర్ నాయకులు కాజీపేట శ్రీనివాస్,నేరేళ్ల మహేందర్,కొండ గణేష్, వెంకటస్వామి,ఉప్పు శ్రీను,నర్సింహం,జమ దగ్ని,మార్త రవీందర్,కుమార్,వేణు,మండ సాయి తదితరులు పాల్గొన్నారు.



# నామినేషన్లలో ఉత్సాహం

**17 నామినేషన్లు దాఖలు**

**మెట్‌పల్లి జనవరి 28( నినాదం):-**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణ ప్రక్రియలో భాగంగా ఈరోజు మొత్తం 17 నామినేషన్లు దాఖలయ్యాయి. వీటిలో 15 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. పార్టీల వారీగా చూస్తే బీజేపీ నుంచి 5 నామినేషన్లు (4 మంది అభ్యర్థులు), కాంగ్రెస్ నుంచి 5 నామినే షన్లు, బీఆర్ఎస్ నుంచి 5 నామినేషన్లు (4 మంది అభ్యర్థులు) దాఖలయ్యాయి. అదేవిధంగా 2 స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు సమర్పించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ ప్రశాంతంగా సాగిందని ఎన్నికల అధికారులు తెలిపారు.



# బిఆర్ఎస్‌కు బిగ్ షాక్..

**పార్టీ వీడిన టిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు..**
**20 ఏళ్ల ఉద్యమ నేతకు పార్టీలో దక్కని గౌరవం**
**కాషాయ కండువా కప్పకున్న టంగుటూరి రాజకుమార్**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**



మున్సిపల్ ఎన్నికలవేళ టిఆర్ఎస్ పార్టీకి పెద్ద షాక్ తగిలింది. 20 ఏళ్ల ఉద్యమ చరిత్ర కలిగిన టిఆర్ఎస్ పార్టీ జమ్మికుంట పట్టణ అధ్యక్షుడు టంగుటూరి రాజకుమార్ పార్టీని వీడి కాషాయ కండువా కప్పుకున్నారు. టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి కరుడు కట్టిన తెలంగాణ వాదిగా పార్టీలో విశిష్ట సేవలు అందిస్తూ నికార్సైన టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తగా తన ప్రస్థానాన్ని ప్రారంభించి పార్టీ పట్టణ అధ్యక్షు డిగా జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా సేవలందించిన రాజకుమార్ బుధవారం పార్టీకి రాజీనామా చేసి బిజెపి తీర్థం పుచ్చుకున్నారు.

**పార్టీలో దక్కని గౌరవం**

టిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం నుండి పార్టీ కోసం కష్టపడి పనిచేసిన రాజకుమార్ కు పార్టీలో సరైన గౌరవం దక్కలేదని తాను పోటీ చేయాలనుకున్న వార్డు నుండి టికెట్ ఆశిస్తే ఎమ్మెల్యే నిరాకరించినట్లు స్థానికంగా జోరుగా చర్చ జరు గుతుంది.? ఎమ్మెల్యే తీరుపై మనస్థాపంతో పార్టీకి రాజీనామా చేసి బిజెపిలోకి రాజకుమార్ వెళ్లారు. రాజకుమార్ పార్టీ వీడడం పై పార్టీ తోపాటు పట్టణంలో తీవ్ర చర్చ జరుగుతుంది. పార్టీ కోసం పనిచేసిన నికార్సైన కార్యకర్తకే గుర్తింపు లేనప్పుడు పార్టీ మారి టిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన నాయకులకు భవిష్యత్తు ఎలా ఉంటుంది అనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది.

# సీఎం కప్ క్రీడా పోటీలు వాయిదా

**ఎంపీడీవో పద్మావతి**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**



జమ్మికుంట మండల కేంద్రంలో ఈనెల 28 నుండి 31 వరకు జరగవలసిన మున్సిపల్, మండల స్థాయి క్రీడా పోటీలు వాయిదా పడినట్లు ఎంపీడీవో పద్మావతి తెలిపారు. క్రీడా పోటీలు ఫిబ్రవరి 2 ,3 తేదీలలో జరిగే మండల స్థాయికి క్లస్టర్ పోటీలలో గెలుపొంది సెలెక్ట్ అయిన విద్యార్థులు హాజరుకావాలని పేర్కొన్నారు. క్రీడా పోటీలలో పాల్గొనే విద్యార్థులు కోరపల్లి జడ్పీహెచ్ఎస్ ఉన్నత పాఠశాల మైదానంలో రిజిస్ట్రేషన్ చేయించుకొని ప్లేయర్ జిరాక్స్ కాపీ తో పాటు ఆధార్ జిరాక్స్ కాపీలను హాజరు పరచవల సిందిగా మండల విద్యాధికారి హేమలత కోరారు.

# నిబంధనల ప్రకారం నామినేషన్ ప్రక్రియ





**జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**
**నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**

ఎన్నికల సంఘం నిబంధనలు పాటిస్తూ నామినేషన్ల ప్రక్రియను పకడ్బం దీగా చేపట్టాలని, ఎన్నికల విధుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. మున్సిపల్ ఎన్నికల నిర్వహణలో భాగంగా హుజురాబాద్, జమ్మికుంట మున్సిపల్ కార్యాలయాల్లో ఏర్పాటుచేసిన నామినేషన్ల స్వీకరణ కేంద్రాలను కలెక్టర్ బుధవారం సందర్శించారు. నామినేషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్, నామినేషన్ ఫారాలు, రిజిస్టర్లను పరిశీలించారు. ఆయా వార్డు స్థానాలకు దాఖలైన నామినేషన్ల వివరాలు అడిగి తెలుసు కున్నారు. నామినేషన్ల స్వీకరణ, స్క్రూటినీ, అప్పీళ్ల పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన తదితర ప్రక్రియలు పకడ్బం దీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. దాఖలైన నామినేషన్ల వివరాలను జాగ్రత్తగా పరిశీలించుకుని, వెంటవెంటనే రోజు వారీగా టీ.పోల్ యాప్ లో అప్లోడ్ చేయాలని అన్నారు. అభ్యర్థులు అన్ని వివరా లతో నామినేషన్ పత్రాలను దాఖలు చేసేలా హెల్ప్ డెస్క్ ద్వారా అవగా హన కల్పించాలని, వారి సందేహాలు నివృత్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళికి కట్టుబడి, మున్సిపల్ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా ప్రశాంత వాతావరణంలో పారదర్శకంగా ఎన్నికలు జరిగేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. క్షేత్ర స్థాయిలో ఎన్నికల సిబ్బంది పనితీరును పర్యవేక్షించాలని అధికారు లను కలెక్టర్ ఆదేశించారు. ఈ నెల 30వ తేదీ వరకు ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయవచ్చని సూచించారు. నామినేషన్ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలన జరిపేలా అవసరమైన సిబ్బందిని నియమించామని అన్నారు. ఎన్నికల సంఘం నియమ, నిబంధనలను పక్కాగా పాటిస్తూ పారదర్శకంగా ఎన్నికలు నిర్వహిస్తామని తెలిపారు. కలెక్టర్ వెంట జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ ఎండి. ఆయాజ్, హుజురాబాద్ మున్సిపల్ కమిష నర్ సయ్యద్ ముసబ్ అహ్మద్ ఉన్నారు.

## కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ దే విజయం

**కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు**



**కరీంనగర్, జనవరి 28(నినాదం)**

కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తిరుగు లేని విజయం సాధిస్తుందని మేయర్ పీఠం దక్కించుకొని చరిత్ర సృష్టిస్తుందని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు.బుధవారం కరీంనగర్ నగరపా లక సంస్థ కార్యాలయంలో కాంగ్రెస్ నుంచి దుగ్గు హారిక మహేందర్ 35వ డివిజన్ చాడగొండ కవిత బుచ్చిరెడ్డి 44 డివిజన్ నుంచి నామినేషన్ దాఖలు చేశారు.ఈ నామినే షన్ కార్యక్రమంలో రాజేందర్రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేందర్ రావు మాట్లాడుతూ కార్పొరే షన్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులు అత్యధిక స్థానాల్లో విజయం సాధిస్తా రని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కరీంనగర్ అభివృద్ధి సాధ్యమవు తుందని ప్రజలంతా నమ్ముతున్నారని పేర్కొన్నారు. ప్రజలంతా కాంగ్రెస్ పార్టీని గెలి పించేందుకు సిద్ధంగా ఉన్నారని పెద్ద మెజార్టీతో అభ్యర్థులను గెలిపిస్తారని తెలిపారు. నగరపాలక సంస్థపై కాంగ్రెస్ జెండా ఎగరవే యడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చిందం శ్రీనివాస్ అనంతుల రమేష్ వజీరు తోపాటు ఆయా డివిజన్లో ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## గద్దెకు చేరిన సారలమ్మ మొక్కులు చెల్లించుకుంటున్న భక్తులు

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**



జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవాపురం, వావిలాల, తనుగుల గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర ప్రారంభమయ్యింది. జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని కేశవపురం, తనుగుల వావిలాల గ్రామాలలో సమ్మక్క సారలమ్మ జాతర మహోత్సవంలో భాగంగా బుధవారం సారల మ్మను గద్దెకు తీసుకొని రావడం జరిగింది. వనంలో ఉన్న సారలమ్మను కోయ పూజారులు అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచార సాంప్రదాయాలను పాటిస్తూ డబ్బు చెప్పులు మేళ తాళాల మధ్య పూజలు నిర్వహిస్తూ సార్లమ్మను గద్దమీద ప్రతిష్ఠింపజేశారు. సార్లమ్మ దగ్గర రాగానే భక్తుల తాకిడి మొదలుకాక మొక్కలు చెల్లించుకునేందుకు భారీగా బారులు తీరారు. కోయ పూజారులు సారలమ్మను గద్దెకు తీసుకొస్తున్న తరుణంలో వందలాది మంది భక్తుల సమ్మక్క సారలమ్మ నామస్మరణ లతో ఆ ప్రాంగణమంతా మారుమోగిపోయింది. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జాతర కమిటీ నిర్వాహకులు సర్వం సిద్ధం చేయడంతో పాటు పంచాయితీ సిబ్బందితో పాటు మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండి సేవలు అందిస్తున్నారు.



## మున్సిపాలిటీ ఎన్నికలపై బీఆర్ఎస్ కీలక సమావేశం

**ధర్మపురి జనవరి 28 (నినాదం)**

ధర్మపురి మున్సిపాలిటీ ఎన్నికల నేపథ్యంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మరియు ధర్మపురి మున్సిపాలిటీ ఇంచార్జ్ రఘువీర్ సింగ్ అధ్యక్షతన బుధవారం కీలక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపేందుకు కార్యకర్తలకు ప్రేరణాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. ఎన్నికల్లో బలమైన స్థానిక నాయకత్వం ఏర్పరచాలని తద్వారా విజయం సాధిం చాలన్న సూచనలు చేశారు. ఎన్నికల్లో పార్టీ తరపున పోటీ చేసే సభ్యుల పేర్లను ఖరారు చేసారు. వారిలో కొందరు ఈరోజు నామినేషన్లు దాఖలు చేసినట్లు తెలిపారు. సమావేశంలో ప్రతి వార్డుకు ఇంచార్జ్‌లను నియమించి, నియోజక వర్గం నుండి ప్రధాన నాయకులకు ప్రత్యేక బాధ్యతలు అప్పగించారు. స్థానిక నాయకత్వం బలంగా ఏర్పడి, ఎన్నికల్లో విజయం సాధించే విధంగా నేతలు కృషి చేయాలని సూచించారు.ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ తరపునపోటీ చేస్తున్న పార్టీ అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ డీసీఎం ఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తమ్మ , అయ్యోరి రాజేష్, అక్కెనపల్లి రాజేందర్, మురికి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## అభ్యసన నైపుణ్యాల పెంపుదలకు ప్రతి ఉపాధ్యాయుడు ముందుకు రావాలి

**నోడల్ అధికారి చల్ల లక్ష్మారెడ్డి**

**ధర్మపురి, జనవరి 28 (నినాదం)**



విద్యార్థుల అభ్యసన సామ ర్థ్యాలను పెంపొందించడా నికి ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాల్సిన అవసరం ఉందని జిల్లా తనిఖీ బృందం నోడల్ అధికారి చల్ల లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం ధర్మపురి మండలంలోని రాయపట్నం ప్రాథమికో న్నత పాఠశాలలను పరిశీ లించారు. తనిఖీలో మౌలిక వసతులు, విద్యార్థుల నైపుణ్యాలు, రికార్డుల నిర్వహణ, మార్కుల ఆన్లైన్ నమోదు వంటి అంశాలను సమీక్షించారు. తరగతి గదిలో బోధన విధానాన్ని పరిశీలించి తగిన సూచనలు చేశారు. విద్యార్థుల పఠన ఆసక్తి పెంపొందించేందుకు గ్రంధాలయ నిర్వహణ కమిటీ పకడ్బందీగా పనిచేయాలని అధికారులు సూచించారు. అంతే కాక, తిమ్మాపూర్‌లోని ప్రాథమిక పాఠశాలల కాంప్లెక్స్ మీటింగ్ లో ఎఫ్ ఎల్ ఎన్, ఎఫ్ ఎల్ ఎస్ , మాక్ టెస్టులు జనవరి 30, 31న నిర్వచించాల్సిన అంశాలను ప్రధానోపాధ్యాయులకు వివరించారు. ఈ కార్య క్రమంలో జిల్లా తనిఖీ బృంద సభ్యులు సర్వ సతీష్, మండల విద్యాధికారి సీతాలక్ష్మీ, ప్రధానోపాధ్యాయులు మురళి, మల్లికార్జున్, రిసోర్స్ పర్సన్లు సంతోష్, నరేష్, సీఆర్పి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నియమావళి కఠినంగా అమలు చేయాలి

**నామినేషన్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలు కల్పించాలి: జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**






**మెట్‌పల్లి, జనవరి 28 (నినాదం):-**

మెట్‌పల్లి, కోరుట్ల మున్సిపాలిటీల్లో కొనసాగుతున్న నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నామినేషన్ల స్వీకరణ పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరుగుతున్నాయా లేదా అనే అంశాన్ని ఆయన స్వయంగా పరిశీలించారు.నామి నేషన్లు దాఖలు చేసేందుకు వచ్చిన అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నామినేషన్ కేంద్రంలో అవసరమైన అన్ని రకాల ఫారములు అందుబాటులో ఉంచాలని, అభ్యర్థులకు మార్గనిర్దేశం చేసేందుకు హెల్ప్‌డెస్క్‌లు ఏర్పాటు చేయాలని సూచించారు.ఎన్నికల నియమావళిని ఖచ్చితంగా అమలు చేయాలని, శాంతియుత వాతా వరణంలో నామినేషన్ల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి, కోరుట్ల ఆర్డీఓలు శ్రీనివాస్, జివాకర్ రెడ్డి, మెట్ పల్లి, కోరుట్ల మున్సిపల్ కమిషనర్ లు ,ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదింటిలో విరిసిన విద్యా కుసుమం అక్షయ

**వ్యాసరచన పోటీలో ప్రతిభ చాటిన న్యూ మిలీనియం స్కూల్ విద్యార్థి .. అభినందించిన ఏసీపి మాధవి..**

**జమ్మికుంట, జనవరి 28 (నినాదం)**

జమ్మికుంట పట్టణంలోని న్యూ మిలీనియం ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న అనుముల్ల అక్షయ అనే ఎనిమిదో తరగతి విద్యార్థి వ్యాసరచన పోటీలో డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి గెలుచుకుంది. ఈనాడు దినపత్రిక ఆధ్వర్యంలో నిర్వహించిన డివిజన్ స్థాయి వ్యాసర చన పోటీల్లో తన ప్రతిభ చాటి డివిజన్ స్థాయిలో మొదటి బహుమతి సాధించింది అక్షయ. పేద కుటుంబానికి చెందిన అక్షయ మొదటి నుండి చదువులో ముందు వరుసలో ఉండేదని ప్రతి క్లాసులోనూ మొదటి ర్యాంకు సాధించి కన్న తల్లిదండ్రుల కలలతో పాటు విద్యాబుద్ధులు నేర్పిన పాఠశాల పేరును నిలబెట్టడం లో అక్షయ ముందు వరుసలో ఉంటుందని పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుపతిరెడ్డి ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి అన్నారు. డివిజన్ స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన





అక్షయను హుజురాబాద్ ఏసిపి మాధవి అభినం దించింది. చదువుకు పేదరికం అడ్డు కాదని కష్టంతో కాకుండా ఇష్టంతో చదివితే ఉన్నత శిఖరా లకు చేరుకుంటారని ఆమె అన్నారు.

**అక్షయను అభినందించిన పాఠశాల యాజమాన్యం**

న్యూ మిలీనియం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో 8వ తరగతి చదువుతున్న అక్షయ ప్రతి క్లాసులో నూ మొదటి వరుసలో ఉంటూ మిగతా విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తుందని పాఠశాల చైర్మన్ ముసిపట్ల తిరుప తిరెడ్డి ప్రిన్సిపల్ విశ్వనాథరెడ్డి అన్నారు. తన తల్లి దండ్రులు కష్టపడి అక్షయ ను చదివిస్తుం డగా వారు కన్న కలలను ఆమె నిజం చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. చిన్నతనం నుండి ప్రతి క్లాసులో చురుకుగా చదువుకుంటూ సాటి విద్యా ర్థులకు ఆదర్శంగా నిలుస్తుందని తెలిపారు. పరీక్ష ఏదైనా విజయం ఆమె సొంతమని భవిష్యత్తులో కూడా తను ఇలాగే చదువుతూ కన్న తల్లిదండ్రు లకు చదువుకున్న పాఠశాలకు మంచి పేరు తీసుకు రావాలని వారు ఆశాభావం వ్యక్తం చేశారు.

## సమ్మక్క జాతర జరిగే ప్రాంతాలను పరిశీలించిన డిసిపి



**కమలాపూర్ జనవరి 28(నినాదం) :** మండలంలో కమలాపూర్, కన్నూర్, మర్రిపల్లిగూడెం, మాదన్నపేట గ్రామాలలో జరిగే సమ్మక్క జాతర గద్దెల ప్రాంతాలను వరంగల్ సెంట్రల్ జోన్ డి సి పి ధార కవిత బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా డి సి పి కవిత మాట్లాడుతూ బుధవారం నుండి నాలుగు రోజులు జరిగే సమ్మక్క సారలమ్మ జాతరకు తరలి వచ్చే భక్తులు, ప్రజలకు తగు సూచనలు చేశారు. ముఖ్యంగా కన్నూర్ గ్రామంలో జరుగే సమ్మక్క సారలమ్మ జాతరకు జమ్మికుంట వైపు నుండి వచ్చు గ్రామాలు అయిన మడిపల్లి, మల్యాల, సిరిసెడు, కనగర్తి, లక్మాజిపల్లి,రామన్నపల్లి,గుండేడు మీదుగా వచ్చు భక్తులు, ఇతర గ్రామాల నుండి వచ్చు భక్తులు ఎవరైనా గ్రామం వద్దగల కమాన్ నుండి ప్రవేశించి, దర్శనం అనంతరము కొత్తపల్లి గ్రామం వైపుగా బయటకి వెళ్లవలసిందిగా భక్తులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాజిపేట ఏ సి పి పింగిలి ప్రశాంత్ రెడ్డి, ఎస్సైలు మధు, దిలీప్, సిబ్బంది,ఆయా గ్రామాల జాతర కమిటీ సభ్యులు, గ్రామల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మేడారానికి ఆర్టీసీ బస్సు ప్రారంభించిన సర్పంచ్



**మహాదేవపూర్ జనవరి 28, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండల కేంద్రం నుండి మేడారం వెళ్లే ఆర్టీసీ బస్సును సర్పంచ్ హసీనా భాను మహాదేవపూర్ బస్టాండులో ప్రారంభించారు. మహాదేవపూర్ నుండి వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ కి సర్పంచ్ అభ్యర్థన పత్రం సమర్పించగా ఆర్టీసీ మేనేజర్ మహాదేవపూర్ నుండి మేడారం వెళ్లే భక్తుల సౌకర్యార్థం బస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాదేవపూర్ మండల భక్తులు ఆర్టిసి బస్సు సౌకర్యాన్ని వినియోగించుకోవాలని ఈ బస్సులకు మహాలక్ష్మి పథకం వర్తిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ తుంగల శ్రీజ, వార్డు సభ్యులు పడాల రాజమౌళి, గడ్డం స్వామి, రాములు, మొహమ్మద్, సమ్మయ్య, ఆర్టీసీ సిబ్బంది బి.ఎన్.రెడ్డి, నయూమ్, బాలు, స్వామి, రవీందర్, కాంగ్రెస్ పార్టీ నాయకుడు అక్రమ్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

## బీసీలను మోసం చేసిన కాంగ్రెస్‌కు తగిన బుద్ధి చెప్పాలి



**మిర్యాలగూడ జనవరి 28 (నినాదం):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మాత్రమే కాకుండా దేశంలో కూడా బీసీ వాదం బలపడుతుంది అని గ్రహించిన అగ్రవర్ణ పార్టీలు మోసపూరిత హామీలు వీగిపోయే చట్టాలతో బీసీలను మభ్యపెట్టి రిజర్వేషన్లు కల్పించకుండా ఉద్యోగాల్లో రాజకీయాల్లో అవకాశాలు తగ్గించి నేడు మున్సిపల్ ఎన్నికలు సైతం నిర్వహిస్తున్నారని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి నల్లగొండ జిల్లా అధ్యక్షుడు పోగుల సైదులు గౌడ్ ఆవేదన వ్యక్తం చేశారు. మోసపూరిత రాజకీయ అవసరాల కోసం బీసీలను వాడుకొని బీసీ రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు మభ్యపెట్టి నిజంగా కొట్లాడే వారిని ఉద్యమాన్ని నీరుగార్చి బీసీ వాదం బలహీన పరచడానికి చేసిన కుట్ర అని ఎద్దేవా చేశారు బహుజనులరారా ఇప్పటికైనా ఈ మోసాన్ని గ్రహించి మున్సిపాలిటీ ఎన్నికలో బీసీల ఓట్లు పార్టీలకు అతీతంగా బీసీలకే వేసి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు.

## పేదలకు ఉపాధి దూరం చేయడమే భాజపా లక్ష్యం



**నూతనకల్,జనవరి 28 (నినాదం):** మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఉపాధి హామీ చట్టం పేరు మార్పు వెనక భాజపా కుట్ర ఉందని ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య అన్నారు. ఉపాధి హామీ చట్టంలో జాతిపిత గాంధీ పేరు తొలగించి వీబీజీరామ్ జీగా మార్చడాన్ని వ్యతిరేకస్తూ బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో సునీతకు ఐఎఫ్టియు,ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ స్వాతంత్రం కోసం పోరాడిన మహనీయుడు మహాత్మా గాంధీ పేరు పెడితే ప్రస్తుతం బీజేపీ ప్రభుత్వం ఆ పేరు తొలగించడం ఉపాధి హామీ కూలీల పనిగంటలను తగ్గించడం దారుణం అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా తన నిర్ణయాన్ని వెనక్కి తీసుకొని ఉపాధి హామీ పథకం పేరును కొనసాగిస్తూ పని గంటలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈనాటి కార్యక్రమంలో మల్లయ్య, నర్సిరెడ్డి,అంజయ్య,ముండ్ల మల్లయ్య,తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల నిబంధనలు పాటించాలి

### నామినేషన్ కేంద్రాల్లో సీసీ కెమెరాలు
### ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరిగిన కఠినచర్యలు ఉంటాయి
### ఎస్పీ చరత్ చంద్ర పవర్



**నల్లగొండ ప్రతినిధి జనవరి 28( నినాదం):** నల్లగొండ జిల్లాలో జరగనున్న మున్సిపల్ కా ర్పొరేషన్ ఎన్నికలు -- 2026ను దృష్టిలో ఉంచుకొని, నల్లగొండ ము న్సిపల్ కార్యాలయంలో వద్ద ఏర్పా టు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ బుధవారం పరిశీ లించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నామినేషన్ స్వీకరణ కేంద్రంలో అమలు లో ఉన్న ఏర్పాట్లు, అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేసేందుకు అనుసరిస్తున్న విధానం, ప్రవేశ, నిష్క్రమణ మార్గాలు, క్యూలైన్లు, పోలీస్ బందొబస్త్, ట్రాఫిక్ నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అభ్యర్థులు, ప్రతినిధులు ప్రజల కు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని అధికారులకు సూచన లు ఇచ్చారు. నామినేషన్ కేంద్రాల పరిసరప్రాంతాల్లో 100 మీటర్ల పరిధిలో నిషేధాజ్ఞలు అమలులో ఉంటాయని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎన్నికల ప్రవర్తన ని యమావళిని తప్పనిసరిగా పాటిం చాల్సిందేనని, అనుమతి లేకుండా గుంపులుగా చేరడం, నినాదాలు చేయడం, జెండాలు, బ్యానర్లు ప్ర దర్శించడం, ర్యాలీలు నిర్వహిం చడం వంటి చర్యలకు అవకాశం లేదని స్పష్టం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా ముందస్తు చర్య లుగా పటిష్టమైన పోలీస్ బందొబ స్త్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

నామినేషన్ కేంద్రాల వద్ద మరియు పరిసర ప్రాంతాల్లో సీసీటీవీ కెమె రాల ద్వారా నిరంతర నిఘా, ప్రత్యే క గస్తీ బృందాల ఏర్పాటు, బాంబ్ డిస్పోజల్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ అవసరమైనప్పుడు అందుబాటు లో ఉంచాలని అధికారులను ఆదే శించారు. అనుమానాస్పద వ్యక్తులపై కఠినంగా వ్య వహరించాలని పోలీస్ సిబ్బందికి సూచించారు. నామినేషన్ ప్రక్రియ మొత్తం శాంతి యుతంగా, పారదర్శకంగా, భయ రహిత వాతావరణంలో జరిగేలా పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో అప్ర మత్తంగా ఉందని తెలిపారు. ప్రజలు, అభ్యర్థులు రాజకీయ పార్టీల ప్రతినిధు లు పోలీస్ శాఖకు సహకరించాలని, ఎన్నికల నియమాలను గౌరవించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ శివరాం రెడ్డి, ఎస్ .బి సీఐ రాము, 2 టౌన్ ఎస్ఐ సైదులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## రెండేళ్లలో పట్టణంలో అస్తవ్యస్త పాలన

### మాజీ ఎమ్మెల్యే బొల్లం



**కోదాడ,జనవరి 28(నినాదం):** బీఆర్ఎస్ హయాంలో కోదాడ పట్టణం సర్వతో ముఖా అభివృద్ధి చెందిందని మున్సిపల్ శాఖ మంత్రిగా కేటీఆర్ మంజూరు చేసిన కోట్ల రూపాయల నిధులతో పట్టణం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దబడిందని రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో ఇక్కడ తట్టెడు మట్టి కూడా పోయలేదని మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ విమర్శించారు బుధవారం కోదాడ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.. ప్రస్తుతం వీధులలో చెత్త పేరుకుపోయి అస్తవ్యస్తంగా ఉందని పారిశుద్ధ్య లోపంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారని పేర్కొన్నారు.. పట్టణంలో సెంట్రల్ లైటింగ్ సిస్టం రోడ్ల విస్తరణ, హరితహారం తో పాటు మరిన్ని అభివృద్ధి పనులతో కళకళలాడుతుండదని నేడు ఎక్కడ గొంగళి అక్కడే అన్న చందంగా పట్టణం వెలవెల పోతుందన్నారు.. త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో టిఆర్ఎస్ను గెలిపించి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడాలన్నారు. పార్టీ పక్షాన పోటీ చేస్తున్న కౌన్సిలర్ అభ్యర్థులను అధిక మెజారిటీతో గెలిపిస్తేనే అభివృద్ధి సాధ్యమన్నారు.. కాంగ్రెస్ పాలనలో దళితులతోపాటు అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరుగుతుందన్నారు.. పోలీసుల అతి జోక్యంతో శాంతి భద్రతలు కరువయ్యాయి అన్నారు. మున్సిపల్ ఎన్నికలు పదవుల కోసం కాదని ఆత్మగౌరవం కోసం జరుగుతున్న పోరాటం అన్నారు. ఈ సమావేశంలో పట్టణ అధ్యక్షుడు నయీమ్ సీనియర్ నాయకులు సత్యబాబు మామిడి రామారావు తుమ్మలపల్లి భాస్కర్ గట్ల కోటేశ్వరరావు కందుల చంద్రశేఖ అలవాల వెంకట్ సుందర్ బాబు మేదర లలిత ముఖ్యనాయకులు పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు ప్రారంభమైన ఆన్లైన్ ప్రక్రియ

**కమలాపూర్ జనవరి 28 (నినాదం):** 2026 – 27 విద్యా సంవత్సరము కొరకు కమలాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ లో ప్రవేశాల కొరకు జనవరి 28 నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తులను స్వీకరించనున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ డా జి కవిత బుధవారం ఒక ప్రకటన లో తెలిపారు. 6 వ తరగతిలో 100 సీట్లు, 7, 8, 9, 10 తరగతిలో మిగిలి ఉన్న సీట్లను భర్తీ చేయడానికి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆంగ్ల మాధ్యమం అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ ఆదర్శ పాఠశాలలో విద్యార్థులు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మోడల్ స్కూల్లో అడ్మిషన్ కొరకు విద్యార్థులు తమ ఆధార్ కార్డు, స్టడీ సర్టిఫికేట్, కుల, ఆదాయ పత్రాలతో దగ్గరలో ఉన్న మీ సేవలో గాని ఇతర ఇంటర్నెట్ కేంద్రాల్లో గాని అప్లై చేసుకోగలరు. వీటికి సంబంధించిన పరీక్షలు 6 వ తరగతి ప్రవేశ పరీక్ష ఏప్రిల్ 19న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు, 7 నుండి 10 తరగతులకు అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుండి 4 గంటల వరకు నిర్వహించబడును. కమలాపూర్ మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోగలరని పూర్తి వివరాలకు తెలంగాణ మోడల్ స్కూల్ కమలాపూర్‌లో సంప్రదించగలరని ప్రిన్సిపాల్ తెలిపారు.

## తండాను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకుందాం





### సర్పంచ్ భూక్యా జానకిరాములు నాయక్

**డోర్నకల్/మరిపెడ జనవరి 28(నినాదం):** మహబూబాద్ జిల్లా మరిపెడ మండలం మూలమర్రి తండ గ్రామపంచాయతీలో గ్రామ సర్పంచ్ భూక్యా జానకి రాములు నాయక్ ఆధ్వరంలో నిర్వహించిన గ్రామసభలో తండా వార్డ్ మెంబర్లు,గ్రామ పెద్దలు పాల్గొని తండా అభివృద్ధి కార్యక్రమాలను సమిష్టిగా అందరు కలిసి అభివృద్ధి చేసుకోవాలన్నారు. గ్రామ సర్పంచ్ భూక్యా జానకి మాట్లాడుతూ తండా అభివృద్ధి కోసం అందరూ కలిసికట్టుగా ఆలోచించి అభివృద్ధి చేసుకోవాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరే విధంగా చూస్తానన్నారు. ప్రతి వార్డులలో వీధిలైట్లు, త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని, గ్రామాన్ని స్వేచ్ఛగా,పరిశుభ్రంగా ఉండే విధంగా తగిన చర్యలు తీసుకుంటానన్నారు. తండా పెద్దల అంగీకారాలతోనే తండాలను అభివృద్ధి చేసుకుంటామన్నారు. తండాలలో అవసరమైన చోట సైడ్ డ్రైనేజ్ కాలువలు,సిసి రోడ్లు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భూక్యా కిషన్, వార్డ్ మెంబెర్లు తేజవత్ శంకర్, సోమని,హరిసింగ్,తండా పెద్దలు నాయకులు భరత్ కుమార్,రవి నాయక్,వేంకన్నా నాయక్,మంచాయ నాయక్, భూక్యా వీరన్న, బావు సింగ్,శంకర్,కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

## ఎలాంటి పొరపాట్లకు తావివ్వద్దు

### సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ, జనవరి 28(నినాదం):** రాష్ట్రంలో రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికలలో మిర్యాలగూడ మునిసిపల్ వార్డుల నామినేషన్ కేంద్రాలను బుధవారం మిర్యాలగూడ సబ్-కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ భవన్ నామినేషన్ కేంద్రంలో చేసిన ఏర్పాట్లు, హెల్ప్‌డెస్క్‌ను పరిశీలించారు. నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు సంబంధిత రిటర్నింగ్ ఆఫీసర్లకు అవసర సూచనలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి.శ్రీనివాస్ , తహసీల్దార్ పి.శ్రీనివాస్, డిఇఇ వెంకన్న, మేనేజర్, రెవిన్యూ ఆఫీసర్ జి. జ్ఞానేశ్వరి, మాస్టర్ ట్రైనర్స్ బాలు, గుడిపాటి కోటయ్య, ఒన్, టూ టౌన్ ఇన్స్పెక్టర్లు నాగభూషణరావు, సోమనర్సయ్యల పర్యవేక్షణలో బందోబస్తు నిర్వహించారు.

## ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి



**నూతనకల్,జనవరి 28(నినాదం):** ప్రతి విద్యార్థికి పాఠశాల స్థాయిలో నాణ్యమైన విద్య అందాలన్న సంకల్పంతో ప్రాథమిక విద్య బలోపేతానికి కృషి చేస్తామని ఎంపీడీవో సునీత,ఎంఈఓ రాములు నాయక్ అన్నారు. మండల పరిషత్ ఆవరణలో బుధవారం ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం అసోసియేషన్ 2026 నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎం జిల్లా అధ్యక్షుడు వెంకన్న నాయక్ మాట్లాడుతూ భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా విద్యా ప్రమాణాలు మెరుగుకు ప్రత్యేక చర్యలతో ప్రాథమిక విద్య పై ప్రత్యేక దృష్టి సారించేలా మా సంఘం తరపున కృషి చేస్తామని తెలిపారు. ఈనాటి కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు శ్రీనివాసరావు,శ్రీనివాస్ రెడ్డి, విమల,నాగేశ్వర్ రావు,ఉపేందర్, సృజన కుమార్, రామాంజనేయులు,సోమయ్య, సోమణినాయక్,వీరన్న,రవి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు చర్యలు తీసుకున్నాం

### • కలెక్టర్ బి.చంద్రశేఖర్



**నల్లగొండ ప్రతినిధి, జనవరి 28 (నినాదం) :** మున్సిపల్ ఎన్నికలను సవ్యంగా ,శాంతియుత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్టు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్ తెలిపారు. బుధవారం అయన మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, మీడియా కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ నల్గొండ జిల్లాలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ,మిర్యాలగూడ, దేవరకొండ, నందికొండ, హాలియా, చిట్యాల, చండూరు మున్సిపాలిటీలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశం మేరకు బుధవారం ఎన్నికల నోటిఫికేషన్ ను ఆయా మున్సిపల్ కేంద్రాల్లో జారీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ నెల 28 నుండి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమైందని, 30 వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని, ఈనెల 31న నామినేషన్ల పరిశీలన , ఫిబ్రవరి 11న పోలింగ్, 13న ఓట్ల లెక్కింపు ఉంటుందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మున్సిపల్ ఎన్నికలు సవ్యంగా నిర్వహించేందుకుగాను వివిధ నోడల్ టీములను ఏర్పాటు చేయడం జరిగిందని, మున్సిపాలిటీల పరిధిలో ఉన్న మూడు లక్షల 9 వేల97 మంది ఓటర్లు ఓటు వేసేందుకు గాను 162 వార్డులలో 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, తగినంత మంది ఆట ఓ, ఏ ఆర్ ఓ లు, సిబ్బందిని నియమించామని, ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన వెంటనే ఎన్నికల ప్రవర్తన నియమాలని కఠినంగా అమలు చేస్తున్నామని, ఎఫ్ ఎస్ టి ,ఎస్ ఎస్ టి బృందాలన్ని నిన్నటి నుండి చురుకుగా పని చేస్తున్నాయని తెలిపారు. ఎన్నికల సమయంలో 50 వేలకు మించి ఎక్కువ డబ్బును, అలాగే ఆధారాలు లేని గిఫ్ట్ ఆర్టికల్స్ ను తీసుకు వెళ్లేందుకు అనుమతి ఉండదని, సరైన ఆధారాలు చూపిస్తే సరిపోతుందని వెల్లడించారు. ఓటర్లు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకున్నామని, ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్ 18004251422 కు తెలియ చేయాలని, అలాగే సోషల్ మీడియా లో వచ్చేఅసత్య వార్తలు, ఫిర్యాదులను వాట్సాప్ నంబర్ 6305951279 కు తెలియజేయాలన్నారు. జిల్లా ఎస్ పి శరత్ చంద్ర పవార్ మాట్లాడుతూ ఎన్నికలను సవ్యంగా నిర్వహించేందుకుగాను తగినంత బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, నగదు, మద్యం వంటివి పంపిణీ కాకుండా నిఘా ఉంచుతామని, ఫ్లైయింగ్ స్క్వాడ్స్, ఇతర బృందాలను అప్రమత్తం చేశామని తెలిపారు. అంతకుముందు మీడియా కేంద్రాన్ని ప్రారంభించిన జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని మీడియా కేంద్రం ద్వారా మీడియా ప్రతినిధులకు ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్, నల్గొండ ఆర్డీఓ వై. అశోక్ రెడ్డి, డి పి ఆర్ ఓ యు. వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి

### సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భూక్య నారాయణ



**కోదాడ,జనవరి 28(నినాదం):** గ్రామంలో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు భూక్య నారాయణ అన్నారు బుధవారం గ్రామసభలో ఆయన మాట్లాడారు. వార్డులలో సమస్యలు ఏమైనా ఉన్నాయని నేరుగా ప్రజలను అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలలో పూడికలు తీయించాలని, స్తంభాలకు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయాలని మరికొన్ని సమస్యలను ప్రజలు ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. ప్రతి సమస్యను పరిష్కరిస్తారని సర్పంచ్ హామీ ఇచ్చారు.

## వేరుశనగ రైతులకు శిక్షణ



**మునుగోడు, జనవరి 28 (నినాదం):** మునుగోడు మండలం. కిష్టాపురం గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో, వేరుశనగ పంట వేసిన రైతులకు శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగినది. మండల వ్యవసాయ అధికారి ఎస్ పద్మజ వేరుశనగ రైతులకు వేరుశనగ పంట లోని యాజమాన్య పద్ధతులు చీడపీడల నివారణ మరియు ఎరువుల యాజమాన్యం గురించి వివరించి అవగాహన కల్పించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో, వ్యవసాయ విస్తరణ అధికారి నిఖిల్ కుమార్, గ్రామ సర్పంచ్ మాల్గు శ్రీను. మునుగోడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమనపల్లి సైదులు, గ్రామ రైతులు భీమనపల్లి శంకరయ్య, మహేశ్వరం శంకరయ్య, జాజుల యాదయ్య, జాజుల కృష్ణయ్య, మునుకుంట్ల పరమేష్, నందిపాటి భూపాల్, లింగాల శేఖర్, నరసింహ, ఏనుగుల రమేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## బూర్గుగూడెంలో నీటి కష్టాలు



**మహాదేవపూర్ జనవరి 28, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా పలిమేల మండలం బూరుగు గూడెంలో నీటి కష్టాలు మొదలయ్యాయి. గ్రామంలో మిషన్ భగీరథ నీరు రాక గత నాలుగు రోజులుగా ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. గ్రామంలో ఒకే ఒక బోర్ ఉండగా అది కూడా ఐదు నిమిషాలు నడిస్తే మరో 10 నిమిషాలు ఆగితే తప్ప నీరు రావడంలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నీటి కష్టాలను తీర్చాలని కోరుతున్నారు.

## వీధి దీపాల ఏర్పాటు



**మహాదేవపూర్ జనవరి 28, (నినాదం):** గత మూడు సంవత్సరాలుగా వెలగని వీధి దీపాలను జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ సర్పంచ్ హసీనాబాను అక్బర్ ఖాన్ రిపేర్ చేయించి వీధి దీపాలు వెలిగేలా ఏర్పాటు చేశారు. జాతర సమయంలో మండల కేంద్రంలోని బొమ్మపూర్ క్రాస్ వద్ద వాహనదారులు ఇబ్బంది పడుతుండటం చూసి వెంటనే గ్రామ పంచాయితీ ఎలక్ట్రిషన్ ఠాకూర్ కేసర్ సింగ్ కు ఆదేశించడంతో ఆయన వీధి దీపాలను వెలిగించడం పట్ల గ్రామ ప్రజలు,వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజల పత్రిక నినాదం

## సమగ్రమైన ప్రత్యేక కథనాలకు కేరాఫ్ అడ్రస్ నినాదం దినపత్రిక: టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి



**కుత్బుల్లాపూర్, జనవరి 28 (నినాదం)**

తెలంగాణ రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు, అన్ని వర్గాల ప్రజలు మెచ్చిన పత్రిక నినాదం దినపత్రిక అని సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ తూర్పు జగ్గారెడ్డి తెలిపారు. గాజులరామారం డివిజన్లోని శ్రీ ఎస్.పి.ఆర్ గ్లోబల్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలకు టీ జగ్గారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరైన సందర్భంగా నినాదం దినపత్రిక యాజమాన్యం ప్రచురించిన 2026వ నూతన సంవత్సర క్యాలెండర్ ను టీపిసిసి రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి సొంటి రెడ్డి పున్నారెడ్డి తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్రికా రంగంలో నూతన ఒరవడికి నినాదం పత్రిక శ్రీకారం చుట్టిందని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూనే సమాజంలో జరుగుతున్న అవినీతి, అక్రమాలపై ప్రత్యేక నిఘా నేత్రాన్ని ఏర్పాటు చేసిందన్నారు. సమగ్రమైన ప్రత్యేక కథనాలు ప్రచురించడంలో నినాదం దినపత్రిక ప్రత్యేకతను చాటుకుంటూ కేరాఫ్ అడ్రస్ గా నిలుస్తుందని పేర్కొన్నారు. పత్రికలు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చి వాటి పరిష్కార దిశగా తమ పాత్రను నిష్పక్ష పాతంగా పోషించాలని తూర్పు జగ్గారెడ్డి సూచించారు. నినాదం దినపత్రిక యాజమాన్యం ప్రతినిత్యం ప్రజాకర్షక, ప్రజా ప్రయోజన కరమైన ప్రత్యేక కథనాలను ప్రచురిస్తూ పాఠకుల మన్ననలను పొందుతుండడం అభినందనీయమన్నారు. ఎంతో కాలంగా ప్రజాదరణ పొందిన పెద్ద పత్రికలతో సమానంగా పోటీ పడుతూ ప్రతి వార్తను, వార్తా కథనాలను నిష్పక్షపాతంగా, వాస్తవిక విషయాలను సమగ్రంగా సేకరించి పాఠకులకు అందిస్తుండడం తో నినాదం దినపత్రికను చదివితే కానీ వాస్తవాలు తెలుస్తాయనే ఆలోచనను యజమాన్యం వారు పాఠకుల మనసులను ఆకట్టుకున్నారని ఆయన వివరించారు. రానున్న కాలంలో నినాదం దినపత్రిక ఎల్లప్పుడూ తమ ప్రత్యేకతను చాటుకుంటూ మరింత అభివృద్ధిని సాధించాలని పెద్ద పత్రికల సరసన నిలిచి సమాజంలో మరింత గుర్తింపును పొందాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.




## ప్రజా గొంతుక నినాదం

### నినాదం క్యాలెండర్ ను ఆవిష్కరించిన, అంతారం సర్పంచ్ రామస్వామి

**చేవెళ్ల జనవరి 28 (నినాదం):**

నినాదం దినపత్రిక ప్రజా గొంతుగా, ప్రజా సమస్యలను వెలికి తీసి అధికారులకు చేరవేయడంలో ముఖ్యపాత్ర పోషిస్తుందని సర్పంచ్ జుట్టు రామస్వామి పేర్కొన్నారు. బుధవారం చేవెళ్ల మండల పరిధిలోని గ్రామం అంతారంలో నినాదం దినపత్రిక నూతన క్యాలెండర్ 2026 ను, గ్రామంలోని స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలను వెలికితీయడంలో నినాదం పత్రిక, ప్రజల గొంతుకగా వినిపిస్తుందని అన్నారు. సమ సమాజ నిర్మాణంలొ పత్రికల పాత్ర కీలకమని, ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ, సమాజ చైతన్యానికి ప్రజా సంక్షేమానికి అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి నిత్యం తాజా వార్తలు, విశ్లేషణలు అందించడంతో పాటు, అవినీతిని ఎండగట్టడం, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా ప్రజలకు వాస్తవాలను తెలుపుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో గ్రామ సీనియర్ నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు..



## చదువే సమస్తం

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్

**వికారాబాద్, జనవరి 28(నినాదం ):**

ప్రతి మనిషికి చదువే సమస్తమని వివరిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు విద్యాభోధన చేయాలని వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అన్నారు. బుధవారం దారూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న కాంప్లెక్స్ సమావేశానికి కలెక్టర్ ఆకస్మికంగా వెళ్లి సందర్శించారు. కాంప్లెక్స్ సమావేశంలో పాఠశాలల్లో విద్యా బోధనపై ఉపాధ్యాయులను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ విద్య ద్వారా మాత్రమే సామాజిక మార్పు వస్తుందన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని జవాబు దారితనంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్, ఏపీజే అబ్దుల్ కలాం లాంటి మహనీయుల స్ఫూర్తిని విద్యార్థుల్లో కల్పించి విద్య యొక్క ఆవశ్యకత తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు ఆంగ్ల భాష పైన పట్టు సాధించేందుకు సరళంగా అర్థమయ్యే విధంగా విద్యా బోధన చేయాలని కలెక్టర్ తెలిపారు. విద్యార్థులు చదవడం రాయడమే కాకుండా ఇంగ్లీష్ పదాలను అర్థం చేసుకునే విధంగా తర్ఫీదు ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పారిశుద్ధ్యంకు ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థులకు ఏలాంటి అసౌకర్యం కలిగించకుండా సౌకర్యవంతంగా ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలో మౌలిక వసతులతో పాటు ఇంకా మిగిలిపోయిన మరమ్మత్తు పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుందామని కలెక్టర్ తెలిపారు. పాఠశాలలకు వేయించే పెయింటింగ్ దీర్ఘకాలం ఉండే విధంగానాణ్యవంతంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి రేణుకా దేవి, మండల విద్యాధికారి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొన్నారు.

# మున్సిపల్స్ అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజయం సాధించాలి







## రెండు సంవత్సరాల కాలంలో 1000 కోట్లతో అభివృద్ధి పనులు

### పార్లమెంట్ పరిధిలో మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా కృషి చేయాలి

### రానున్న రోజుల్లో 21 కోట్లతో అభివృద్ధి... విజయమే లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలి

### కాంగ్రెస్ పార్టీలో చేరిన బి ఆర్ ఎస్ శ్రేణులకు కండువా కప్పిన మంత్రులు

### శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావులు

**సుల్తానాబాద్, జనవరి 28 (నినాదం):**

మున్సిపల్ ల అభివృద్ధికి కాంగ్రెస్ అభ్యర్థులు విజ యం సాధించేలా ప్రతి ఒక్క కార్యకర్త కృషి చేయా లని మున్సిపల్ ల పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పెద్దపల్లి శాసనసభ్యు లు చింతకుంట విజయ రమణారావు పేర్కొన్నా రు. బుధవారం సుల్తానాబాద్ మండల కేంద్రానికి చెందిన మాజీ జెడ్పిటిసి ఐల రమేష్ తన భారీ అనుచర గణంతో కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి మంత్రులు ఎమ్మెల్యే కండువా కప్పి ఆహ్వానించా రు. ముందుగా పట్టణంలో ద్విచక్ర వాహన, మహి ళలతో బాణాసంచా పేలుస్తూ భారీ ర్యాలీ స్థానిక యశోద నరహరి ఫంక్షన్ హాల్ వరకు నిర్వహించా రు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఎ మ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ రెం డు సంవత్స రాల కాలంలో పెద్దపల్లి లో 63 కోట్లు సుల్తానాబాద్ 15 కోట్లా రూపాయలతో మున్సిపా లిటీలలో అభివృద్ధి పరిచమని తెలిపారు పెద్దపల్లి సుల్తానాబాద్ మున్సిపాలిటీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నా రు 53 కోట్లతో ఆసుపత్రి నిర్మాణం 80 కోట్లతో కో ర్టు నూతన భవనం వంద పడకల ఆసుపత్రి ని ర్మాణం చేపట్టామని 21 నర కోట్లతో రానున్న రో జుల్లో పనులు చేపట్టేందుకు టెండర్లు పిలిచామని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పె ద్దపల్లి నియోజకవర్గంలో అభివృద్ధి లక్ష్యంగా శా సనసభ్యులు చింతకుంట విజయ రమణా రావు పనిచేస్తున్నారని రెండు సంవత్సరాల కాలంలో పెద్దపల్లికి 4 పోలీస్ స్టేషన్ లు తీసుకువచ్చిన ఘ నత ఎమ్మెల్యే దేనిని ఈ ప్రాంత అభివృద్ధిపై ఎ మ్మెల్యేకు ప్రత్యేక ప్రేమ ఉందని ముఖ్యమంత్రికి అత్యంత సన్నిధిగా ఉంటూ అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్నారని పేర్కొన్నారు. సుల్తానాబాద్ చె రువు ప్రాంతానివి ఎనిమిది కోట్ల రూపాయలతో మినీ ట్యాంక్ బండ్ గా నిర్మాంచేందుకు ఎమ్మెల్యే నిర్విరామ కృషి చేశారని పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపు కోసం కృషిచేసి ఈ ప్రాంతాన్ని మరింత అభివృద్ధి పరి చేలా సహకరించాలన్నారు. టూరిజం మంత్రి కృ ష్ణారావు ఈ బిప్రాంతాన్ని టూరిజం ప్రాంతంగా మార్చేందుకు సహకరిస్తున్నారని చారిత్రాత్మక కట్టడాలైన రామగిరి కీల తో పాటు అనేక చారిత్రాత్మక ప్రాంతాలు ఉన్నాయని వాటిని అభివృద్ధి పరిచేందుకు మంత్రి ప్రత్యేక చొరవ చూపెడు తున్నారని అన్నారు. గత పాలకులు ఈ ప్రాంతా న్ని భ్రష్టు పట్టించారని ప్రస్తుతం ఉన్న శాసనస భ్యులు విజయ రమణా రావు అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు పోతున్నారని అన్నారు. మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ మున్సిపాలి టీలలో కాంగ్రెస్ జెండా ఎగురవేసేందుకు గెలుపు గుర్రాలకు టికెట్లు కేటాయిస్తామని ఆశవాహులు నిరాశ చెందకుండా కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపిం చి రానున్న రోజుల్లో మరింత అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. రెండు సంవత్సరాల కాలం లోనే 1000 కోట్ల రూపాయలను తీసుకు వచ్చి అభివృద్ధి పరచడం సామాన్య విషయం కాదని అభివృద్ధికి మారుపేరు పెద్దపల్లి శాసన సభ్యులు విజయ రామారావు అని అన్నారు. ఆశావా హు లు ఎవరు నిరాశ చెందవద్దని పార్టీ వారికి సముచిత స్థానం కల్పిస్తుందని మండల స్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు అనేక నామినేటెడ్ పదవులు లభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. గత ప్రభుత్వం చేసిన ఎనిమిది లక్షల కోట్లకు అప్పులు కట్టేందుకు ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొత్త ఆపులను తీసుకువచ్చి వాటిని తీరుస్తూ సంక్షేమ పథకాలను అందిస్తున్నారని మరో ఐదు సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారం లోనే ఉంటుందని కార్యకర్తలు ఎవరు నిరాశ చెందకుండా మున్సిపాలిటీలలో పార్టీ అభ్యర్థులు విజయకేతనం ఎగిరేసేలా సహకరించాలని సూ చించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంతటి అన్నయ్య గౌడ్, మార్కె ట్ కమిటీ చైర్మన్ లు మినుపాల ప్రకాష్ రావు, ఈర్ల స్వరూప, సారయ్య గౌడ్, సాయిరి మహేం దర్,ఓదెల మల్లికార్జున స్వామి దేవాలయ చైర్మన్ చీకట్ల ముండయ్య, శ్రీగిరి శ్రీనివాస్, వేగోళం అబ్బ య్య గౌడ్, బిరుదు సమత కృష్ణ, ఊట్ల వరప్రసాద్, ముత్యాల రవీందర్, కందుకూరి ప్రకాష్ రావు, పె గడ పరుశురాములు, గరిగే శ్రీనివాస్, తొర్రి కొండ ప్రభాకర్, గాదాసు రవీందర్, కరుణాకర్, చింతల సునీత రాజు, లతోపాటు పెద్ద సంఖ్యలో మ హిళలు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పలువురు పాల్గొన్నారు.



## బోర్డర్-3ని అనౌన్స్ చేసిన టీ సీరిస్


సన్నీ డియోల్ ప్రధాన పాత్రలో నటించిన 'బోర్డర్ 2' బాక్సాఫీస్ వద్ద రికార్డు వసూళ్లతో దూసుకుపోతున్న విషయం తెలిసిందే. రిపబ్లిక్ డే కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ చిత్రం కేవలం ఐదు రోజుల్లోనే రూ.200 కోట్ల మార్కును అందుకుంది. అయితే ఈ సినిమా సాధించిన భారీ విజయాన్ని పురస్కరించుకుని తాజాగా చిత్ర నిర్మాతలు 'బోర్డర్ 3' గురించి అధికారిక ప్రకటన చేశారు. టీ సిరీస్ అధినేత భూషణ్ కుమార్ మరియు జేపీ ఫిల్మ్స్ నుంచి నిధి దత్తా కలిసి ఈ ఐకానిక్ ఫ్రాంచైజీని మరింత ముందుకు తీసుకెళ్లేందుకు చేతులు కలిపారు. ప్రస్తుతం థియేటర్లలో సన్నీడియోల్, వరుణ్ ధావన్, దిల్జిత్ దోసాంజ్ వంటి స్టార్లతో అలరిస్తున్న 'బోర్డర్ 2' ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే రూ.200 కోట్లకు పైగా గ్రాస్ వసూళ్లను సాధించి బ్లాక్ బస్టర్ దిశగా దూసుకుపోతోంది. ఈ ఓపెనింగ్ వీకెండ్ సక్సెస్ ఇచ్చిన ధీమాతోనే 'బోర్డర్ 3' ప్రాజెక్టును పట్టాలెక్కించడానికి నిర్మాతలు సిద్ధమయ్యారు. ఈ మూడవ భాగంలో కూడా సన్నీ డియోల్ ప్రధాన ఆకర్షణగా నిలవనున్నారని సమాచారం ఉండగా.. మిగిలిన నటీనటులు మరియు సాంకేతిక నిపుణుల వివరాలను త్వరలోనే వెల్లడిస్తామని మేకర్స్ తెలిపారు. దాదాపు ముప్పై ఏళ్ల తర్వాత మళ్లీ అదే దేశభక్తిని వెండితెరపై ఆవిష్కరించి, ప్రేక్షకుల నుంచి అద్భుతమైన ఆదరణ పొందుతున్నామని, అందుకే ఈ స్ఫూర్తిదాయక ప్రయాణాన్ని 'బోర్డర్ 3'తో కొనసాగిస్తున్నామని నిర్మాతలు సగర్వంగా ప్రకటించారు.

NINADAM CINEMA



## సుహాస్ మరో కామెడీ మూవీ హే భగవాన్

'కలర్ ఫోటో', 'రైటర్ పద్మభూషణ' వంటి సినిమాలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న సుహాస్, ఇప్పుడు 'హే భగవాన'తో మరోసారి నవ్వించడానికి సిద్ధమయ్యారు. గోపి అచంట దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి 'రైటర్ పద్మభూషణ' ఫేమ్ షణ్ముఖ ప్రశాంత్ కథను అందించగా, వివేక్ సాగర్ సంగీతాన్ని సమకూర్చారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, అన్నపూర్ణమ్మ వంటి ప్రముఖ తారాగణం కీలక పాత్రల్లో నటిస్తున్న ఈ సినిమా షూటింగ్ ఇప్పటికే పూర్తయ్యింది. ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుగుతుండగా, త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై బి. నరేంద్ర రెడ్డి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తండ్రీకొడుకుల మధ్య ఉండే ఎమోషన్‌తో పాటు ఆద్యంతం వినోదాన్ని పంచే ఈ చిత్రాన్ని ఫిబ్రవరి 20న విడుదల చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. ఈ సందర్భంగా మూవీ నుంచి టీజర్‌ను విడుదల చేసింది.



## అక్కకు తమ్ముడు రామ్‌చరణ్ గిఫ్ట్

మెగాస్టార్ చిరంజీవి కెరీర్‌లో మరో మైలురాయిగా నిలిచిన చిత్రం 'మన శంకర వరప్రసాద్ గారు'. సంక్రాంతి కానుకగా విడుదలైన ఈ సినిమా రీజినల్ ఇండస్ట్రీలో హిట్‌గా నిలిచి, బాక్సాఫీస్ వద్ద వసూళ్ల ప్రభంజనం సృష్టించింది. చాలా కాలం తర్వాత చిరంజీవిని ఫుల్ ఫామ్‌లో చూసిన అభిమానులు ఈ సినిమాను పండగలా సెలబ్రేట్ చేశారు. అనిల్ రావిపూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌ను సుస్మిత కొణిదెల, సాహు గారపాటి నిర్మించగా, ప్రతి వర్గం ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే ఈ చిత్రాన్ని అంత అద్భుతంగా నిర్మించినందుకు రామ్ చరణ్.. తన సోదరి సుస్మితకి క్యూట్ గిఫ్ట్ ఇచ్చారు. సుస్మిత కొణిదెల రీసెంట్‌గా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. నాన్నకి చాలా మంచి గిఫ్ట్ ఇచ్చావు.సినిమా చాలా అద్భుతంగా వచ్చింది.ఇప్పుడు నీకు దిష్టి తగులుతుంది కాబట్టి ఇది వేసుకో అని రామ్ చరణ్ తన అక్కకి ఈవిల్ ఐ బ్రేస్‌లెట్‌ని గిఫ్ట్‌గా ఇచ్చాడని రామ్ చరణ్ సోదరి సుస్మిత తెలియజేశారు.



## నన్ను నేను ప్రశ్నించుకున్నా.

### భూమి పెడ్నేకర్

''ది రాయల్స్' సిరీస్‌ను ప్రేక్షకులు చూడటం సంతోషంగా ఉన్నప్పటికీ.. దాని గురించి వచ్చిన విమర్శలు నన్ను కదిలించాయి'' అని అంటోంది బాలీవుడ్ కథానాయిక భూమి పెడ్నేకర్. వైవిధ్యమైన పాత్రలతో వెండితెరపై మెరుస్తూనే.. థ్రిల్ పంచే సిరీస్‌లతో ఓటీటీ వేదికగా కూడా సత్తా చాటుతోంది. భూమి ప్రధాన పాత్రలో నటించిన సిరీస్ 'దల్దాల్'. ఈ క్రైమ్ థ్రిల్లర్‌లో డీసీపీ రీటా పాత్రలో నిందితుల్ని పరుగులు పెట్టించడానికి సన్నద్ధమవుతోంది. ఈ సిరీస్ ఈ నెల 30న రానుంది. ఈ నేపథ్యంలోనే రాబోయే సిరీస్, తనపై వచ్చిన విమర్శల గురించి కొన్ని ఆసక్తికర విషయాలను పంచుకొంది భూమి. ''దల్దాల్' అనేది ఒక క్రైమ్ థ్రిల్లర్. ఇందులో నేను యాంటీ హీరోగా కనిపిస్తా. అధిక ప్రాధాన్యత ఉన్న ఈ పాత్రలో నటించేందుకు చాలా థ్రిల్‌గా ఫీల్ అయ్యాను. ఇలా మహిళలే కేంద్రంగా చేసుకొని మరిన్ని కథలు రావాలని కోరుకుంటున్నా. నేను ఎంచుకునే ప్రతి పాత్రలోనూ నా ప్రాణం పెట్టి పని చేస్తా. ఇందులో నటించడం ఎంత సంతోషంగా ఉందో అన్ని సవాళ్లను కూడా ఎదుర్కొన్నాను. గతేడాది నేను నటించిన 'ది రాయల్స్' సిరీస్‌పై ఎన్నో విమర్శలు వచ్చాయి. అవన్నీ నన్ను చాలా నిరుత్సాహపరిచాయి. మానసికంగా అలసిపోయాను. ఆ ఎదురుదెబ్బతో.. ఒక నటిగా, వ్యక్తిగా నేను ఎవరో అనే దానిపై అవగాహనను పూర్తిగా కోల్పోయా. అందుకే నేను వెనక్కి తగ్గాల్సి వచ్చింది. ఆ విమర్శలు.. నన్ను సినిమా సెట్ నుంచి దాదాపు తొమ్మిది నెలల పాటు దూరంగా ఉండేలా చేశాయి. అయినా నేను ఏం చేయగలనో నాకు తెలుసు. 'ది రాయల్స్'పై వచ్చిన ట్రోలింగ్స్ వల్ల అయోమయంలో పడ్డాను. దాంతో నా పాత సినిమాలను తిరిగి చూశా. నేను నిజంగా నటించగలనా? నాలో ఆ ప్రతిభ ఉందా? అని నన్ను నేను ప్రశ్నించుకున్నా. అంతగా ఆ విమర్శలు నన్ను కదిలించాయి'' అన్నారు.





## అల్లు అర్జున్, లోకేశ్ మూవీకి సోషల్ మీడియాలో ట్రెండ్

అల్లు అర్జున్ కథానాయకుడిగా లోకేశ్ కనగరాజ్ దర్శకత్వంలో ఓ సినిమా రానున్న విషయం తెలిసిందే. ఎఎ23గా ఇది ప్రచారంలో ఉంది. ఇంకా షూటింగ్ కూడా ప్రారంభం కాని ఈ సినిమా అప్పుడే సోషల్ మీడియాలో రికార్డును సొంతం చేసుకుంది. ఇటీవల ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ థీమ్ సాంగ్ విడుదల చేశారు. ఇప్పుడది సోషల్ మీడియాలో ట్రెండ్ క్రియేట్ చేస్తోంది. ఏకంగా ఈ థీమ్ సాంగ్‌పై ఇన్‌స్టాలో 3,55,000 రీల్స్ క్రియేట్ అయ్యాయి. కొన్ని రోజులుగా ట్రెండ్ అవుతోన్న వీడియోకు ఈ సాంగ్‌ను ఉపయోగిస్తున్నారు. దీంతో 13 రోజుల్లోనే లక్షల రీల్స్ ఈ పాటతో క్రియేట్ అయ్యాయి. అత్యధిక రీల్స్ పొందిన థీమ్ సాంగ్‌గా ఈ పాట రికార్డు నెలకొల్పింది. ఇప్పటికీ టాప్‌లో కొనసాగుతోంది. ఈ ఏడాదిలో ఈ సినిమా షూటింగ్ ప్రారంభం కానుంది. ఇక అల్లు అర్జున్ ప్రస్తుతం అట్లీ దర్శకత్వంలో ఓ చిత్రంలో నటిస్తున్నారు. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ మూవీలో దీపికా పదుకొణె కథానాయికగా కనిపించనున్నారు. సైన్స్ ఫిక్షన్ జానర్‌లో దీన్ని తీర్చిదిద్దుతున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా అట్లీ దీని గురించి మాట్లాడుతూ.. అద్భుతమైన అవుట్‌పుట్ కోసం నిద్ర లేని రాత్రులు గడుపుతున్నట్లు చెప్పారు. అభిమానులకు అదిరిపోయే సర్‌ప్రైజ్‌ను సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

Printed, Published & Owned by B.Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no.98/1, Co-operative Industrial Estate, Gandhi Nagar, Near Balanagar Medchel, Malkajgiri Dist. Hyderabad 500037 (T.S)
Published at Plot S11, 3rd Floor, Ballard Estate Margadarshi Building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B.Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 8333068787